ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం 21 ఆగస్టు 2017 పేజీలు 16

క్రికెట్ బెట్టింగ్ వ్యవహారం మరో మలుపు తిరిగింది. ఇప్పటి వరకు నేతల ప్రమేయంపై ఊహాగానాలకు బలాన్ని చేకూర్చుతూ ఇద్దరు వైకాపా ఎమ్మెల్యేలకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని స్వయంగా పోలీసు అధికారుల బృందం వెళ్లి ఎమ్మెల్యేల చేతిలో పెట్టింది. ఊహించని విధంగా చోటు చేసుకున్న ఈ ఘటన రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇంకా పోలీసుల వ్యూహం ఏంటనే కోణంలో ఆలోచిస్తున్నారు. ఇంకొందరికి నోటీసులు వచ్చే అవకాశం ఉందంటూ మరిన్ని ఊహాగానాలకు తెరలేచింది.ఒక ఎమ్మెల్యేకి రూ.40లక్షలు అందాయంటూ ఈనెల 14న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. కొద్దిరోజులకే విచారణకు హాజరు కావాలంటూ ఇద్దరు ఎమ్మెల్యేలకు పోలీసుల నుంచి నోటీసులు జారీ కావడం గమనార్హం. నేతలకు బెట్టింగ్ గుబులు పట్టుకుంది. ఎప్పుడు పోలీసుల నుంచి నోటీసులు అందుకోవాల్సి వస్తుందోనన్న ఆందోళన నెలకొంది. బెట్టింగ్ వ్యవహారంతో ఎంతోకొంత ప్రమేయం ఉన్నా భయం పట్టుకుంది. నోటీసులు అందుకున్న ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం పోలీసులు ఉద్దేశ్యపూర్వకంగా నోటీసులు ఇచ్చారని పేర్కొంటున్నారు. మొత్తంగా బెట్టింగ్ వ్యవహారం నేతలకు నిద్రపట్టని విధంగా తయారైంది.

అసలు ఆట!

- జిల్లాలో బెట్టింగ్ ప్రకంపనలు
- ఇద్దరు వైకాపా ఎమ్మెల్యేలకు నోటీసులు
- మరికొందరు నేతలకు జారీ చేసే అవకాశం?
- 22న విచారణ
- సీడీఆర్‌లో నమోదైన వివరాల ఆధారంగా పోలీసుల ప్రశ్నలు
- ఆర్థిక లావాదేవీలపై అనుమానాలు
- నేతల ఫోన్‌లకు బుకీల సంప్రదింపులు



నోటీసులందుకున్న నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఈనాడు-నెల్లూరు

బెట్టింగ్ వ్యవహారంలో వైకాపా ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు గ్రామీణం), అనిల్‌కుమార్ యాదవ్(నెల్లూరు పట్టణం)లను విచారించాలని పోలీసులు మూడు రోజుల కిందటే నిర్ణయం తీసుకున్నారు. పోలీసులు తయారు చేసిన నోటీసులో 16వ తేదీనే తయారు చేసినట్లు తెలిసింది.

ఎమ్మెల్యేలు నంద్యాల ఎన్నికల ప్రచారంలో ఉండటంతో కొంత ఆలోచనలో పడినట్లు సమాచారం. ఎన్నికల ప్రచారం సోమవారంతో ముగియనుంది. వెంటనే విచారణ పూర్తి చేయాలన్న ఉద్దేశ్యంతో నోటీసులను నేరుగా సీఐ, ఎస్ఐల బృందం ప్రత్యేకంగా నంద్యాల వెళ్లి అందించారు. తొలుత పట్టణ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌కు అందించిన పోలీసుల బృందం అక్కడి నుంచే గ్రామీణ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి ఫోన్ చేశారు. ఆయన పోలీసుల బృందం ఉన్న చోటికి వెళ్లి నోటీసును తీసుకున్నారు. నోటీసులో పేర్కొన్న ప్రకారం మంగళవారం ఉదయం 11 గంటలకు పట్టణ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌ని విచారించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని

... మిగతా 2లో

అదనపు ఎస్పీకి బాధ్యత: నెల్లూరు నాలుగో పట్టణ పోలీసు స్టేషన్, నెల్లూరు గ్రామీణ, కావలి పోలీసు స్టేషన్లలో నమోదైన వివిధ కేసుల విచారణలో భాగంగా 'మీ నుంచి అవసరమైన సమాచారాన్ని సేకరించటానికి విచారించాలని పోలీసు శాఖ భావిస్తున్నట్లు' ప్రస్తావించారు. ఈ మేరకు 22వ తేదీన అదనపు ఎస్పీ(పరిపాలన) శరత్ బాబు ఎదుట హాజరుకావాలని పేర్కొన్నారు. శాఖకు సంబంధించిన ఎలాంటి విచారణ చేయాలన్నా అదనపు ఎస్పీకి అప్పగిస్తారు. ఇదే తీరులో ఎమ్మెల్యేల విచారణ బాధ్యతలను కూడా అదనపు ఎస్పీకి అప్పగించారు. నోటీసుపై కూడా అదనపు ఎస్పీ సంతకమే ఉండటం గమనార్హం.

10వ తేదీ

13వ తేదీ

14వ తేదీ







నెల్లూరు : 5వ నగర పోలీసు స్టేషన్‌లో కన్నీరు మున్నీరవుతున్న శాంతి కుటుంబ సభ్యులు.. అంతరచిత్రంలో మృతురాలు శాంతి

కొనసాగిన ఐటీ దాడులు

- 8 మందికి నోటీసులు
- 24, 25 తేదీల్లో తిరుపతిలో విచారణ

6

మద్యం అమ్మకాల్లో నిబంధనల ఉల్లంఘన

11

పల్లెబాట.. జనం మాట

- 'ప్రజల ముందు కార్యక్రమం'
- పల్లెనిద్ర చేయనున్న అధికారులు
- ఈ వారంలోనే ప్రారంభం
- సమస్యలు, పథకాల తీరు తెలుసుకునే ప్రయత్నం

కలెక్టర్, ప్రభుత్వ శాఖాధిపతులు, డివిజన్ అధికారులు ఇక నుంచి వారంలో ఒక రోజు పల్లెనిద్ర చేయనున్నారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది, ప్రజల సమస్యలేమిటి , ప్రభుత్వ పథకాలు ఏమేరకు అమలవుతున్నాయో క్షణ్ణంగా తెలుసుకుంటారు. 'ప్రజల ముందు కార్యక్రమం' పేరుతో ప్రభుత్వం పర్యటనలకు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ వారం నుంచే అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.



తడ : ఇరకంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు (దాచిన చిత్రం)

నాయుడుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో 46 మండలాలు, 1201 గ్రామాలు, ఆరు పురపాలక సంఘాలు ఒక నరగరపాలక సంస్థ ఉంది. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ల పాలనలో పథకాలను అమలు చేస్తోంది. ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక పింఛన్లు, చంద్రన్న బీమా, ఎన్టీఆర్ వైద్యసేవ , చంద్రన్న క్షేత్రాలు, ఎస్టీ, ఎస్సీ,

... మిగతా 7లో



ఆదివారం రాత్రి హంస వాహనంపై వెంకయ్యస్వామి విహారం

6

నాడే నేరానికి పునాది


ఇలా సరదాగా స్నేహం సాగాలి

క్రమశిక్షణ లేని జ్ఞానం సుగంధం లేని పుష్పం వంటిదని మహనీయులు తెలిపారు. నెల్లూరులోని ఎ.సి. సుబ్బారెడ్డి వైద్య కళాశాలలో విద్యార్థుల మధ్య సంబోధన విషయంలో తలెత్తిన వివాదం కొట్టుకునే వరకు చేరింది. కొద్ది సంవత్సరాల్లో వైద్య సేవలందించాల్సిన వీరిలా క్రమశిక్షణ తప్పడం ఆందోళనకరమైన విషయం. జిల్లాలో ఇలా పలువురు యువత, బాలలు క్రమశిక్షణ తప్పి కన్నవారికి, సమాజానికి సమస్యగా మారుతున్నారు.. మొక్కై వంగనిది మానై వంగుతుందా అన్నది వీరి విషయంలో రుజువవుతోంది. తల్లిదండ్రులు, గురువులు తగు జాగ్రత్త వహించకపోతే వారి కుటుంబాలకు, సమాజానికి వేదన తప్పదు.

◆ జిల్లాలో శనివారం వేలాది మంది ఉపాధ్యాయులు నూతనంగా వారు నియమితులైన పాఠశాలల్లో విధులు చేపట్టారు. సంగం మండలంలో ఒక ఉన్నత పాఠశాలలో విధులు చేపట్టిన ఉపాధ్యాయులు అక్కడ విద్యార్థుల అల్లరి చూసి విస్తుపోయారు.

◆ సంగంలో ఐ.టి.ఐ కళాశాల విద్యార్థి ఒకరు చేజర్ల మండలంలో చోరీలకు ప్రయత్నించి ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్నారు.

◆ సంగానికి చెందిన ఒక యువకుడు బాల్యంలోనే చెడు వ్యసనాలకు అలవాటయ్యాడు. క్రమశిక్షణ కోల్పోయాడు. ఫలితంగా రహదారి ప్రమాదానికి గురయ్యాడు. వైకల్యంతో బాధపడుతున్నాడు.

◆ సంగంలోని ఒక కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సరదా కోసం ఆటో నడిపారు. ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో గాయపడిన యువకుడు కోలుకోవడానికి ఆ కుటుంబానికి భారీ వ్యయప్రయాసలయ్యాయి. ఇక్కడే పలువురు విద్యార్థులు ఉన్నత పాఠశాల స్థాయిలోనే గంజాయి వంటి మత్తు పదార్థాలను తాగేందుకు అలవాటు పడిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి.

◆ జిల్లాలో బెట్టింగుతో ప్రాణాలు పోగొట్టుకోవడమే కాక, ప్రాణాలు తీసిన సంగతీ వెలుగులోకి వచ్చింది. తరుణవాయిలోని గిరిజన పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసిన ప్రభావతిని బెట్టింగు వ్యసనానికి బానిసయిన వెంకటేశ్ కిరాతకంగా హత్య చేసి ఇప్పుడు ఉరిశిక్ష విధింపునకు గురయ్యాడు.

◆ సంగంలో బెట్టింగు కారణంగా పలువురు అప్పుల పాలయి వాటిని చెల్లించలేక అదృశ్యమయ్యారు. కుటుంబాలకు ఆవేదన మిగిల్చారు.

బాలలు, యువత క్రమశిక్షణ తప్పడమే దీనికి కారణం. వారిని గాడిలో పెట్టేందుకు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషించాలి.

న్యూస్‌టుడే, సంగం

జిల్లాలో 2,648 ప్రాథమిక పాఠశాలలు, 396 ప్రాథమికోన్నత పాఠశాలలు, 390 ఉన్నత పాఠశాలలు, 14 సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలు, 114 ఎయిడెడ్, ఏడు ఆదర్శ పాఠశాలలు, ఒక నవోదయ విద్యాలయం, ఒక కేంద్రీయ విద్యాలయం ఉన్నాయి. వీటితోపాటు 83 డిగ్రీ కళాశాలలు, రెండు వైద్యకళాశాలలు, 24 యంత్రవిద్య, 13 సాంకేతిక, 200 పైచిలుకు జూనియర్ కళాశాలలున్నాయి. వీటన్నింటిలో కలిపి నాలుగు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు

9.6 లక్షల మంది యువత

జిల్లాలో 9,60,964 మంది యువ జనాభా ఉన్నారు. వీరిలో 4,87,181 మంది యువకులు, 4,73,783 మంది యువతులున్నారు. వీరిలో 2,30,191 మంది టీనేజర్లు ఉన్నారు. వీరిలో 1,16,153 మంది బాలురు, 1,14,038 మంది బాలికలున్నారు. ప్రధానంగా టీనేజర్లు పలు ఆకర్షణలకు లోనవుతున్నారు. ఫలితంగా దారి తప్పుతున్నారు. గతంలోను జిల్లాలో ఈ వయస్సు వారిలో పలు నేరాలు చోటు చేసుకున్నాయి. బెట్టింగు భూతానికి లోనయిన యువకులు కొందరు ఇంజినీరింగు విద్యార్థి అయిన తమ స్నేహితుడినే దారుణంగా హతమార్చిన ఘటన జిల్లా వాసులను కలవరపరిచింది.

దారి తప్పేది చిన్నప్పుడే
సరిదిద్దాల్సింది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే

నిర్లిప్తంగా తల్లిదండ్రులు

జిల్లాలో తల్లిదండ్రుల్లో కూడా నిర్లిప్త ధోరణి అధికమవుతుంది. తమ సంతానాన్ని ఖరీదయిన పాఠశాల, కళాశాలల్లో చేర్పించేంతవరకే పరిమితమవుతున్నారు. అక్కడ తమ పిల్లల తీరు, చదువు ఎలా ఉందనేది ఎవరూ పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా తమ బిడ్డల క్రమశిక్షణ ఎలా ఉందనే విషయం అసలు గుర్తించడం లేదు. దీంతో బాలలు కట్టు తప్పుతున్నారు. సంగంలోని జి.ప. ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ఫలితాల్లో మార్కులు తక్కువగా వచ్చాయని పలువురు తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే వీరు అప్పుడు మినహా అంతకుముందెప్పుడు తమ పిల్లలు పాఠశాలలో ఎలా చదువుతున్నారు.. వారి ప్రవర్తన ఎలా ఉందనే విషయం గురించి ఎప్పుడు పాఠశాలకు వచ్చి ఆరా తీయలేదు.


ఓ పాఠశాలలో సమావేశానికి హాజరయిన తల్లిదండ్రులు

పాఠశాలల్లో విస్మరించారు

ఇదే సమయంలో జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోను తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించడానికి పూర్తిగా తిలోదకాలిచ్చారు. ఉపాధ్యాయులు కేవలం బడిగంటకే పరిమితమయి విధులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థుల్లో క్రమశిక్షణారాహిత్యం అధికమవుతుంది. ఇప్పటికైనా ఈ క్రమశిక్షణారాహిత్యం పెద్దదయి వికృత రూపం దాల్చకుండా జిల్లాలో ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి తల్లిదండ్రుల సమావేశాలు సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలి. తల్లిదండ్రులు కూడా పాఠశాలలకు వెళ్లి విద్యాబోధన, వసతులు, క్రమశిక్షణ తదితర అంశాలను పరిశీలిస్తే సమాజానికి ఎనలేని మేలు జరుగుతుంది.

నవోదయలో ప్రతీ నెల

మర్రిపాడు మండలం కృష్ణాపురంలోని జవహర్ నవోదయ పాఠశాలలో నెలకొకసారి విద్యార్థులను కలుసుకునేందుకు తల్లిదండ్రులను అనుమతిస్తారు. ఆ రోజున అక్కడ ఉపాధ్యాయులందరూ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు తరగతుల వారీగా సిద్ధంగా ఉంటారు. పిల్లల చదువు, క్రమశిక్షణ, ఇతర విషయాల గురించి వివరించేందుకు ఉపాధ్యాయులు ఇలా పడిగాపులు కాస్తున్నా పెద్దగా తల్లిదండ్రులు పట్టించుకోరు.

160 మంది విద్యార్థులుంటే : సంగంలోని బీసీ బాలికల వసతిగృహంలో 160 మంది బాలికలు చదువుతున్నారు. వీరి తల్లిదండ్రుల సమావేశం శనివారం వసతిగృహం ఆవరణలో జరిగితే హాజరయిన తల్లిదండ్రుల సంఖ్య అత్యంత తక్కువగా ఉంది.

అసలు ఆట!

(మొదటిపేజీ తరువాయి) విచారణకు రావాలని పోలీసులు సూచించారు.

బుకీలు ఇచ్చిన సమాచారం ఆధారంగానే..

క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో పోలీసులు ఇప్పటికే బుకీల నుంచి కీలక సమాచారాన్ని సేకరించారు. బుకీల నుంచి ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అందులో ఉన్న ఆర్థిక లావాదేవీలు, ఫోన్ నెంబర్ల ఆధారంగా ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి? ఇలాంటి విషయాలన్నింటినీ పూర్తి నివేదికను పోలీసు శాఖ తయారు చేసింది. అదే సమయంలో విచారణ సమయంలో ప్రధాన బుకీలు, పలువురు పంటర్ల నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. కొంత ముఖ్యమైన సమాచారాన్ని గుర్తించినట్లు సమాచారం. బుకీలు ఇచ్చిన వాంగ్మూలం, ల్యాప్‌టాప్‌లు, ఫోన్ నెంబర్ల ద్వారా సేకరించిన సమాచారంతో పోల్చి చూశారు. ఇందులో కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉందన్న విషయం తేలింది. దీంతో తొలుత వైకాపా ఎమ్మెల్యేలు ఇద్దరికీ నోటీసులు జారీ చేసి.. విచారణకు హాజరుకావాలని పోలీసుశాఖ ఆదేశాలు జారీ చేసింది. విశ్వసనీయంగా తెలిసిన సమాచారం ప్రకారం ఆర్థిక లావాదేవీలపై అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తి సమాచార నివేదికలో కొందరు నేతల ఫోన్‌లకు సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని తేల్చటానికి విచారణకు రావాలని పోలీసులు నోటీసులు జారీ చేసే పని మొదలుపెట్టారు. ప్రస్తుతం ఇద్దరు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చినా.. దర్యాప్తు కొనసాగింపులో భాగంగా పూర్తి సమాచార నివేదికలో లభించిన సమాచారం ప్రకారం మరికొందరికీ తాఖీదులు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

ఆర్థిక లావాదేవీలపై అనుమానం

పోలీసులు నోటీసు జారీ చేయటంలో ప్రధానంగా ఆర్థిక లావాదేవీలపై విచారణ కోసమే అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పార్టీ కార్యక్రమాలు జరిగిన సమయంలో బుకీల నుంచి కొంత నగదును పంపినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ల్యాప్‌టాప్‌ల్లో దొరికిన సమాచారం ప్రకారం, ఫోన్ నెంబర్ల ఆధారంగా గుర్తించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా పోలీసులు కురిపించే ప్రశ్నల వర్షం ప్రధానంగా బుకీలతో సంబంధాలు ఏంటి? అతని ఫోన్ నెంబరు నుంచి సంప్రదింపులు ఏం జరిగాయి? ఫోన్‌లో ఏం మాట్లాడారు? ఆర్థిక వ్యవహారాలు ఏమైనా ఉన్నాయా? విచారణలో బుకీలు చెప్పిన మాటలు వాస్తవమా? కాదా? ఇలాంటి విషయాలన్నింటి గురించి పోలీసులు ప్రశ్నించనున్నట్లు తెలిసింది. ఒక్కొక్కరికి కేవలం గంట వ్యవధి మాత్రమే ఇచ్చారు. దీన్ని బట్టి ఎవరిని ఎలాంటి ప్రశ్నలు వేయాలి? అనే విషయమై పోలీసులు స్పష్టంగా ప్రశ్నావళి సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. వాటికి సంబంధించి ఎమ్మెల్యేలు చెప్పే సమాచారాన్ని కూడా నమోదు చేయనున్నారు.

- ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాచారం పరిశీలించిన తర్వాత ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై పోలీసులు ఆలోచించనున్నారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలవటం.. తదుపరి చర్య తీసుకోవాలంటే ఎలా వ్యవహరించాలనే దానిపై ఆలోచించనున్నారు. పోలీసుల ప్రశ్నలకు ఎమ్మెల్యేలు ఇచ్చే సమాచారం ఆధారంగా తదుపరి విచారణ కొనసాగే అవకాశం ఉంది.

ఈ కేసుల్లో సమాచారం సేకరించనున్నారు

- క్రైం నెం 185/2017 సెక్షన్ 3, 4 ఏపీ గేమింగ్‌చట్టం, సెక్షన్ 20(బి)(సి) ఎన్‌డీపీఎస్ చట్టం కింద నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు.
- క్రైం నెం 191/2017 సెక్షన్ 3, 4 ఏపీ గేమింగ్ చట్టం, సెక్షన్ 109, 213 కింద నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసు.
- క్రైం నెం 146/2017 సెక్షన్ 3, 4 ఏపీ గేమింగ్ చట్టం, సెక్షన్ 20(బి)(సి) ఎన్‌డీపీఎస్ చట్టం కావలి ఒకటోపట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు.
- క్రైం నెం308/2017 ఐపీసీ 307, సెక్షన్ 3, 4 ఏపీ గేమింగ్ చట్టం కింద నెల్లూరు గ్రామీణ పోలీసు స్టేషన్లలో నమోదైన కేసు.
- ఈ కేసులకు సంబంధించి ఇప్పటికే బుకీలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా బుకీలు ఇచ్చిన సమాచారం మేరకు ఎమ్మెల్యేలను విచారించాలని పోలీసులు నిర్ణయం తీసుకున్నారు.
- బెట్టింగ్ కేసుల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో భారీగా కేసులు నమోదయ్యాయి. వాటిలో ఇప్పటి వరకు 210 మంది వరకు బుకీలు, సబ్ బుకీలు, పంటర్లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ఒకే కేసులో ఇంత పెద్ద మొత్తంలో అరెస్టు జరగటం జిల్లాలో ఇదే మొదటిది కావటం గమనార్హం.

మరికొందరిలో గుబులు

పోలీసులు ఎమ్మెల్యేలను విచారించాలని పోలీసులు తీసుకున్న నిర్ణయంతో జిల్లాలోని పలువురు నేతల్లో గుబులు రేకెత్తింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు సంబంధించిన ప్రధాన అనుచరులు కేసులో అరెస్టు కావటంతో వారి నుంచి లభించిన సమాచారం మేరకు పోలీసులు విచారణకు నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో మరికొందరు నేతలతో అంటకాగిన పలువురు పంటర్లు, సబ్ బుకీలను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో వైకాపా, తెదేపాకు చెందిన నేతలు ఉన్నారు. దీంతో పోలీసులు భవిష్యత్తులో ఎలాంటి మలుపు తిప్పుతారనే విషయమై ప్రతి ఒక్కరిలో ఆందోళన నెలకొంది. మరి కొందరు వైకాపా ఎమ్మెల్యేలకు త్వరలో నోటీసులు వెళ్లే అవకాశం ఉందని ఊహాగానాలు అప్పుడే మొదలయ్యాయి. ఇదే తీరులో తెదేపాలో కూడా కొందరు ముఖ్య నేతల అనుచరులు బెట్టింగ్ కేసులో ఉన్నారు. దీంతో పోలీసుల వ్యూహం ఏంటనే దానిపై రాజకీయంగా చర్చ మొదలైంది.

- వైకాపా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఇప్పటికే ఎస్పీని కలిసి బెట్టింగ్ కేసుతో సంబంధం ఉన్న వారిని విచారించి కేసులు నమోదు చేయాలని అయిదు రోజుల కిందట ఎస్పీని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఆయన వినతిపత్రం సమర్పించిన కొద్ది రోజుల్లోనే విచారణకు హాజరు కావాలంటూ నోటీసు అందించటం గమనార్హం. ఇలా జరగటం కాకతాళీయమే అయినా మొత్తం వ్యవహారం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర	రూ. 2,787
సవర ధర	రూ. 22,296
వెండి కిలో	రూ. 42,200
వెండి గ్రాము	రూ. 42.20

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు	
సన్నవి	రూ॥ 1,500
పెద్దవి	రూ॥ 3,000
పొదలకూరు	
సన్నవి	రూ॥ 1,000
పెద్దవి	రూ॥ 2,000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	84
రిటైల్	99
లేయర్	82
బ్రాయిలర్స్	139
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	163
లేయర్ మాంసం	140
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	94
లేయర్	82
బ్రాయిలర్స్	154
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	180
లేయర్ మాంసం	140

ఉత్తుత్తి.. విత్తనోత్పత్తి!



జిల్లాలో ఎక్కువ మంది రైతులు నాణ్యమైన విత్తనాలు దొరక్క ప్రైవేటు దుకాణాల్లో ఇచ్చే నాసిరకమైనవే ఉపయోగించి ఏటా తీవ్రంగా నష్టపోతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని నిర్ణయించింది. నాణ్యమైన విత్తనాలు వేస్తేనే అధిక దిగుబడివస్తుందనేది అందరికీ తెలిసిన విషయమే. రైతులకు వాటిని అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ప్రతి ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకాన్ని అమలు చేస్తోంది. జిల్లాలో పథకం అమలు తీరు తెన్నులు,రైతులు నష్టపోతున్న వైనంపై 'టాస్క్‌ఫోర్సు' కథనం.

రైతులకు అందని మేలు రకం

ఏటా నష్టపోతున్న అన్నదాతలు

అధికారులు, డీలర్లు కుమ్మక్కు

పత్రాలకే పరిమితమైన గ్రామీణ విత్తనోత్పత్తి పథకం

ఇదో రకమైన దోపిడీ

◆ నాసిరకం విత్తనాలు చల్లుకోవడం వల్ల ఏటా రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. అయినా వ్యవసాయాధికారుల్లో చలనం ఉండడం లేదు.

◆ ఒక్క ఎకరాలో విత్తనోత్పత్తి వల్ల నాలుగు పుట్ల నాణ్యమైన విత్తనాలు దిగుబడి వస్తాయి. వాటిని సుమారు 136 ఎకరాలకు విత్తనాలను ఉపయోగించుకోవచ్చు.

◆ రైతు విత్తనాలను దళారులకు పుట్టి రూ. 15వేలకు అమ్ముతున్నారు.

◆ దళారులు వాటిని 30 కిలోల బ్యాగును రూ. 900 లకు అమ్ముతున్నారు.

◆ ఈ లెక్కన చూస్తే దళారులు పుట్టి వరి విత్తనాలు రూ. 25,500 అమ్మతున్నారు. అంటే పుట్టి నాణ్యమైన విత్తనాల వల్ల దళారి 10,500 వరకు ఆదాయం పొందుతున్నారన్నమాట.

◆ అంటే ఒక్క ఎకరాకే సుమారు రూ. 46 వేల వరకు రైతు నష్టపోతున్నారు. అలాకాకుండా రైతు వద్ద పుట్టి రూ. 15వేలకు ఆ గ్రామానికి చెందిన రైతులు కొనుగోలు చేస్తే 30 కిలోల బ్యాగు రూ. 500 లకే లభిస్తుంది.

కొడవలూరు, న్యూస్‌టుడే

జిల్లాలో మండలానికి రెండు నుంచి మూడు గ్రామీణ విత్తనోత్పత్తి గ్రామాలను ఎంపిక చేసి వ్యవసాయ, రైతుల శిక్షణ కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో పర్యవేక్షించాల్సి ఉంది. ఆయా శాఖల సమన్వయ లోపం వల్ల ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది.

అధికారులు, డీలర్లు కుమ్మక్కు

◆ నాణ్యమైన విత్తనాలను ఆ గ్రామంలోని ఇతర రైతులతో పాటు చుట్టు పక్కల గ్రామాల రైతులకు పంపిణీ చేస్తే ఎంతో ఉపయోగం ఉంటుంది. ◆ ఇక్కడే దాగిఉంది అసలు కిటుకు. ఇలా చేస్తే రైతులకు లాభంకాని తమకేంటి లాభమని వ్యవసాయాధికారుల భావన. వీరే పలు చోట్ల ప్రైవేటు విత్తనాల డీలర్లతో కుమ్మక్కై రైతులకు విత్తనోత్పత్తి గ్రామాల్లోని విత్తనాలను వేసుకుంటే దిగుబడులు రావని చెబుతున్నారు. ◆ దీనివల్ల రైతులు ఆ విత్తనాలను కొనుగోలు చేయడం లేదు. ఇదే వ్యవసాయాధికారి ద్వారా తెలుసుకొన్న డీలరు మాత్రం వాటిని దొంగచాటుగా కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. ◆ ఇంకా కొందరు డీలర్లు కంపెనీల పేర్లు చెప్పి నాసిరకమైన విత్తనాలను రైతులకు అంటగట్టి చేతులు దులుపుకొంటున్నారు. ◆ వ్యవసాయాధికారులు కనీసం ప్రైవేటు దుకాణాలను పరిశీలించకపోవడంతో వారి దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. ◆ జిల్లాలో మరో నెల రోజుల్లో వరి విత్తనాలను వేసుకోవాల్సి ఉండడంతో అప్పుడే రైతుల వద్దకు డీలర్లు వచ్చి తమ విత్తనాలు చల్లుకుంటే అధిక దిగుబడులు వస్తాయని మాయమాటలు చెప్పి ఒప్పందాలు చేసుకుంటున్నారు. దీనికి మండల వ్యవసాయాధికారులు కూడా వంతపాడుతుండడం విశేషం.

అధికారులు మేల్కొంటేనే..

◆ గత ఏడాది రబీలో జిల్లాలో 147 గ్రామీణ విత్తనోత్పత్తి కేంద్రాలను ఎంపిక చేశారు. వాటిలో 29 వేరుశనగ గ్రామీణ విత్తనోత్పత్తి కాగా మిగిలినవి 118 వరి విత్తనోత్పత్తి కేంద్రాలు. ◆ వీటిలో సుమారు 472 పుట్ల నాణ్యమైన వరి విత్తనాలను ఉత్పత్తి చేశారు. వాటిని అధికారులు సమన్వయంతో వ్యవహరించి గోదాముల్లో నిల్వచేసి రైతులకు అందిస్తే మేలు జరిగే అవకాశం ఉంటుంది.

3,320 ఎకరాలకు విత్తనాలు

ఒక గ్రామీణ విత్తనోత్పత్తి (యూనిట్) గ్రామంతో సుమారు 3,320 ఎకరాలకు నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేసే అవకాశం ఉంటుంది. సాధారణంగా విత్తనోత్పత్తి పథకం కింద అధికారులు 25 మంది రైతులను ఎంపిక చేసి 25 ఎకరాల్లో నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేయిస్తారు. వరి పంట కోసం ఎకరాకు 25 కిలోల చొప్పున 25 వరి విత్తనాల బ్యాగులను రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తారు. పంటను అధికారుల పర్యవేక్షణలో సక్రమంగా ఎలాంటి కల్తీలు , కేళీలు లేకుండా పండిస్తే ఎకరాకు సగటున 4 పుట్లు(3,400 కిలోలు) ధాన్యం పండిస్తారు. 25 ఎకరాల్లో అంటే ఒక్క గ్రామీణ విత్తనోత్పత్తి కేంద్రం ద్వారా 85,000 కిలోల నాణ్యమైన వరి విత్తనాలను ఉత్పత్తి చేయవచ్చు. ఎకరాలకు 25 కిలోల విత్తనాల చొప్పున పంపిణీ చేయాల్సి వస్తే 3,320 ఎకరాలకు అందించవచ్చు.



కొడవలూరు: గుండాలమ్మపాలెంలో గ్రామీణ విత్తనోత్పత్తి క్షేత్రంలో అధికారులు, రైతులు

లోపభూయిష్ఠంగా విత్తనోత్పత్తి నిర్వహణ

రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలో 150 నుంచి 200 గ్రామీణ విత్తనోత్పత్తి గ్రామాలను ఎంపిక చేయాలని ఆదేశాలు ఉన్నాయి. జిల్లాస్థాయి అధికారులు మండలానికి రెండు లేదా మూడు గ్రామాలను ఎంపిక చేయాల్సి ఉంది. ఈ విత్తనోత్పత్తి గ్రామాలకు ఏపీ సీడ్స్ నుంచి 50 శాతం రాయితీతో విత్తనాలను మండల వ్యవసాయాధికారుల ద్వారా పంపిణీ చేస్తారు. అనంతరం జిల్లా రైతు శిక్షణ కేంద్రం ద్వారా ప్రత్యేకంగా నియామకమైన వ్యవసాయాధికారులు మూడు సార్లు అన్నదాతలకు అవగాహన సభలను నిర్వహించి క్షేత్రస్థాయిలో విత్తనోత్పత్తి ఎలా ఉందో వివరించాల్సి ఉంది. దీనికోసం ప్రభుత్వం ఏటా ఒక మండలానికి రూ. 30 వేల నుంచి 50వేల వరకు ఖర్చుపెడుతుంది. ఆచరణలో మాత్రం ఎలాంటి ఉపయోగం లేకుండా పోవడంతో రైతుల్లో నిరాశ మిగులుతుంది. ఒక గ్రామీణ విత్తనోత్పత్తి గ్రామంలో 25 మంది రైతులకు 25 ఎకరాల్లో నాణ్యమైన విత్తనాలను అధికారుల పర్యవేక్షణలో నారుమడులు చల్లుకోవాలి. అలాగే భూసారాన్ని పరీక్షించి అవసరమైన ఎరువులను సూచించాలి. దుక్కిలో జింకును చల్లించాలి. అనంతరం పంటను ప్రతి వారం పర్యవేక్షించి రైతులకు అవసరమైన సూచనలు చేయాలి. ఒక్కోసారి నెల్లూరు జిలకర వేస్తే వాటిలో బీపీటీ విత్తనాలు కలిసినట్లయితే తేడాలను గమనించి వాటిని తొలగింప జేయాలి. అదేవిధంగా పంటలో కేళీలు, కలుపును ఎప్పటికప్పుడు గుర్తించి వాటిని కూడా తీసేయించాలి. అధికారులు మాత్రం ఎక్కడా అలా చేసిన పాపాన పోవడం లేదు. కేవలం సభలు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. రైతులకు కూడా అవగాహన లేకపోవడంతో మిన్నకుండిపోతున్నారు. దీంతో జిల్లాలో గ్రామీణ విత్తనోత్పత్తి లక్ష్యం నీరు గారిపోయింది. రైతులు ప్రైవేటు దుకాణాలు, దళారుల వద్ద విత్తనాలను కొనుగోలు చేసుకొని తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

ఏపీ సీడ్స్ కొనుగోలు చేయకపోవడంతోనే ఇబ్బందులు

– శివన్నారాయణ, డీడీ, జిల్లా రైతుల శిక్షణ సంస్థ నెల్లూరు

గ్రామీణ విత్తనోత్పత్తి ద్వారా తయారైన నాణ్యమైన విత్తనాలను రైతుల నుంచి ఏపీసీడ్స్ కొన్నేళ్లుగా కొనుగోలు చేయడం లేదు. దీంతో రైతులు విత్తనాలను సాధారణ ధరలకే దళారులకు అమ్ముకుంటున్నారు. విత్తనాలను ఆరబెట్టేందుకు గ్రామాల్లో తగిన కల్లాలు , గోదాములు అందుబాటులో లేవు. జేడీఏతో మాట్లాడి ఈ ఏడాది నుంచి విత్తనోత్పత్తి పథకంతో కనీసం ఆ గ్రామాల్లోనైనా విత్తనాలను అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రైవేటు డీలర్లు నాసిరకం విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం.

కొరవడిన నాణ్యత

నాయుడుపేట : నాయుడుపేట మండలం జువ్వలపాళెం గ్రామంలో కొందరు రైతులకు వ్యవసాయశాఖ గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో విత్తనోత్పత్తి పథకం కింద మూల విత్తనాలు సరఫరా చేశారు. విత్తన సంస్థలు, వ్యవసాయ పరిశోధనా స్థానం ధ్రువీకరించి సరఫరా చేసిన ఈ విత్తనాలు దిగుబడి సరిగా రాకపోవడంతో రైతులకు ఉపయోగ పడలేదు. ఇక్కడ విత్తనోత్పత్తి పథకం అమలు కాలేదు. రైతులు ప్రైవేటు సంస్థల నుంచి అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. పథకం కింద ఇచ్చే మూల విత్తనాల్లో నాణ్యత లేనందున ఈ ఏడాది పథకం అమలు చేయలేదు.

కల్తీ విత్తనాలే దిక్కు

వెంకటాచలం : సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం అమలు కావటం లేదు. పథకంలో భాగంగా రెండేళ్ల కిందట 46 గ్రామాల్లో వరి సాగు చేయించారు. అయితే ఒక్క గ్రామంలో కూడా రైతులు ఈ విత్తనాలను వినియోగించట లేదు. నియోజకవర్గంలోని 116 పంచాయతీల్లో కలిపి దాదాపు 90 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ఒక్క చోట కూడా అమలు కావటం లేదు. కొన్ని చోట్ల దాచుకునే మార్గం లేకపోవటం, మరి కొన్ని చోట్ల రైతులు అప్పులు పాలవుతుండటంతో వెంటనే విక్రయిస్తున్నారు. వచ్చే పంట వరకు నిల్వ చేయటం లేదు. అధికారులు కూడా ఈవిషయంలో రైతులకు సరైన అవగాహన కల్పించటం లేదు. ఫలితంగా ఏటా కల్తీ విత్తనాలే దిక్కవుతున్నాయి.

ఎల్ఎల్ఆర్ మేళాకు భారీ స్పందన

జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజే 2178 బ్యాడ్జీల మంజూరు

బృందావనం నెల్లూరు (రవాణా); న్యూస్‌టుడే: రవాణా శాఖ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఎల్ఎల్ఆర్ మేళాకు భారీ స్పందన వచ్చింది. ఆదివారం అన్ని రవాణా యూనిట్ కార్యాలయాలు ఆటో డ్రైవర్లతో నిండిపోయాయి. ఆటో డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండి 8వ తరగతి ఉత్తీర్ణులు కాని లైసెన్సు హోల్డర్లకు ఈ మేళాను నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకూ జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం అయిదు వేలకు మందికి పైగా లైసెన్సు హోల్డర్లు హాజరయ్యారు. హాజరైన వారి ధ్రువపత్రాలను పరిశీలించిన రవాణా అధికారులు మొత్తం 2178 మందికి బ్యాడ్జీలను మంజూరు చేశారు. ఇందులో నెల్లూరు ఆర్టీవో కార్యాలయంలో 1108, గూడూరు యూనిట్ కార్యాలయంలో 373, కావలిలో 284, ఆత్మకూరు 236, సూళ్లూరుపేట యూనిట్ కార్యాలయాలలో 177 బ్యాడ్జీలను మంజరు చేశారు. ఎల్ఎల్ఆర్ మేళా సందర్భంగా బ్యాడ్జీలు పొందిన వారి నుంచి రుసుముల రూపంలో మొత్తం రూ. 5,66,280లు వసూలు చేశారు. జిల్లా ఉప రవాణా కమిషనర్ (డిటిసీ) ఎన్. శివరామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు, గూడూరు ఆర్టీవోలు కిషోర్, చంద్రన్, ఎంవీఐలు సీతారామిరెడ్డి, బాలమురళీ కృష్ణ, కె. మురళీమోహనరావులు, సహాయ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఏవోలు సిబ్బంది పాల్గొన్నారు.

థర్మల్ కేంద్రాల ముట్టడి తప్పదు

నేలటూరు(ముత్తుకూరు), న్యూస్‌టుడే: పునరావాసం, ఉపాధి విషయంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంటున్న థర్మల్ కేంద్రాలను ముట్టడించడం తప్పదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు పేర్కొన్నారు. ఆదివారం నేలటూరు దళితవాడలో జరిగిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ముత్తుకూరు మండల తీరప్రాంతంలో ఉన్న జెన్‌కో, టీపీసీఎల్, సెంబ్‌కార్ప్ గాయత్రి విద్యుదుత్పత్తి సంస్థలు ప్రభావిత గ్రామాలకు తీరని అన్యాయం చేస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. పైనంపురం, నేలటూరు గ్రామాల ప్రజలకు విద్యుత్ కేంద్రాలు వచ్చినా వారికి ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు. రెండురోజుల్లో ముట్టడి తేదీలను ప్రకటిస్తామని తెలిపారు. దళితవాడను నెల్లూరు సమీపంలోని నారాయణ ఆస్పత్రి సమీపంలోకి తరలించాల్సిందేనని డిమాండ్ చేశారు. పునరావాసం కల్పించే సమయంలో కోల్పోతున్న ఇళ్లకు 2013 పార్లమెంటు చట్టం ప్రకారం నాలుగింతల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఈ నెల 24న ఇందుకూరుపేట మండలం జేజేపేటలో రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి విడుదలయ్యే నీరు 35వేల ఎకరాలను నాశనం చేస్తుండటం వల్ల వాటిని మూసివేస్తామన్నారు. పంటపాలెంలోని పామాయిల్ కర్మాగారాలపైనా త్వరలో పోరాడతామని తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలకు 1.25లక్షల ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం నిర్వాసితులకు మాత్రం భూములు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. అంతకుముందు స్థానికుల అభిప్రాయాలను సభాముఖంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గోగుల శీనయ్య, సీపీఎం నాయకులు గడ్డం అంకయ్య, స్థానిక నాయకులు పెడకాల శీనయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

రెవెన్యూలో అవినీతిని ఉపేక్షించం

మేయర్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు(నగరపాకలసంస్థ), న్యూస్‌టుడే: నగర పాలకసంస్థ రెవెన్యూ విభాగంలో జరిగిన అవినీతి వ్యవహారాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై కమిటీని ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కమిషనర్ ఢిల్లీరావును ఆదేశించామని పేర్కొన్నారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతి వారినైనా, ఏ స్థాయి ఉద్యోగులనైనా సహించబోమని హెచ్చరించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా అవినీతి ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేషనులో అవినీతి వ్యవహారాలకు పాల్పడే ఉద్యోగులను క్షమించే ప్రసక్తే లేదన్నారు. కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల్లో ప్రత్యేక దర్యాప్తు జరిపించి అవినీతి వ్యవహారాలు జరగకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిధుల దుర్వినియోగంపై నిజానిజాలను వెలికితీసి అవినీతి ఉద్యోగుల భరతం పడతామని మేయర్ హెచ్చరించారు.

23న రాయితీ రుణాల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

కావలి గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 23వ తేదీ ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో జ్యోతి తెలిపారు. మండలంలోని అన్ని బ్యాంకుల పరిధిలోని వారికి ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆమె తెలిపారు.

డీఐజీ పరిశీలన

కావలి: పట్టణంలోని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ భవనాన్ని గుంటూరు రేంజ్ డీఐజీ వేణుగోపాల్ పరిశీలించారు. నెల్లూరు నుంచి ఆదివారం గుంటూరు వెళుతూ మార్గమధ్యంలో స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఈ భవనాన్ని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

సమస్యలు కళకళ.. చదువులు వెలవెల

బిట్రగుంట విద్యాలయం పరిస్థితి ఇదీ

బిట్రగుంట, న్యూస్‌టుడే

విద్యార్థులు మహోన్నతంగా ఎదిగేందుకు వేదికగా ఉపయోగపడే జూనియర్ కళాశాలలో సమస్యలు కళకళలాడుతున్నాయి. చదువులు, ఆటపాటలు ఇక ఎలా ఉండబోతాయో ఊహించుకోనక్కరలేదు. అధ్యాపకులు పోరాడినాఅసౌకర్యాలు వేధిస్తున్నాయి. క్రీడామైదానం ఆక్రమణలకు గురవుతోంది. అభివృద్ధికి నిధులు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఆమోదం జాడ లేదు. విద్యార్థులు సంఖ్య తగ్గడం, ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. ఇదీ మండలంలోని కప్పరాళ్లతిప్పలో ఉన్న జూనియర్ కళాశాల పరిస్థితి. ఈప్రాంతంలో విద్యార్థులకు మాధ్యమిక చదువుల్లో శిక్షణ ఇచ్చేందుకు 1988లో బిట్రగుంట జూనియర్ కళాశాల పేరుతో



చిన్న గదిలోనే ల్యాబ్‌లు, గ్రంథాలయం

ప్రభుత్వం దీన్ని ఏర్పాటుచేసింది. కళాశాల వస్తుందని ఈప్రాంతంలో విద్యార్థులు చదువుకుంటారని కొంత మంది మహానుభావులు 10 ఎకరాలు భూమిని కళాశాల నిర్మాణానికి విరాళంగా అందజేశారు. దీంతో భవన సముదాయాన్ని కూడా నిర్మించారు. విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతున్నా సౌకర్యాలు కరవయ్యాయి. దీంతో చదువులు ప్రశ్నార్థకంగా మారాయి. ప్రస్తుతం జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్, వృత్తి విద్య కోర్సుల్లో చేరిన వారు 200 మంది విద్యార్థులు ఉన్నారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్ ప్రయోగశాలలు, గ్రంథాలయం అతి చిన్న గదిలో ఉన్నాయి. దీంతో పరికరాలు ఉపయోగించి బోధించే సత్తా ఉన్న అధ్యాపకులు ఉన్నా వాటిని ఉంచే గది సౌకర్యం లేక బీరువాల్లోనే భద్రపరచాల్సిన పరిస్థితి ఏర్పడింది. అవసరాన్ని బట్టి పరికరాలు బయటకు తీసి బోధిస్తున్నారు. దీంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు పాఠాలు అర్థం కావడం లేదు. విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు అవసరమైన పుస్తకాలు దండిగా ఉన్నా ఉంచే సౌకర్యం, విద్యార్థులు చదువుకునే సదుపాయం లేదు. ఉన్న గదుల్లో రెండు శిథిలావస్థకు చేరాయి. దాతల నుంచి సమీకరించిన సొమ్ముతో ఏర్పాటుచేసిన సిమెంట్ దిమ్మెలు, వాటిపై పరిచిన నాపరాళ్లు కాలం చెల్లి దెబ్బతిన్నాయి. వాటి మధ్యే విద్యార్థులు ఇబ్బందులు పడుతూ చదువుకుంటున్నారు. మరుగుదొడ్లు అందరికీ సరిపడా లేవు. విద్యార్థులు భోజనం చేసే సౌకర్యం లేదు. దాతల సహకారంతోనే మంచినీటి సౌకర్యం కల్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రహరీ లేదు.



బిట్రగుంట జూనియర్ కళాశాల

అసౌకర్యాలు వాస్తవమే

– వెంకట్రావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్



జూనియర్ కళాశాలలో అసౌకర్యాలు ఉన్న మాట వాస్తవమే. గతంలో గదులు, మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్తు సౌకర్యం మెరుగు వంటి సౌకర్యాలకు రూ. 71 లక్షలు అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లినా ఇంతవరకు ఆమోదం రాలేదు. ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు పరిస్థితిపై మళ్లీ నివేదిస్తాం.

ఆక్రమణల్లో క్రీడామైదానం

క్రీడామైదానం ఏటా ఆక్రమణలకు గురవుతుందని అధ్యాపకులు అంతర్మదనం చెందుతున్నారు. పిచ్చిమొక్కలు, విషసర్పాలకు వేదికగా మారింది. క్రీడల్లో మేటిగా రాణించే విద్యార్థులు ఉన్నప్పటికీ మైదానం సరిగా లేక సాధన చేయలేకపోతున్నారు. ప్రహరీ లేకపోవడంతో అనేకసార్లు కళాశాలలో విలువైన వస్తువులు దొంగలు ఎత్తుకుపోయారు. బోగోలు-కప్పరాళ్లతిప్ప ర.భ రోడ్డు నుంచి కళాశాలకు మధ్య ఉన్న రోడ్డు ప్రమాదభరితంగా ఉంది. ఇంకా అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతూ లక్ష్యాలను చేరుకునేందుకు వెనకడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ప్రమాదభరితంగా కళాశాలకు వెళ్లే రోడ్డు

తొలి ప్రిన్సిపల్ నేటి ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

బిట్రగుంట జూనియర్ కళాశాల ప్రారంభ సమయంలో ప్రిన్సిపల్‌గా ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న విఠపు బాలసుబ్రమణ్యం పనిచేశారు. ఆయన తాను పనిచేసిన కళాశాల బాగోగులపై ప్రత్యేక దృష్టి పెడతారని విద్యార్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి జూనియర్ కళాశాలలో సదుపాయాలు కల్పించి విద్య ప్రమాణాలు పెంపుతో పాటు క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎదగాలంటే విద్యే కీలకం

కోవూరుపల్లి బిఎంఆర్ గిరిజన కాలనీ (బిట్రగుంట), న్యూస్‌టుడే: ఏ రంగంలో ఎదగాలన్నా విద్యే కీలకమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ నారాయణమ్మ పేర్కొన్నారు. ఆదివారం కోవూరుపల్లి బీఎమ్మార్ గిరిజనకాలనీలో జరుగుతున్న పరీక్షలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయోజనులు కూడా చదువుకొని అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. తనిఖీల్లో ఎస్ఆర్పీ అప్పలరాజు, ఏపీవో దానియేలు, సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, మండల ఇన్‌ఛార్జి తహశీల్దార్ జూలియాభాయ్, మండల సాక్షరభారత్ కోఆర్డినేటర్ విజయచంద్ర పాల్గొన్నారు.



పరీక్ష పత్రాలను పరిశీలిస్తున్న వయోజనవిద్య డిప్యూటీ డైరెక్టర్ నారాయణమ్మ

కౌరుగుంట(దగదర్తి) : మండలంలోని కౌరుగుంటలో ఆదివారం సాక్షర భారత్ ఆధ్వర్యంలో వయోజనులకు పరీక్షలు జరిగాయి. పరీక్షలను తహశీల్దార్ జయప్రకాష్, ఎస్ఆర్‌సీ అప్పలరాజు, డిప్యూటీ డైరక్టరు నారాయణమ్మ తదితరులు తనిఖీ చేసి వయోజనులతో మాట్లాడారు. వయోజనులు తమ పరిజ్ఞానాన్ని పెంచుకొని భవిష్యత్తులో రాణించాలని కోరారు.

కావలి గ్రామీణం : మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సాక్షరభారత్ వయోజన విద్యా కేంద్రాల్లో విద్య అభ్యసిస్తున్న వయోజనులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మండలంలోని ఆముదాలదిన్నె, మన్నెందిన్నె గ్రామాల్లో సాక్షర భారత్ రాష్ట్ర పరిశీలకుడు అప్పలరాజు, జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎంవీ నారాయణమ్మ పరిశీలించారు.

మహిళ అనుమానాస్పద మృతి

పాతబంగారు పాళెం(బిట్రగుంట), న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని జువ్వలదిన్నె పంచాయతీ పాతబంగారుపాళెం గ్రామానికి చెందిన కొండూరు మంజులమ్మ(25) ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. దీనిపై తన కుమార్తె మంజులమ్మ మృతికి భర్త బాబు, అత్త ఆడబిడ్డలే కారణమని కావలి గ్రామీణ మండలంలోని చెన్నాయిపాళెం గ్రామానికి చెందిన పి.పోతయ్య ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై నాగభూషణం, ఏఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది ఆదివారం రాత్రి పాతబంగారుపాళెం గ్రామానికి వెళ్లి మంజుల మృతదేహాన్ని పరిశీలించారు. విషం తీసుకోవడంతో అస్వస్థతకు గురై స్థానికంగా వైద్యసేవలు అందుకున్న మంజుల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కావలికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయినట్లు ధ్రువీకరణ అయ్యాక మృతదేహాన్ని పాతబంగారుపాళెం తీసుకెళ్లినట్లు పోలీసులకు ప్రాథమిక సమాచారం అందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించనున్నట్లు బిట్రగుంట ఎస్సై నాగభూషణం తెలిపారు. మంజుల తండ్రి పోతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.



మంజులమ్మ మృతదేహం

కావలి ఏసీటీవోకి తప్పిన ప్రమాదం

కోవూరుపల్లి(బిట్రగుంట), న్యూస్‌టుడే: బోగోలు మండలంలోని కోవూరుపల్లి సమీపంలో జాతీయరహదారిపై ఆదివారం కారు అదుపుతప్పి లోయల్లోకి దూసుకెళ్లిన ఘటనలో కావలి ఏసీటీవో ఎన్.రాజు, అతని సతీమణి ప్రేమ తీవ్రంగా గాయపడ్డారు. నెల్లూరులోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి కావలికి వెళుతుండగా కోవూరుపల్లి వద్ద కారు అదుపుతప్పి రోడ్డు అంచుల్లోని లోయలోకి వెళ్లింది. ఈ ఘటనలో ఏసీటీవో ఎన్.రాజు, అతని సతీమణి ప్రేమ గాయపడ్డ సమాచారాన్ని స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా వాహనం చేరుకుంది. ఈఎంటీ అశోక్ ప్రథమచికిత్స నిర్వహించారు. బోగోలు నుంచి బంధువులు కూడా చేరుకోవడంతో మెరుగైన వైద్యం అవసరమని నెల్లూరులోని వైద్యశాలలో చేర్పించారు.

నంద్యాలలో వైకాపాకే అవకాశం : విష్ణు

బోగోలు (బిట్రగుంట), న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో వైకాపా అభ్యర్థి విజయానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అల్లూరు మాజీ ఎమ్మెల్యే కె.విష్ణువర్ధన రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బోగోలులో వైకాపా కార్యకర్తలు, అభిమానులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు ప్రయోజనాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలు ఎదిగేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేపట్టిన పథకాలు ప్రయోజనకరంగా ఉండేవని నేటికీ ప్రజలు మరువలేని పరిస్థితి అన్నారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు బాలకృష్ణమరాజు, ఎం.వీరరఘు, పి.అంకులయ్య, కె.రాజేష్, కె.శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొన్నారు.



కార్యకర్తలతో అల్లూరు మాజీ శాసనసభ్యులు కె.విష్ణువర్ధనరెడ్డి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ముసునూరు ఆంజనేయస్వామి ఆలయానికి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కె.శ్రీరాంకుమార్‌కు గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో కావలి ప్రాంతీయ వైద్యశాలకు తీసుకరాగా వైద్యులు చికిత్సను అందించారు. పట్టణంలోని పాతవూరుకు చెందిన శ్రీరాంకుమార్ అల్లూరు నుంచి కావలికి ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ముసునూరు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న బస్సు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది.

ఇద్దరికి గాయాలు

కావలి పట్టణం : జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. జలదంకి మండలంలోని ఓ గ్రామానికి చెందిన చిన్నా బాడుగులపాడుకు పాల ఆటోతో వెళుతున్నాడు. బ్రహ్మణక్రాక మలుపువద్దకు వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న ద్విచక్రవానం ఢీకొట్టడంతో ఆటో, దిచక్రవాహనాలు బోల్తాపడ్డాయి. దీంతో చిన్నాతో పాటు ద్విచక్ర వాహనచోదకుడికి గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో కావలి ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి

కావలి పట్టణం, న్యూస్‌టుడే: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని దివ్యాంగుల సేవా సంఘం అధ్యక్షులు, సబ్ డివిజనల్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానటరింగ్ సభ్యులు టి.సి.మాల్యాద్రి తెలిపారు. ప్రమాదవశాత్తు అంగవైకల్యం చెంది మంచానికే పరిమితం అయిన వెంగళరావు నగర్‌కు చెందిన షేక్ జిలానీని ఆదివారం సేవా సంఘం సభ్యులతో కలసి పరామర్శించారు. ఆయన వెంట సంఘ సభ్యులు సయ్యద్ గనీబాషా, సామాజిక కార్యకర్త జమీర్ తదితరులున్నారు.

కావలి

దగదర్తిలో కోతులు, కుక్కల బెడద

దగదర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దగదర్తిలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోతులు మహిళలు, పిల్లలపై పడి గాయపరుస్తున్నాయి. ఇళ్లలోకి వెళ్లి సామాన్లను చిందర వందర చేస్తున్నాయి. ఇక కుక్కల ధాటికి చిన్నారులు భీతిల్లుతున్నారు. కుక్కలు పిల్లలపై దాడి చేసి గాయ పరుస్తున్నాయి. దీంతో చిన్నారులు బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కుక్కలు, కోతుల బెడద తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

దోమలు పెంచుతున్నారు.. రోగాలు పంచుతున్నారు


జేబీ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం

ఫోకస్

పట్టణంలోని జవహర్‌భారతి కళాశాల ప్రధాన భవనం వసతిగృహం ప్రాంతం డెంగీ కారక దోమల ఉత్పత్తి నిలయంగా మారింది. వసతిగృహం పక్కనే కొబ్బరి బోండాల వ్యర్థాలు కుప్పలుగా వేశారు. డెంగీ దోమలు ఖాళీ కొబ్బరి బోండాల్లో నిల్వ ఉన్న నీటిలో పెరుగుతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. అయినా ఎవరూ ఈ విషయాన్ని గుర్తించడం లేదు. పట్టణంలో ఒకవైపు ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నా వైద్యులు సూచనలను ఖాతరు చేయడం లేదు. కొబ్బరి బోండాలు చాలా కాలంగా ఇక్కడే ఉన్నా జేబీ పాలకులకు కనిపించడం లేదు. దీంతో పక్కనే ఉన్న వసతిగృహంలోని విద్యార్థులు దోమల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇవే దోమలు పట్టణంలోకి వ్యాపిస్తే ప్రమాదం పొంచి ఉంది. వసతిగృహంలోని పిల్లలకు మెస్ బిల్లులు తగ్గించేందుకు కట్టెలు కాకుండా కొబ్బరి బోండాల వ్యర్థాలతో వంట చేయాలని తలంచారు. దీంతో పట్టణంలోని కొబ్బరి బోండాల వ్యర్థాలను ఇక్కడకు తరలించారు. అయితే వీటితో వంట చేయలేమని వంట వారు చెప్పడంతో వీటిని ఉపయోగించకుండా అలాగే వదిలేశారు. ఇలా పాత వసతిగృహం, కాటేజి వద్ద కుప్పలుగా ఉన్నాయి. వీటిల్లో వర్షపు నీరు నిల్వ ఉంది. దీంతో దోమలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇప్పటికైనా జేబీ పాలకులు కానీ, పుర పాలకులు కానీ వెంటనే తొలగించే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-న్యూస్‌టుడే, కావలి


కొబ్బరి బోండాల్లో నీరు


కాటేజి వద్ద కొబ్బరి బోండాలు


కొద్ది దూరంలో వసతిగృహం

ఎల్ఎల్ఆర్ మేళాకు స్పందన


ఆటో డ్రైవర్లకు ఎల్ఎల్ఆర్ పత్రాలు అందజేస్తున్న ఆర్టీవో

కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మోటారు వాహన తనిఖీ కార్యాలయం (ఆర్టీఏ)లో ఆదివారం ఎల్ఎల్ఆర్ మేళాను కావలి డివిజనల్ అధికారి కె.మురళీమోహన్ ఆదివారం నిర్వహించారు. ఆటో లైసెన్సు కలిగిన వారు బ్యాడ్జీ తీసుకునేందుకు ఎల్ఎల్ఆర్ మేళాను నిర్వహించగా పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు ఆర్టీఏ కార్యాలయానికి చేరుకుని ఎల్ఎల్ఆర్‌లు పొందారు. కావలి, ఉదయగిరి నియోజకవర్గాల నుంచి 285 మంది ఆటో డ్రైవర్లు ఎల్ఎల్ఆర్‌లు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీఏ మురళీమోహన్ మాట్లాడుతూ ఎల్ఎల్ఆర్ తీసుకోని ఆటో డ్రైవర్ త్వరగా పొందాలన్నారు. వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటారు వాహనాల తనిఖీ అధికారి జి.భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంయూ ఆవిర్భావ వేడుకలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఎన్ఎంయూ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండు ఆవరణలో ఎన్ఎంయూ జెండాను గౌరవాధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కత్తిరించి నాయకులు, కార్మికులు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రమణరావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం, ప్రజల్లో ఆర్టీసీ సేవలు విస్తృతం చేయడంలో ఎన్ఎంయూ ఎంతో కృషిచేసినట్లు చెప్పారు. అమరా వేదగిరిగుప్తా మాట్లాడుతూ ఎన్ఎంయూ సేవలను గుర్తించే కార్మికులు కావలిలో పట్టం కట్టారన్నారు. వీరి సంఘానికి తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో డిపో కార్యదర్శి మస్తాన్, డిపో అధ్యక్షులు ఎ.నరసింహరావు, రీజనల్ వర్కింగ్ అధ్యక్షులు ఎ.ఎస్.పి. కుమార్, గ్యారేజి కార్యదర్శి ఎస్.కె.కలాం, సంఘం సభ్యులు బాషా, వలీ, డి.ఎన్.ఎస్.రావు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కత్తిరించి సంబరాలు చేసుకుంటున్న ఎన్ఎంయూ నాయకులు

రైల్వేస్టేషన్‌లో స్వచ్ఛభారత్


పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే అధికారులు, సిబ్బంది

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట రైల్వేస్టేషన్‌లో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం రైలు రహదారి శాఖ ఆధ్వర్యంలో జరిగింది. రైలు రహదారి శాఖ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ హుస్సేన్, బిట్రగుంట ఎస్ఎస్ మీనా, పీడబ్ల్యూఐ కార్యాలయ సూపరింటిండెంట్ పి.గోవిందరాజు తదితరులు ప్లాట్‌ఫారం, తూర్పువైపు పేరుకుపోయిన చెత్త తొలగించారు. పిచ్చి మొక్కలను కూడా తొలగించి పరిశుభ్రం చేశారు. పెద్దసంఖ్యలో రైలు రహదారి శాఖ సిబ్బంది గ్యాంగ్‌మెన్లు పాల్గొని శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇళ్లను శుభ్రపరుచుకుంటున్న విధంగానే కార్యాలయాలు, పరిసరాలు స్వచ్ఛందంగా చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

అమరాకు ఘన సన్మానం


అమరా సుబ్బారావును సన్మానిస్తున్న తెదేపా నాయకులు

కావలి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారి అమరా వెంకట సుబ్బారావు జాతీయ టెక్స్‌టైల్ ట్రేడ్ సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా ఎంపికవడంతో ఆదివారం తెదేపా పట్టణ కమిటీ ఆయన్ను సన్మానించింది. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు బొట్లగుంట శ్రీహరినాయుడు మాట్లాడుతూ అమరా సుబ్బారావు గతంలో వస్త్రాలపై వ్యాట్ రద్దుకు కృషి చేశారన్నారు. ఇటీవల వస్త్రాలపై జీఎస్టీని రద్దుచేయాలని రాష్ట్ర టెక్స్‌టైల్స్ కార్యదర్శిగా కేంద్ర, రాష్ట్ర మంత్రులను కలుసుకుని వస్త్ర వ్యాపారుల సమస్యలను వివరించారన్నారు. ఆయన సేవలకు గుర్తుగా జాతీయ కమిటీలో అవకాశం ఇవ్వడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు వేదగిరిగుప్తా, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, ఉపాధ్యక్షులు ద్రోణాదుల వెంకట్రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవకుమార్, నాయకులు ఖమర్‌బాబు, కమల్ కుమార్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం


బాధితురాలికి నగదు అందిస్తున్న అలేఖ్య, పుర కమిషనర్

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని కలుగోళమ్మపేటలో పందుల దాడిలో గాయపడిన బీబీజాన్‌కు పురపాలక సంఘం తరపున ఆర్థికసాయాన్ని పుర అధ్యక్షురాలు అలేఖ్య చేతుల మీదుగా ఆదివారం అందించారు. ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించి రూ.15 వేలు నగదు, పండ్లు అందించారు. ఈ సందర్భంగా అలేఖ్య మాట్లాడుతూ వృద్ధురాలిపై పందులు దాడిచేసిన సంఘటన బాధాకరమన్నారు. సంవత్సర కాలం నుంచి పందుల నివారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా పెంపకందారుల నుంచి ఎదురవుతున్న సమస్యలతో నివారణలో జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుత సంఘటనతో నివారణ చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో జనావాసాలకు ఇబ్బంది లేకుండా పందులను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే సంఘటన జరిగిన అనంతరం మూడు రోజుల్లోనే 110 పందులను తరలించినట్లు చెప్పారు. 40 వార్డుల్లో సంచరించే పందులను ఒకే రోజు నివారించలేమని ఇందుకోసం ఇద్దరు పుర సిబ్బందిని ప్రత్యేకంగా నియమించి వారి ద్వారా పూర్తిగా తొలగించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పుర డీఈ అలీ, ఆర్ఐ సుబ్బారావు, పట్టణ ప్రణాళికాధికారి రాజశేఖర్, మేనేజరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీపోలేరమ్మా.. చల్లగా చూడమ్మా!

బోగోలు(బిట్రగుంట), న్యూస్‌టుడే: శ్రీపోలేరమ్మా.. మము చల్లగా చూడమ్మా అంటూ భక్తులు వేడుకున్నారు. సామూహిక కుంకుమార్చనలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు, ఆరోగ్య అష్టైశ్వర్యాలతో ఉండేలా చూడమ్మా అంటూ వేడుకున్నారు. ఆదివారం బోగోలు దళితవాడలోని శ్రీపోలేరమ్మ ఆలయ వార్షిక వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గర్భగుడిలో వేంచేసి ఉన్న శ్రీపోలేరమ్మకు అభిషేకాలు, గ్రామసద్ధి, పాలాభిషేకం, కలశాల పూజ శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీపోలేరమ్మతల్లి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూలతో నేత్రపర్వంగా అలంకరించారు. శేషయ్య ఆధ్వర్యంలో అర్చక బృందం విశేషపూజలు నిర్వహించారు. పెద్దఎత్తున చేరిన మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొని భక్తిశ్రద్ధలను ఆచరించారు. అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డి, ఆలయ పెద్దలు, గ్రామపెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది.




భక్తిశ్రద్ధలతో మహిళల కుంకుమార్చన.. పూజల్లో పాల్గొన్న అల్లూరు మాజీ శాసనసభ్యులు కె.విష్ణువర్ధనరెడ్డి

నేత్రపర్వంగా చినశేషవాహన సేవ


ఆశ్రమంలో ప్రత్యేక అలంకరణలో వెంకయ్యస్వామి

గొలగమూడి(వెంకటాచలం), న్యూస్‌టుడే: వెంకటాచలం మండలంలోని భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా మూడోరోజు నిర్వహించిన చినశేషవాహన సేవ నేత్ర పర్వంగా సాగింది. వెంకయ్య స్వామి వారిని పూలు, బంగారు ఆభరణాలతో అలంకరించి, మాడ వీదుల్లో విహరింపజేసి, చిన్న శేషునిపై ఆశీనులను చేశారు. భక్తజనులు, మేళతాళాల మధ్య వెంకయ్యస్వామి చినశేషవాహన గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఆరాధనోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా మందపల్లికి చెందిన భక్తులు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవం, ఇతర కార్యక్రమాలను ఆశ్రమ ఈవో బాలసుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.

ఆరాధనోత్సవాల్లో ఈనాడు : నాలుగోరోజు ఉదయం పది గంటలకు సూర్యప్రభ వాహన సేవ, రాత్రి పది గంటలకు గజ వాహనసేవ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలతోపాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

కనులవిందుగా హంసవాహన సేవ

గొలగమూడి(వెంకటాచలం) : ఆదివారం రాత్రి నిర్వహించిన హంసవాహన సేవ కనుల విందుగా సాగింది. ఉత్సవం ముందు కోలాటం నిర్వహించారు. సాయంత్రం పౌరాణిక నాటకాలు, నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.



స్వామికి నైవేద్యం సమర్పించేందుకు సిద్ధంగా ఉన్న భక్తులు.. చినశేషవాహనంపై వెంకయ్య గ్రామోత్సవం

కొనసాగిన ఐటీ దాడులు

ఎనిమిది మందికి నోటీసులు ❖ 24, 25 తేదీల్లో తిరుపతిలో విచారణ

నెల్లూరు గ్రామీణం, న్యూస్‌టుడే : రైస్ మిల్లర్లపై ఆదాయ పన్ను శాఖ దాడులు కొనసాగుతున్నాయి. జిల్లాలో ఎనిమిది మంది రైస్‌మిల్లర్లకు సంబంధించిన వివరాలను ఆదాయపన్ను శాఖ అధికారులు సేకరించారు. వారిని ఈ నెల 24, 25 తేదీల్లో విచారణకు హాజరు కావాలనిఆ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. విశాఖ భూముల కొనుగోలు వ్యవహారంలో రైస్‌మిల్లర్లు భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టారు. ఇంత పెద్ద మొత్తంలో నగదు ఎలా సేకరించారనే విషయంపై ఆదాయ పన్ను శాఖ అధికారులు నాలుగు రోజులుగా ఆరా తీశారు. విశాఖ, విజయవాడ నగరాల నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలు నగరంలోని పలువురు రైస్‌మిల్లర్ల ఇళ్లపై దాడులు చేశారు. వారికి సంబంధించిన అకౌంట్ పుస్తకాలు, బ్యాంకు ఖాతాల వివరాలను ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. కొందరు రైస్‌మిల్లర్లను ప్రశ్నించి ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సమాచారాన్ని రాబట్టారు.

☛ రైసమిల్లర్లు అనధికారికంగా రియల్ ఎస్టేట్‌వ్యాపారంలో పెట్టిన పెట్టుబడులు సుమారు రూ. 15 కోట్ల వరకు ఉంటాయని ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చారు. ఈ మొత్తానికి ఎక్కడా లెక్క దొరకలేదని తెలిసింది. ప్రస్తుతం విచారణ మొత్తం దీని చుట్టూనే తిరుగుతోంది. రైస్‌మిల్లర్లకు మధ్యవర్తిగా వ్యవహరించిన వేణుగోపాల్ రెడ్డి అనే వ్యక్తి కీలకంగా ఉన్నట్లు గుర్తించారు. నెల్లూరులోని అతని ఇంటిపై, హైదరాబాద్‌లోని అతని సోదరుని నుంచి కూడా ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన వివరాలను ఆదాయ పన్ను శాఖ అధికారులు సేకరించినట్లు సమాచారం.

☛ రైస్‌మిల్లర్లు విశాఖలో నిర్వహించిన రియల్ ఎస్టేట్‌వ్యాపారం ద్వారా భారీ మొత్తంలో ఆర్జించినట్లు ఆదాయ పన్ను శాఖ అధికారులు రచ్చితమైన సమాచారం సేకరించారు. ఆ మొత్తం ఎక్కడికి మళ్లించారు అనే విషయమై కూడా ఆరా తీస్తున్నారు. ప్రస్తుతం నోటీసులు జారీ చేసిన 8 మంది మిల్లర్లే కాకుండా త్వరలో మరో 12 మందిపై ఐటీ దాడులు జరిగే అవకాశం ఉందని సమాచారం.

భాగోతం ఎలా బయటకు వచ్చిందంటే..?

విశాఖలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి దివాలా పిటీషన్ దాఖలు చేశాడు. అందులో జిల్లాకు సంబంధించిన కొందరు రైస్‌మిల్లర్లకు బకాయిలు ఉన్నట్లు అధికారికంగా చూపాడు. దీని ఆధారంగా విచారణ కోసం వచ్చిన ఆదాయ పన్నుశాఖ అధికారులు రైస్‌మిల్లర్ల పుస్తకాలను పరిశీలించారు. దివాలా తీసిన వ్యాపారి పేర్కొన్న విధంగా ఎక్కడా బకాయిలు చూపలేదు. పెద్ద మొత్తంలో లెక్కలకు దొరక్కుండా లావాదేవీలు ఉండటంతో ఐటీ అధికారులు దాడులు నిర్వహించిన సమయంలో రైస్‌మిల్లర్లను ప్రశ్నించారు. వారినుంచి ఎలాంటి సమాధానం లభించలేదు. భూములు కొనుగోలుకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై వివరాలు చెప్పలేకపోయారు. దీంతో ఆదాయం వివరాలు చూపని కారణంగా అకౌంట్ పుస్తకాలను స్వాధీనం చేసుకుని విచారణకు రావాలని ఆదాయపన్ను శాఖ అధికారులు నోటీసులు జారీ చేసి వెళ్లారు.

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

రక్తదాన శిబిరంలో చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు

నెల్లూరు, జడ్పీ, న్యూస్‌టుడే: సింహపురిలో యువచైతన్యం అమోఘం.. వేలాది మంది పోటీపడి రావడం నెల్లూరులోనే చూస్తున్నామంటూ చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ పేర్కొన్నారు. నెల్లూరు చిరంజీవి యువత అధ్యక్షులు కొట్టే వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఆదివారం మినీ బైపాస్‌రోడ్డులో పరమేశ్వరి కల్యాణ మండపంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు రెండువేల మంది యువత రక్తదానం చేసేందుకు కదలివచ్చారు. రెడ్‌క్రాస్ వైద్యులు మధ్యాహ్నం 4 గంటల వరకు 1000 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అనంతరం యువత కేరింతల మధ్య 45 కేజీల భారీకేక్‌ను కోసి చిరు అడ్వాన్స్‌డ్ హ్యాపీ బర్త్‌డే అంటూ నినాదాలు చేశారు. అనంతరం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సింహపురికి ఉద్యమాల్లో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇక్కడి చిరంజీవి యువత సేవాకార్యక్రమాలను ఆయన ప్రశంసిస్తూ అభిమాన సంఘనాయకులను అభినందించారు. జిల్లా అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిరంజీవి పేరుతో తాము ఇచ్చిన ఒక్క పిలుపుతో ఇన్నివేల మంది కదలివచ్చారని చెప్పారు. ప్రతి రక్తపు బొట్టు పేదరోగులకు అందేలా చూస్తామన్నార. గత 15 రోజులుగా పది మండలాల్లో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి 500 యూనిట్లను అదనంగా సేకరించామని వివరించారు. రాష్ట్ర ముఖ్యనేతలు శేఖర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, రవి, కృష్ణారెడ్డి, అపోలో హాస్పిటల్ ఎండీ నవీన్‌రెడ్డి, నూడా సభ్యులు ఖాజావలీ తదితరులు మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా 45 మండలాల నుంచి అభిమానులు హాజరయ్యారు.


శిబిరాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ


రక్తదానం చేస్తున్న చిరు అభిమానులు

దుక్కి దున్నిన ఈ భూమి దుత్తలూరు రెవెన్యూ పరిధిలోని చింతలగుంట సీజేఎస్ఎఫ్ పొలాలు. ఇరవై ఏళ్ల క్రితం గ్రామంలోని 90 మంది గ్రామస్థులకు సర్వే నెం.2062 నుంచి 2087 వరకు సుమారు 365 ఎకరాలను ప్రభుత్వం పంపిణీ చేసింది. అప్పటి నుంచి ఇప్పటివరకు లబ్ధిదారులకు హద్దులు చూపించకపోవడంతో ఆ భూములను రెడ్లదిన్నె, దుత్తలూరు, రాచవారిపల్లికి చెందిన కొంతమంది కబ్జాదారులు ఆక్రమించుకుని పంటలను సాగుచేసుకుంటూ రూ. లక్షలు అర్జిస్తున్నారు.



పాపంపల్లి రెవెన్యూలోని సోషల్ ఫారెస్టు భూముల్లో చెట్లను నరికివేసి ఉన్న దృశ్యమిది. ఈ గ్రామంలో సుమారు 90 ఎకరాల్లో అటవీభూములన్నాయి. వాటిని ఏటా కొంతమంది చెట్లను నరికివేసి భూములను స్వాధీనం చేసుకుని పంటలను సాగుచేసుకుంటున్నారు. ఇప్పటికే 50 ఎకరాలకుపైగాను అటవీ భూములు ఆక్రమణకు గురై ఆక్రమణల దారుల కబంధహస్తాల్లో చిక్కుకుని ఉన్నాయి. అటవీశాఖ అధికారులు ఏటా మామూళ్లు తీసుకుని చూసీచూడనట్లు ఉంటుండటంతో భూములు అన్యాక్రాంతమవుతున్నాయి.



ప్రభుత్వ భూమి.. కబ్జాదారు ఆసామి



ప్రభుత్వ భూమిలో ఇలా బోర్డులు పెట్టినా పట్టించుకోని భూబకాసురులు

500 ఎకరాలకుపైగానే అన్యాక్రాంతం
చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
దుత్తలూరు మండలంలో భూ ఆక్రమణల పర్వం ఇదీ

దుత్తలూరు, న్యూస్‌టుడే

దుత్తలూరు మండలంలోని అనేక గ్రామాల్లో సుమారు 500 ఎకరాలకుపైగానే ప్రభుత్వ భూములను భూబకాసురులు ఆక్రమించుకుని పంటలను సాగుచేసుకుంటున్నారు. ఈ భూముల విలువ సుమారు రూ. 2.5కోట్ల నుంచి 3 కోట్ల వరకు ఉంటుంది. దుత్తలూరు మండలం అవినీతికి, భూకబ్జాలకు నిలయంగా మారుతోంది. ఈ ఏడాది జరిగిన ఉపాధి పథకంలో భారీ అవినీతి, ఇటీవల జరిగిన పసుపు కుంభకోణం మరవకముందే మండలంలో భూకబ్జాలు పేట్రేగిపోతోంది. ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు. తమకు ఎవరూ ఎదురు చెప్పరనే ధీమాతో భూములను ఇష్టారాజ్యంగా ఆక్రమించుకుని తమ సొంత భూముల్లాగా పంటలను సాగు చేసుకుంటున్నారు. ఈ తతంగం ప్రతి ఏటా జరుగుతున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప పట్టించుకోవటంలేదు.



ఈ చిత్రం దుత్తలూరు మండలం రెడ్లదిన్నెలోనిది. గ్రామానికి చెందిన ఒక నాయకుడు పొలాల్లోకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన రహదారిని ఆక్రమించుకోవడమే కాకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని నిమ్మతోటను సాగు చేస్తున్నారు. పది సంవత్సరాల నుంచి ఇలా గ్రామంలోని భూబకాసురులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.అంతేకాకుండా అదే గ్రామంలో సర్వే నెం.30బీతోపాటు సర్వే నెం.329లోగల సుమారు 35 ఎకరాలకుపైగానే ఆక్రమించుకుని పంటలు సాగు చేసుకునేందుకు స్థానికులు కొందరు సమాయత్తమవుతున్నారు.

ఎక్కడెక్కడంటే..

- రెడ్లదిన్నె రెవెన్యూలో సుమారు 70 ఎకరాల వరకు ఆక్రమణలకు గురై ఉన్నాయి. ఇక్కడ దుక్కులు దున్ని పంటలు సాగు చేసుకునేందుకు పొలాలను సిద్ధం చేసుకున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడమే కాకుండా చుట్టూ ముళ్ల కంచె కూడా ఏర్పాటు చేసుకుని సొంత భూముల్లాగా చలామణి చేసుకుంటున్నారు. ఈరెవెన్యూలో 356 సర్వే నెంబరులో 40 ఎకరాలకుపైగానే దున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న ఆక్రమణదారులు ఇతరులకు ఏటా కౌలుకు కూడా ఇస్తుండటం విశేషం.
- దుత్తలూరు రెవెన్యూలోని చింతలగుంట, రాచవారిపల్లి మార్గం, లక్ష్మీపురం, కమ్మవారిపాలెంలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఆక్రమణకు గురయ్యాయి. ఆయా భూములకు దొంగ పట్టాలు కూడా సృష్టించి బ్యాంకుల్లో రుణాలు కూడా పొందడం విశేషం. ముత్తరాశిపల్లిలో కొండపోరంబోకు భూములను కూడా కొంతమంది ఆక్రమించుకుని సాగుచేసుకుంటున్నారు. ఒక్క దుత్తలూరు రెవెన్యూలోనే సుమారు 350 ఎకరాలకుపైగానే ప్రభుత్వ భూములు ఆక్రమణదారుల కబంధహస్తాల్లో చిక్కుకుని ఉన్నాయంటే ఆక్రమణలు ఏమేరకు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.
- నర్రవాడలో కూడా ఏటా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా అధికారులు కిమ్మనటం లేదు. ప్రభుత్వ భూముల్లో ఏటా అధికారులు బోర్డులు ఏర్పాటు చేస్తున్నా వాటిని తీసివేసి కబ్జాదారులు భూములు దున్నుకుని పంటలను వేసుకుంటున్నారు. ఇక్కడ కూడా ప్రభుత్వ భూములను కొంతమంది ఇతరులకు కౌలుకు ఇస్తున్నారు. ఇవేకాకుండా పాపంపల్లిలో సీజేఎఫ్ఎస్‌తో పాటు ప్రభుత్వ భూములు సైతం ఆక్రమణకు గురయ్యాయి. ఈ గ్రామంలో ప్రభుత్వ భూములను గతంలో ఇక్కడ పనిచేసిన వీఆర్వో ఇతర గ్రామాలకు చెందిన వారికి పట్టాలు రాసి ఇచ్చారు. ఈ తతంగం బయటకు రావటంతో ఆ వీఆర్వోను వేరే మండలానికి బదిలీ చేశారు.
- దుత్తలూరు రెవెన్యూలో రెండో విడతలో పేదలకు ఇచ్చిన భూములను స్థానికంగా ఒక వ్యక్తి తన సొంతభూముల్లాగా ఇతరులకు అమ్మేశారు . ఇటీవల దుత్తలూరు పోలీస్‌స్టేషన్‌లో ఈ విషయంపై బాధితురాలు కేసు కూడా పెట్టారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

– భక్తవత్సలరెడ్డి, కావలి ఆర్డీవో

ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కబ్జాదారులపై కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ భూముల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నా, దున్నినా, ఇతరులకు కౌలుకు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. దుత్తలూరులో ఆక్రమణలపై పూర్తిగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.

పల్లెబాట.. జనం మాట

(మొదటిపేజీ తరువాయి) బీసీ మైనార్టీ, కాపు, బలిజ కార్పొరేషన్‌లు నిరుపేదలకు రాయితీ రుణాలు, రూపాయికే కిలో బియ్యం, దీపం పథకం వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. గ్రామాల్లో జాతీయ ఉపాధి , ఇతర పథకాల కింద రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రతి చోటా గ్రామాల్లో తాగు నీరు, విద్య , వైద్యం, భూసమస్యలు అధికంగా ఉంటున్నాయి.

గత వైఫల్యాలు పునరావృతం కాకుంటేనే...

- ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీఎం డ్యాష్‌బోర్డులో స్థానికులు, నిరుపేదల నుంచి అనేక సమస్యలపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళుతున్నాయి.
- గ్రామాల్లో అమలు చేస్తున్న పథకాలను నిరుపేదలకు అందించడంతోపాటు ప్రభుత్వ విధానాల పట్ల ప్రజల్లో చేతన్యం తెచ్చేందుకుగాను జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసినప్పటికీ వీరిపట్ల వ్యతిరేకత తప్ప సానుకూలత లేకుండా పోయింది.
- మండల స్థాయిలో జరిగే అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకుగాను ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్సు అధికారులను నియమించినప్పటికీ వీరి పర్యవేక్షణ కూడా నామమాత్రంగా మారింది.
- రెండు వారాల కిందట ఓ సోమవారం జరిగిన ప్రజావిజ్ఞప్తుల కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం నుంచి దృశ్యశ్రవణం ద్వారా కలెక్టర్ పర్యవేక్షించి పది మండలాల్లో టాస్క్‌ఫోర్సు అధికారులు పాల్గొనక పోవడాన్ని గుర్తించారు.

సమస్యల పరిష్కారానికి వేదిక

- ముఖ్యమంత్రి చంద్రబాబు, చివరికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర కార్యదర్శులు, కలెక్టర్లు, శాఖధిపతులు అందరూ ఇక ప్రతి నెలా గ్రామాల్లో పర్యటించి ఒక రాత్రి నిద్రించి సమస్యలు , పథకాల అమలు గురించి ప్రజలను అడిగి తెలుసుకోవడంతోపాటు అక్కడే పరిష్కార మార్గాలు చూపనున్నారు.
- 'ప్రజల ముందు కార్యక్రమం' పేరుతో ప్రజల దగ్గరకు ప్రభుత్వాన్ని తీసుకెళ్లడంలో భాగంగా అధికారులు గ్రామాలకు వెళ్లాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి జిల్లా పాలనాధికారి, ఇతర శాఖల అధికారులకు ఉత్తర్యులు అందాయి.

వారంలో కలెక్టర్ ఒక రోజు పల్లెనిద్ర : కలెక్టర్ వారంలో మూడు రోజులు గ్రామాలకు వెళ్లడంతోపాటు ఒక రాత్రి తప్పనిసరిగా బసచేస్తారు. ఇదే విధానం జిల్లాలో వివిధశాఖల ప్రధాన అధికారులకూ వర్తిస్తుంది. డివిజన్, మండల స్థాయి అధికారులు తమజాబ్‌ఛార్టు ప్రకారం నెలలో 15 నుంచి 20 రోజుల వరకు గ్రామాలకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రభుత్వ కార్యదర్శులు ప్రతి నెలా రెండు గ్రామాలకు వెళ్లాలి. ఒక రాత్రి బస చేయాలి. జిల్లాశాఖధిపతులు నెలలో ఏడు రోజులు గ్రామాల్లో పర్యటించి రెండు పల్లె నిద్రలు చేయాలి. గ్రామాలకు వెళ్లిన అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజాసమస్యల పట్ల వాస్తవ పరిస్థితులను పరిశీలించి సమీక్షించడం జరుగుతుంది. ఆయా శాఖలకు సంబంధించిన అంశాలతోపాటు ఇతర శాఖల పథకాలు, కార్యక్రమాలను కూడా పరిశీలించి లోపాలను సరిదిద్దనున్నారు. గ్రామాల్లో రాత్రి పూట బసచేసి అక్కడ ప్రజలతో కలిసి పరిస్థితుల్ని అధ్యయనం చేస్తారు. వివరాలను తమ టూర్‌డైరీల్లో నమోదు చేసుకొని నివేదికలను ప్రతి నెలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అందజేస్తారు. ఇందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడ సిద్ధం చేస్తున్నారు.

గ్రామ స్థాయి అధికారుల్లో కలవరం : రాష్ట్ర, జిల్లా స్థాయి ముఖ్య అధికారులు ఈ వారంలో గ్రామాల్లో పర్యటించి బస చేయనుండటంతో గ్రామ స్థాయిలో సేవలు అందిస్తోన్న అధికారులు, సిబ్బందిలో కలవరం నెలకొంది. అధికారుల పర్యటనలు ఆకస్మికంగా ఆ రోజుకారోజు నిర్ణయించుకొనే పర్యటన చేస్తారు. గ్రామంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేస్తారు. ఇప్పటి వరకు గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వైద్యఆరోగ్య సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది స్థానికంగా ఉండటంతో చాలాచోట్ల నెలలో రెండు, మూడు రోజులు మాత్రమే చుట్టంచూపుగా వచ్చి వెళుతున్నారు. గ్రామ ప్రజలు వాస్తవ పరిస్థితులను అధికారులకు వివరిస్తే వేటు పడే అవకాశాలు అధికంగా ఉన్నాయి.

ఇరకంలో రాత్రిబస స్ఫూర్తితో..

- జూన్‌లో కలెక్టర్ ముత్యాలరాజు ఇరకం గ్రామానికి పడవలో వెళ్లి అక్కడ రాత్రి పూట బస చేశారు.
- మత్స్యకార కుటుంబాలు చేపల వేటలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన ప్రత్యక్షంగా గుర్తించారు.
- ఇదే తరహాలో రోడ్డు , వంతెన సదుపాయం లేక పులికాట్ సరస్సులో ప్రజలు రాకపోకలకు ఎదుర్కొంటున్న అవస్థలను స్వయంగా పరిశీలించారు. వీరి నుంచి అనేక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
- గుర్తించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పడవకాలువ పూడిక తీసేందుకు రూ.13కోట్ల నిధులు మంజూరు చేయించారు.
- ఇరకం-వేనాడు మధ్య వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. చేపల వేటకు సమస్యగా ఉన్న రాయదొరువు సమీపంలోని సముద్రంలో పులికాట్ ముఖద్వారాల పూడిక తీయించేందుకు అంచనాలు సిద్ధం చేశారు.
- స్వయంగా కలెక్టర్ గ్రామంలో పర్యటించి రాత్రి నిద్ర చేయడం వలన ఏళ్లతరబడి బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ఇరకం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మోక్షం కలిగింది.
- ఇదే తరహాలో ఉన్నతాధికారులు గ్రామాల్లో పర్యటిస్తే కొన్ని సమస్యలైనా పరిష్కారం అవుతాయని ప్రభుత్వం ప్రజల ముందు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.



ఎన్నికైన గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా నూతన కార్యవర్గం

సమస్యల పరిష్కారానికి పోరాటాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ సహాయకులు(వీఆర్ఏలు) తమ సమస్యల పరిష్కారానికి సిద్ధంగా ఉండాలని, అవసరమైతే ప్రభుత్వంతో పోరాటానికైనా ముందుండాలని ఏపీజేఏసీ అమరావతి అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ చొప్పా రవీంద్రబాబు పిలుపునిచ్చారు. గ్రామ రెవెన్యూ సహాయకుల జిల్లా సర్వసభ్య సమావేశం స్థానిక దర్గామిట్టలోని ఏపీ ఎన్జీవో హోమ్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన రవీంద్రబాబు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను ఉద్యోగులుగా కూడా గుర్తించడంలేదని ఇది అత్యంత దయనీయమని అన్నారు. వీఆర్ఏలు లేకపోతే రెవెన్యూ పాలన స్తంభించి పోతుందని పేర్కొన్నారు. జిల్లాలోని వీఆర్ఏలకు ఏపీ జేఏసీ అమరావతితోపాటు రెవెన్యూ అసోసియేషన్, వీఆర్వోల అసోసియేషన్‌లు అండగా నిలుస్తాయని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సీహెచ్ సుధాకర్, మధుసూదన్‌రావు, పంటా అశోక్ రెడ్డి, దారా రమణయ్య, ఎం సుబ్రహ్మణ్యం, మస్తానయ్య, జిల్లాలోని వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం.. ఈ సమావేశంలో గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్ఏ) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షునిగా మేరిగ రమేష్, అధ్యక్షుడిగా వీర్ల మస్తానయ్య, ప్రధాన కార్యదర్శిగా వి. సుబ్రహ్మణ్యం, కోశాధికారిగా వై. శివప్రసాద్, స్పోర్ట్స్, ప్రచార కార్యదర్శిగా ప్రకాష్, ఉపాధ్యక్షులుగా వెంకటసుబ్బయ్య, బత్తల నాగేశ్వరరావు, ఎం. బాబు, వి. లచ్చయ్య, సీహెచ్. రేణుక, సంయుక్త కార్యదర్శిలుగా యు. సురేష్, ధనయ్య, బాలచెన్నయ్య, సీహెచ్. శ్రీను, నాగూర్‌బీ, నిర్వహణా కార్యదర్శులుగా శివకుమార్, ప్రసన్నకుమార్, ఎం. పార్వతి, పులి నరేష్, శ్రావణ్‌కుమార్, కార్యదర్శులుగా జబీనా, వేలూరు గురునాథం, జి. రామకృష్ణ, కె. హైమావతి, టి. వెంకటేశ్వర్లుతోపాటు కార్యనిర్వాహక కార్యదర్శులుగా మరో 14 మందిని ఎన్నుకున్నారు.




మొక్కలు పరిశీలిస్తున్న సత్యనారాయణరెడ్డి

రైతు సేవలో తరిస్తున్న శాస్త్రవేత్త!

- పండ్ల తోటసాగు శిక్షణలో పెట్టిందిపేరు సత్యనారాయణరెడ్డి
- ఎల్లవేళలా ఫోన్‌లో కూడా సలహాలు సూచనలు
- తెలుగు రాష్ట్రాల్లో వేలాది శిక్షణ శిబిరాలు

న్యూస్‌టుడే, వింజమూరు

పండ్లు, కూరగాయలు, పూలతోటల సాగులో మెలకువలను రైతులకు సులభంగా అర్థమయ్యేలా తనదైన శైలిలో వివరించడం ఆయన సొంతం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో వేలాది శిబిరాల్లో రైతులకు శిక్షణ ఇచ్చారు సీనియర్ శాస్త్రవేత్త డి. సత్యనారాయణరెడ్డి. తాజాగా మూడు రోజుల క్రితం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరైన రాష్ట్ర స్థాయిలో సేంద్రియ ఎరువుల వాడకం, నర్సరీలపై జరిగిన శిబిరంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. పలు రకాల ఉద్యాన పంటల సాగులో పరిశోధనలు చేసి రైతులకు అండగా ఉంటున్న సత్యనారాయణ రెడ్డి సేవలపై 'న్యూస్‌టుడే' అందిస్తున్న ప్రత్యేక కథనం.



మొక్కలు ఎగుమతి చేస్తున్న దృశ్యం

పండ్ల తోటల పెంపకంలో అపార అనుభవం


పండ్ల తోటల పెంపకంలో సత్యనారాయణరెడ్డికి అపార అనుభవం ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అదిలాబాద్ మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో రైతులకు వేలాది శిక్షణా శిబిరాల్లో పాల్గొని శిక్షణ ఇచ్చారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. నిత్యం ఏదో ఒక శిక్షణా కేంద్రంలో తన సేవలు అందిస్తూనే ఉంటారు. ఉద్యానశాఖ అధికారుల ఆహ్వానం మేరకు అక్కడకు వెళ్లి తరగతులు నిర్వహిస్తున్నారు. తన దగ్గరకు వచ్చే రైతులకు తగిన మెలకువలు నేర్పుతారు. అవసరమైతే పంటవేసిన ప్రాంతాలకు వెళ్లి అక్కడ ఏ రకాలు పండిచ్చవచ్చు. .వాటి వల్ల వచ్చే ఫలసాయం ఏ రీతిలో ఉంటుంది.. తదితర వివరాలు క్షుణ్ణంగా వివరిస్తారు. ఎవరు ఫోను చేసినా విసుగుచెందకుండా సలహాలు, సూచనలు ఇస్తారు. ఇలా నిత్యం రైతులతోనే మమేకమై ఉంటారు.

ఎంఎస్సీ హార్టికల్చర్ అనంతరం హైదరాబాద్ వ్యవసాయ కళాశాలలో మొక్కల్లో అకస్మాత్తుగా బ్రీడింగ్‌ను ఎలా రూపకల్పన చేయాలనే విషయమై పీహెచ్‌డీ చేశారు. అనంతరం బాపట్ల వ్యవసాయ కళాశాలలో 1973 నుంచి 1990 వరకు 17 ఏళ్లపాటు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేశారు. సీనియర్ శాస్త్రవేత్తగా అశ్వారావుపేటలో విధులు నిర్వహించారు. వరంగల్ ఉద్యాన పరిశోధనా స్థానంలో రెండేళ్లపాటు, గుంటూరు లాం ఫాంలో 3 నెలలు పని చేశారు. కేంద్రప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అపెడాలో రెండేళ్లపాటు యూరప్ దేశాలకు మామిడి పండ్ల ఎగుమతులపై సమన్వయకర్తగా పని చేశారు. ప్రభుత్వ సర్వీసు ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు.

సొంతంగా నర్సరీలు ప్రారంభం

వింజమూరు మండలం నందిగుంట వద్ద 1997లో 40 ఎకరాల విస్తీర్ణంలో చంద్రా నర్సరీ పేరుతో పండ్ల మొక్కల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంవత్సరానికి 8 లక్షల మొక్కలు తయారు చేసి రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు, చెన్నై, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు మొక్కలు సరఫరా చేశారు. ఒక దశలో విదేశాలకు కూడా మొక్కలు పంపారు. అధిక సాంద్రత పద్ధతిలో ఎక్కువగా మామిడి మొక్కలు నాటి మంచి ఫలితాలు సాధించారు. అదే పేరుతో మండలంలోని చంద్రపడియ వద్ద 20 ఎకరాల విస్తీర్ణంలో వింజమూరు-ఆత్మకూరు రోడ్డులో మరో నర్సరీ ఏర్పాటు చేశారు. ఈ నర్సరీలో మామిడిలో 20 వాణిజ్య రకాల మొక్కలు, దానిమ్మ, జామ, నేరేడు, అల్లనేరేడు, సపోట, నిమ్మ, చెర్రి వంటి మొక్కలు పెంచి రైతులకు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం సుమారు 5 లక్షల మొక్కలు సరఫరాకు శ్రీకారం చుట్టారు. ఈ నర్సరీలను వ్యాపార పరంగా కాకుండా పెట్టుబడికి నష్టం లేకుండా నామమాత్ర ధరలకు మాత్రమే అందిస్తున్నారు.

శిక్షణలివ్వడమే నాకు సంతృప్తి



డి. సత్యనారాయణరెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త

రైతులకు పండ్లు, కూరగాయలు పూల సాగుపై వేలా శిబిరాల్లో శిక్షణ ఇచ్చాను. రైతుల సందేహాలను తీర్చడంలో చాలా ఆనందం ఉంది. వర్షా భావ పరిస్థితుల్లో వానలు పడేవరకు బెట్టను తట్టుకుని చెట్టు చనిపోకుండా కాపాడుకోవడం ఎంతైన అవసరం. చాలా మంది రైతులకు దీనిపై శిక్షణ అందిచ్చి అవగాహన కల్పించాను. నర్సరీలో ఇంకా కొత్త రకాల మొక్కల పెంపకానికి ఏర్పాట్లు చేస్తున్నాను. రైతులకు కొత్త సాగువిధానాల లాభసాటి పంటల పెంపకం వైపు మళ్లించడమే నాధ్యేయం.



మొక్కలు నిటారుగా ఎదిగేలా కర్ర ఆధారంగా కడుతున్న దృశ్యం



ఒత్తిడిని జయించండి..!

- అధిక రక్తపోటుతో ప్రాణాపాయం
- జిల్లాలో పెరుగుతున్న కేసులు

ఒత్తిడే కారణం : తీవ్ర ఒత్తిడి సమస్యలతో బాధపడేవారిలో రక్త ప్రసరణ వేగవంతం అవుతుంది. ఈ కారణంగా సాధారణ రక్తపోటు కంటే అధికం కావడంతో గుండె కొట్టుకోవడం పెరుగుతుంది. ఫలితంగా అపస్మారక స్థితికి వెళ్లిపోవడం, పక్షవాతం బారిన పడటం, గుండెపోటు రావడం జరుగుతుంది. విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఒత్తిడి లేకుండా ఉన్నంతలో ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించాలి.



సమస్యలు

- రక్తప్రసరణ వేగం పెరిగి గుండె జబ్బులకు గురి కావడం, గుండెపోటు వస్తుంది.
- తలలో రక్తనాళాలు దెబ్బతినే ప్రమాదం
- తీవ్రతరమైన హైపర్ టెన్సన్ కిడ్నీ వ్యాధులకు గురి చేస్తుంది.

నివారణ

జీవనశైలి మార్చుకోవాలి, మద్యం, పొగ తాగే అలవాటు ఉంటే మానేయాలి. జంక్‌ఫుడ్, కొవ్వుతో కూడిన ఆహార పదార్థాలు తినకూడదు. ప్రతి రోజూ తప్పనిసరిగా కనీస వ్యాయామం లేదా నడక 40 నిమిషాలు చేయాలి.



న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ప్రపంచంలో 2025 నాటికి 1.56 బిలియన్ల ప్రజలు హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు)కు గురవుతారని మెడికల్ న్యూస్ నెట్‌వర్క్ తాజా అధ్యయనంలో వెల్లడైంది. పరిస్థితి తీవ్రత ఏ పాటిదో దీన్ని బట్టి ఇట్టే అర్థం చేసుకోవచ్చు. హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు -బీపీ) ప్రస్తుతం అందరనీ వేధిస్తున్న సమస్య. 14 ఏళ్ల విద్యార్థి నుంచి 60 ఏళ్లు, ఆ పై వయస్సు వారిని పట్టిపీడిస్తోంది. గుండెకు రక్తం అందించే నాళాల్లో రక్త ప్రసరణ అతివేగంగా జరగడాన్ని అధిక రక్తపోటు అంటారు. ఫలితంగా కొన్ని సార్లు గుండె ఆగిపోయే ప్రమాదం ఉంది.

ఒత్తిడితోనే చిత్తు.. : రక్తపోటు తీవ్రతకు ప్రధాన కారణం ఒత్తిడి.. కార్యాలయాల్లో పని ఒత్తిడి.. విద్యార్థుల్లో చదువు ఒత్తిడి.. కుటుంబాల్లో సమస్యల తీవ్రత, నిరుద్యోగుల మానసిక సంఘర్షణ, అధిక ఆలోచనలు, పెళ్లయిన వారిలో మానసిక ఒత్తిడి, భార్యభర్తల మధ్య మనస్పర్థలు, పెద్ద వారిలో తీర్చలేని కుటుంబ సభ్యులు.. ఇవన్నీ అధిక రక్తపోటుకు దారి తీస్తున్నాయి.

రోజుకు వందమందికిపైగా.. : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ ఓపీ విభాగానికి రోజుకు వంద మంది వస్తే.. వారిలో 40 మందికి పైబడి అధిక రక్తపోటుతో బాధపడుతున్నవారే ఉంటున్నారని సంబంధిత వైద్యులు చెబుతున్నారు. జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల్లో రోజుకు 100 మందికి పైగా అధిక రక్తపోటుతో బాధపడుతున్న చికిత్స కోసం వస్తున్నారు. వీరు కాకుండా తీవ్ర రక్తపోటు కారణంగా గుండె నొప్పి, కిడ్నీ వ్యాధుల బారిన పడిన వారు చికిత్స పొందుతున్నారు. జిల్లాలో ఆరు లక్షల మందికిపైగానే ఒత్తిడికి లోనై ఉన్నారని వైద్యులు చెబుతున్నారు.

రక్తపోటు ఇలా..

ఆరోగ్యకరంగా ఉన్న మనిషిలో 120 / 80
ప్రీ హైపర్‌టెన్షన్‌కు గురయ్యే వారిలో 120 / 89
మొదటి దశ హైపర్ టెన్షన్‌లో 140/159: 90/99
రెండో దశ హైపర్ టెన్షన్‌లో 160/100
క్రైసిస్ హైపర్ టెన్షన్ 180/100
(ఇది ప్రాణాంతకం కావచ్చు)

నియంత్రణ మన చేతుల్లోనే..

– డాక్టర్ ఈదూరు సుధాకర్, విశ్రాంత డిప్యూటీ డీఎంహెచ్‌వో

దైనందిన జీవితంలో మనిషి ఏదో ఒకరకమైన ఒత్తిడికి గురవుతుంటాడు. .దాని నుంచి బయటపడటం చాలా అవసరం. ముందుగా మన ఆలోచనాధోరణి మారాలి. ఏదైనా సాకారాత్మకంగా ఆలోచించాలి. మనసును నియంత్రణలో పెట్టుకోవడం అవసరం. ఆధ్యాత్మిక చింతన, ఆటలు, సత్సంగం, యోగా, ధ్యానం వంటివి ఎంతో ఉపయోగపడతాయి. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా పరీక్ష చేయించుకోవాలి.

ఐటీఐ పూర్తయ్యింది.. డిప్లామా కోర్సు పూర్తిచేశాం.. కానీ కోర్సులకు సరిపడా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంలేదు. అప్రెంటిస్‌షిప్ కంపెనీలు అవకాశాలు కల్పించడంలేదు. కోర్సు పూర్తైనా ఎంత కాలం ఉద్యోగాలు కోసం ఎదురు చూడాలో అర్థం కావడంలేదు.
- ఇది.. ఐటీఐ పూర్తిచేసిన అభ్యర్థుల ఆవేదన, ఆక్రోశం

ఐటీఐ, డిప్లామా పూర్తిచేసిన విద్యార్థులకు మా కంపెనీలో ఉద్యోగాలు కల్పిస్తాం. అయితే వారు ఏ ట్రేడులో చదివారో అందుకు తగ్గ నైపుణ్యాలు ఉండటంలేదు. అలాంటివారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తే కంపెనీలు నష్టపోవాల్సి వస్తుంది. కనుక ఐటీఐ పట్టా మాకు ముఖ్యం కాదు.. నైపుణ్యం కలిగినవారే అవసరం.
- ఇది.. పరిశ్రమల యాజమాన్యాల మాట

నైపుణ్యం పెంచుకో ఉపాధి పట్టుకో!

- ఐటీఐ, డిప్లామా అభ్యర్థులకు మెరుగైన అవకాశాలు
- దేశంలో ఎక్కడైనా అప్రెంటిస్‌షిప్ చేసుకోవచ్చు
- ఇందుకోసం ఎన్‌సీవీటీ ఎంఐఎస్ పోర్టల్ ఏర్పాటు

న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులు పూర్తిచేసుకున్న వారిలో పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాలు ఉండడం లేదు. దీంతో పూర్తిచేసిన ఆ చదువులు వారి ఉపాధికి భరోసా ఇవ్వలేకపోతున్నాయి. ఇక నుంచి అలాంటి ఇబ్బందులకు కేంద్ర ప్రభుత్వం చెక్ పెడుతోంది. మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా సాంకేతిక, వృత్తి విద్యా కోర్సుల్లో ఉత్తీర్ణులైన యువతకు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునే చక్కటి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ప్రతి విద్యార్థి అప్రెటింటిస్‌షిప్ కల్పించే లక్ష్యంతో ప్రవేశ పెట్టిన కార్యక్రమం. ఐటీఐ, డిప్లామా పూర్తిచేసిన వారికి నైపుణ్యంతోపాటు ఉపాధి కల్పించబోతోంది. ఈ విధానం సాంకేతిక, వృత్తి విద్యా కోర్సులు చేసే విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. నెల్లూరు జిల్లాలో మొత్తం 11 ప్రభుత్వ ఐటీఐలు, 17 ప్రైవేటు ఐటీఐలున్నాయి. ప్రతి ఏడాది ప్రభుత్వ ఐటీఐలల్లో అన్ని ట్రేడులు కలిపి 1000 సీట్లు, ప్రైవేటు ఐటీఐలల్లో 2000 సీట్లను భర్తీ చేస్తారు. విద్యా సంవత్సరం ముగిసిన తరువాత కోర్సులు పూర్తిచేసినవారు సుమారు 2వేల మంది బయటకు వస్తుంటారు. వీరందరూ అప్రెంటిస్‌షిప్ చేయాలంటే కష్టతరమే. జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో కొన్ని మాత్రమే అప్రెంటిస్‌షిప్‌ను అందిస్తున్నాయి. శ్రీహరికోట రాకెట్ కేంద్రం, అపాచీ, శ్రీసిటీ, ఏపీ జెన్‌కో, కృష్ణపట్నం పోర్టు, గమేశా వంటి పరిశ్రమలే అప్రెంటిస్‌షిప్‌కు ఆహ్వానిస్తున్నాయి. మిగతా పరిశ్రమలు అస్సలు పట్టించుకోవడంలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ పరిశ్రమలోనైనా 60 మంది పనిచేస్తుంటే ఆయా పరిశ్రమలు ప్రతి ఏడాది 10 మందికి అప్రెంటిస్‌షిప్‌కు అవకాశం కల్పించాల్సిన అవసరం ఉంది. అయితే జిల్లాలోని 70 శాతం చిన్న, పెద్ద తరహా పరిశ్రమల్లో ఆ పరిస్థితి లేదు. దాంతో టెక్నికల్ కోర్సులు చేసే విద్యార్థుల్లో నైపుణ్యాలు కొరవడుతున్నాయన్న అభిప్రాయం నిపుణుల్లో ఉంది. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక ఇదే పరిస్థితి దేశవ్యాప్తంగా ఉందని గుర్తించారు. దీనిపై ఓ అధ్యయన కమిటీని కూడా వేసి సర్వే చేయించారు. టెక్నికల్ విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగు పడేందుకు ఎక్కడ అవకాశం ఉన్నా అక్కడికెళ్లి వారు తమ అప్రెంటిస్‌ను పూర్తిచేసేందుకు జాతీయ స్థాయిలో మినిస్ట్రీ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో 'ఎన్‌సీవీటీ ఎంఐఎస్' అనే పోర్టల్ ద్వారా అప్రెంటిస్‌షిప్‌కు అవకాశం కల్పించారు. విద్యార్థుల్లో నైపుణ్యం బాగుంటే ఆయా పరిశ్రమలు, సంస్థలే వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి అత్యధిక జీత, భత్యాలు కూడా అందించేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని అంటున్నారు.





జిల్లా ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాల

దేశంలో ఎక్కడి నుంచైనా..

గడిచిన ఏడాది వరకు ఐటీఐ పూర్తిచేసిన వారికి సొంత జిల్లాలోని కొన్ని పరిశ్రమలు అవి కూడా ప్రత్యేక అంశాలను పరిగణలోకి తీసుకుని అప్రెంటిస్‌షిప్‌కు అవకాశం కల్పించేవి. దీంతో అతి తక్కువ మంది అవకాశం లభించేంది. నూతనంగా వచ్చిన విధానంలో భాగంగా దేశ వ్యాప్తంగా ఏ ప్రాంతంలోని విద్యార్థి అయినా, ఎక్కడైనా తన ట్రేడ్‌కు సంబంధించిన పరిశ్రమలో నైపుణ్యం పెంచుకోవచ్చు. అప్రెంటిస్‌షిప్‌కు ఒక్కో విద్యార్థికి నెలకు రూ. 1500 చొప్పున కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది. మరి కొంత పరిశ్రమల ద్వారా అందించబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక్కో విద్యార్థికి రూ. 1000లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రెండు నెలలక్రితం ప్రకటించారు.

నమోదు ఇలా.. : జాతీయ స్థాయిలో మినిస్ట్రీ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆధ్వర్యంలో 'ఎన్‌సీవీటీ ఎంఐఎస్' అనే పోర్టల్ ద్వారా అప్రెంటిస్‌షిప్‌కు యువతకు అవకాశం కల్పిస్తోంది. గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో ఎన్‌సీవీటీ ఎంఐఎస్ అని టైపు చేస్తే ఆ వెబ్‌సైట్ ప్రత్యక్షమవుతుంది. విద్యార్థి సులభంగా వివరాలు నమోదు చేసుకునేలా దానిని రూపకల్పన చేశారు. ఈ పోర్టల్‌లో దేశ వ్యాప్తంగా ఉన్న భారీ, మధ్య తరగతి, చిన్న తరహా పరిశ్రమల వివరాలను పొందుపరిచారు. వాటిలో అప్రెంటిస్‌షిప్ ఎక్కడ చేయాలనుకుంటే ఆ ఆప్షన్‌ను నమోదు చేసుకుంటే ఆయా పరిశ్రమలు తమకు అవసరమైనంత మందిని శిక్షణకు ఆహ్వానిస్తారు.

ఇదొక మంచి అవకాశం



– షేక్. రజియా, జిల్లా ఐటీఐ కళాశాలల కన్వీనర్

ఇప్పటి వరకు ఐటీఐ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యకు ఫుల్‌స్టాఫ్ పడ్డట్లే అయ్యింది. ఏ సంస్థలోనైనా అప్రెంటిస్‌షిప్ చేసిన వారికే అధిక ప్రాధాన్యం ఇస్తారు. కోర్సు పూర్తిచేసిన విద్యార్థి దేశంలో ఎక్కడైనా అప్రెంటిస్‌షిప్ చేసే అవకాశం ప్రభుత్వం కల్పించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైంది. దీని ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రతి విద్యార్థి సాంకేతిక విద్యను అభ్యసించడమే కాకుండా ..నైపుణ్యాలను పెంచుకోవాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు.



పిల్లలకు ప్రస్తుతం బోధన ఇలా..

అంగన్ వాడీలకు కొత్తరూపు..!

- స్థానిక సంస్థల సాయంతో ప్రగతి బాట
- సాయానికి ముందుకొస్తున్న దాతలు
- చిన్నారులను ఆకర్షించేలా తరగతి గదులు



అంగన్ వాడీ మోడల్ ప్రీ స్కూల్

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య, జడ్పీ)

ఎప్పుడు కూలుతాయో తెలియని శిథిల భవనాలు.. ఇరుకు గదులు.. చాలీచాలని వరండాలు.. ఇలా అంగన్‌వాడీ కేంద్రాలు అధ్వానపుస్థితిలో చిన్నారులకు విద్యాబోధన అందిస్తూవస్తున్నాయి. వీటిలో మార్పు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. స్థానిక సంస్థల నిధులను వీటికోసం ఖర్చు చేయడంతోపాటు దాతల సహాయం తీసుకొని అభివృద్ధి బాటలో నడిపించాలని ముఖ్యమంత్రి లభిలషించారు. సీఎం ఆలోచనలకు తగ్గట్టుగా అంగన్‌వాడీ కేంద్రాల స్వరూపమే మారిపోతోంది. కార్పొరేట్ స్థాయిలో ఆ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు.

తొలుత పురపాలక సంఘాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త రూపు తేవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆయా కేంద్రలకు కొత్త కొత్త సామగ్రి సమకూరుస్తున్నారు. వాటిని అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దుతున్నారు. పురపాలక సంఘ నిధులతో పలు చోట్ల సదుపాయాలను కల్పించారు. స్వచ్ఛంద సంస్థలు, దాతల సాయం తీసుకుంటున్నారు. నెల్లూరు నగరంలో నేస్తం ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి తమవంతు సాయంగా మూలాపేట, ముత్యాలపాళెం, వెంగళరావునగర్ తదితర పాఠశాలల్లో వసతులు కల్పించి అక్కడ ఉన్న భవనాలను చిన్నారులకు అత్యంత ప్రీతికరమైన బొమ్మలతో, పెయింటింగ్స్‌తో ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. చికు చికు రైలు వస్తుంది.. దూరం దూరం జరగండి.. అంటూ మైమరిపించే రైలు బండి.. పిల్లల్ని ఆడించే మిక్కీ మౌస్.. తాము తరగతి గదిలో ఉన్నామా లేదా ఆకాశ నక్షత్రాల ఒడిలో ఉన్నామా అనేవిధంగా తరగతి గదులను సిద్ధం చేస్తున్నారు. ఎంతో ఆకర్షణీయంగా.. అందాలొలికే బొమ్మలు చిత్రిస్తున్నారు.

ప్రీస్కూల్ బోధన ప్రారంభం

జిల్లాలో 3774 అంగన్‌వాడీ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 94 పాఠశాలలను ప్రీస్కూళ్లుగా మార్పుచేశారు. వాటిలో బోధన సైతం ప్రారంభించారు. 3 ఏళ్ల వయసున్న చిన్నారులను నర్సరీ, 4 ఏళ్ల చిన్నారులను ఎల్‌కేజీ, 3 ఏళ్ల చిన్నారులను యూకేజీల్లో చేరుస్తూ తరగతులుగా విభజించారు. ఆంగ్లమాధ్యమం కూడా బోధిస్తున్నారు. దీనిపై ఆయా కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ అందించారు. ప్రీస్కూల్ విధానం ప్రవేశపెట్టడంతో పిల్లల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని ఐసీడీఎస్, పురపాలక సంఘ అధికారులు చెబుతున్నారు.

సకల సదుపాయాలు : పురపాలక సంఘాల నిధులతో వాటి పరిధిలోని కేంద్రాలకు సకల సదుపాయాలు కల్పిస్తున్నారు. కేంద్రాల్లో చిన్నారులకు కూర్చునేందుకు కుర్చీలు టేబుళ్లు, ఎల్‌ఈడీ టీవీలు, ఏకరూప దుస్తులు, ఆట పరికరాలు సమకూర్చుతున్నారు. భవనాలకు రంగులు వేసి వాటిపై ఆకర్షణీయమైన టామ్ అండ్ జెర్రీ, మిక్కీమౌస్, తదితర బొమ్మలు చిన్నారులను ఆకట్టుకునేలా చిత్రిస్తున్నారు. నగరంలోని రామలింగాపురం సమీపంలోని ముత్యాలపాళెంలో ఉన్న అంగన్ వాడీ కేంద్రాన్ని అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దారు. కార్పొరేట్ పాఠశాల మాదిరిగా దీన్ని నేస్తం ఫౌండేషన్ సభ్యులు తయారుచేశారు. ఇలా జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను దాతలు, స్వచ్ఛంద సంస్థల సాయంతో పూర్తిగా రూపు మార్చనున్నారు.



గోడలపై వివిధ బొమ్మల ఆకృతులు.. రైలు ఆకృతిలో ముత్యాలపాళెంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, తీర్చిదిద్దిన నేస్తం ఫౌండేషన్ సేవా సంస్థ

హాయ్! బుజ్జీ!!

ఎదుటివారిని చూసి ప్రేమ పూర్వకంగా నవ్వగలిగితే అదే మనం వారికిచ్చే అందమైన బహుమతి

– మదర్ థెరెసా

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Produce = ఉత్పత్తిచేయు
- మధుకరం = తుమ్మెద


సరదా పదాలు

ఆధారాలతో తెలుగు పదాలు రాయండి

1. Summer	వే ☐☐	5. Pay	వే ☐☐
2. Flute	వే ☐☐	6. God	వే ☐☐
3. Speed	వే ☐☐	7. Function	వే ☐☐
4. Heat	వే ☐☐	8. Dawn	వే ☐☐

- డీ దయామతి, హన్మకొండ

దారేది?



చుట్టూ జంతువులు... మధ్యలో మనం!



హాయ్ నేస్తాలూ! బాగున్నారా? నేనీమధ్య ఓ జూ కాని జూకెళ్లొచ్చా. ఊపిరి బిగబట్టుకుని కాలం గడిపొచ్చా. తలుచుకుంటేనే ఈ పర్యటన ఎంతో వింతగా.. గమ్మత్తుగా.. అనిపిస్తోంది. ఆ భలే భలే విశేషాలన్నీ మీతో పంచుకోకుంటే ఎలా? అందుకే ఇలా వచ్చేశా.



చిన్నూ కబుర్లు



చుట్టూ పులులు తిరుగుతుంటే మధ్యలో కూర్చుని భోజనం చేశా. సింహం దగ్గరగా వస్తుంటే కాలు మీద కాలేసుకుని ఐస్‌క్రీంలు తింటూ ఆనందించేశా. జంతువులన్నీ భయంకరంగా అరుస్తుంటే రాత్రివేళ మెత్తని పక్కపై పడుకుని ఓ కునుకేసేశా. 'కోతల రాయుడు కోతలు కోస్తున్నాడు. అన్నీ అబద్ధాలే' అనుకుంటున్నారా? అదేం కాదు. ఇదంతా నిజంగా నిజమే.

* మామూలుగా మనం ఎప్పుడైనా జూకి వెళ్లామనుకోండి. జంతువులన్నీ బోనుల్లో ఉంటాయి. మనం బయట స్వేచ్ఛగా తిరుగుతూ వాటిని చూస్తుంటాం. అంతేకదూ!

* మరి నేనెళ్లిన చోటు మాత్రం దీనికి పూర్తిగా భిన్నం. యూకేలోని కెంట్ దగ్గరుందిది.

* ఓ అద్దాల ఇంట్లో తలుపులేసుకుని నేనుంటే ఆ బయట అంతా పులులు, బోలెడు అడవి జంతువులూ తిరుగుతున్నాయి. లోపల నుంచి దగ్గరగా వాటిని చూస్తూ నేను ఆనందించేసానన్నమాట. ఒక్కసారైతే నేనున్న అద్దం దగ్గరకి పెద్ద పులి వచ్చేసింది. అప్పుడు చాలా భయమేసి పక్క గదిలో ఉన్న అమ్మ దగ్గరికి పరిగెట్టేశా.

* అసలు ఈ చోటు ఏంటంటే..? ఇదో సఫారీ. మొత్తం 600 ఎకరాల్లో చిక్కగా చెట్లుంటాయి. వాటిలో రకరకాల జంతువులు స్వేచ్ఛగా తిరుగుతుంటాయి.

* మామూలుగా సఫారీల్లో వీటిని చూసేందుకు మనల్ని జీపుల్లాంటివాటిపై ఎక్కించుకుని తిప్పి తీసుకొస్తారంతే. ఇక్కడ అదొక్కటే కాకుండా అద్దాలతో ఉన్న ఓ చక్కని ఇల్లుంది. దాంట్లో రెండు పడకగదులు, వంటిల్లు, హాలూ ఉన్నాయి. ఎవరైనా అద్దెకు తీసుకుని కొన్ని రోజులక్కడ బస చేయొచ్చు. నాలా వింత అనుభవాల్ని ఆస్వాదించొచ్చు. కావాలంటే మీరూ ఓసారి వెళ్లిరండి మరి. బైబై.

నవ్వుల జల్లులు!

టీచర్: రాముా! ఎన్ని సార్లు పిలుస్తున్నా పలకవేంటి?

రాము: మీరే కదా టీచర్ అనవసరమైన విషయాలు పట్టించుకోవద్దన్నారు!

టీచర్: 30 + 30 ఎంత అవుతుంది?

రఘు: ఆరు టీచర్...

టీచర్: కాస్త బుర్ర పెట్టి చెప్పు!

రఘు: నా జవాబు సరైనదే టీచర్. 0కి విలువ లేదని మీరే కదా చెప్పారు!

- బరాటం రామారావు, నిజామాబాద్


చిలిపి ప్రశ్న

నీళ్లు ఎందుకు తాగుతాం?

- జీ రమేష్, పెనుబర్తి

ఏది భిన్నం?


a


b


c

పరివర్తన

కథ

'నాన్నా! రేపు మా తరగతిలోని పిల్లలంతా పరీక్ష ఫీజు చెల్లించాలని హెడ్మాస్టారు చెప్పారు.' ఇంట్లోకి అడుగు పెడుతూనే అన్నాడు రఘు.

అప్పుడే కూలి పని ముగించుకుని ఇంటికి వచ్చిన కేశవులు కొడుకు మాటలు విని 'అలాగా! ఫీజు ఎంతేమిటి?' అని అడిగాడు.

రెండు వందలని మెల్లగా చెప్పాడు రఘు.

'అవునా! రెండు వందలా? ఈ సారి బాగా పెంచేశారే! సర్లే. రేపు బడికి వెళ్లేప్పుడు ఇస్తాలే' అంటూ పెరట్లోకి నడిచాడు కేశవులు.

మరుసటి రోజు ఉదయం రఘు బడికి వెళ్లేందుకు తయారవుతుండగా కేశవులు అతని వద్దకి వచ్చి 'ఇదిగోరా రెండు వందలు. జాగ్రత్త మరి. వెళ్లగానే టీచరుకి ఇవ్వు'. అంటూ జేబులో డబ్బులు పెట్టాడు. 'సరే నాన్నా!' అంటూ బయటకు నడిచాడు రఘు. రఘు కాస్తంత దూరం నడవగానే అతని స్నేహితుడు అమర్ ఎదురయ్యాడు.


'ఏరా మీ నాన్న ఫీజు డబ్బులిచ్చారా?' ఆత్రుతగా అడిగాడు అమర్.

'ఇచ్చార్రా. మరి మీ నాన్నా?' అమర్ కళ్లలోకి సూటిగా చూస్తూ అడిగాడు రఘు.

'నేను ఫీజు రెండు వందల యాభై రూపాయలని చెబితే మారు మాట్లాడకుండా ఇచ్చేశార్రా మానాన్న' గొప్పగా చెప్పాడు అమర్.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే వాళ్లు చెల్లించవలసిన ఫీజు వంద రూపాయలే. తమ తల్లిదండ్రుల నుంచి ఎక్కువ డబ్బు తీసుకుని, వాటితో సినిమాకి వెళ్లాలని పథకం వేసుకున్నారు రఘు, అమర్. ఇద్దరిదీ ఒకే తరగతి. ఒకే బెంచీలో కూర్చుంటారు. కలసి తిరుగుతుంటారు. తల్లిదండ్రుల్ని నమ్మించి భలేగా డబ్బులు తీసుకున్నామని ఇద్దరూ మురిసిపోయారు. చెరో వంద వారి తరగతి ఉపాధ్యాయుడికి ఫీజు చెల్లించారు.

మరునాడు ఆదివారం కావడంతో ఇద్దరూ ఆడుకోవడానికి వెళుతున్నామని చెప్పి టౌనుకు బయలుదేరారు. సినిమా చూసి, ఆ తర్వాత మిఠాయి దుకాణానికి వెళ్లి తమకు ఇష్టమైన తినుబండారాలెన్నో కొనుక్కుని తిన్నారు. ఆనందంగా గడిపారు. చీకటి పడే వేళకు ఇంటికి చేరుకున్నారు. రఘు ఆట నుంచి ఇంటికి వస్తున్నట్లుగా నమ్మించేందుకు ఒక క్రికెట్ బ్యాటు చేతిలో పట్టుకుని



మెల్లగా ఇంట్లోకి అడుగు పెట్టాడు. అదే సమయంలో పక్క గదిలో తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్న మాటలు విని ఆగిపోయాడు. కిటికీలోంచి లోపలికి చూశాడు. మంచం మీద కేశవులు జ్వరంతో వణికిపోతూ ఉన్నాడు. అతని భార్య సపర్యలు చేస్తూ 'వచ్చిన కూలి డబ్బులన్నీ పిల్లాడి ఫీజు కోసం ఇచ్చేశావు. మందులు తెద్దామంటే ఇంట్లో రూపాయి కూడా లేదు' అంది. అందుకు కేశవులు 'సమయానికి ఫీజు కట్టకపోతే రఘును పరీక్షలకు అనుమతించరు. నాకు మామూలు జ్వరమేగా వచ్చింది. రేపటికి తగ్గిపోతుందిలే' అన్నాడు మూలుగుతూ.


'అలా అంటే ఎలా? నేను పక్కింటి వాళ్ల దగ్గరకెళ్లి ఓ యాభై రూపాయలు అడిగి మందులు కొని తెస్తాను' అంటూ లేవబోయిన ప్రమీల చేయి పట్టుకుని ఆపి 'నా మాట విను రేపు చూద్దాంలే. ఇప్పుడు అప్పు చేయడం ఎందుకు?' అన్నాడు కేశవులు.

అదంతా చూస్తున్న రఘుకు బాధగా అనిపించింది. తన విలాసాల కోసం ఖర్చు చేసిన ఆ వంద రూపాయలు ఎంత విలువైనవో తెలిసి వచ్చింది. అదీగాక రోజు వారీ కూలికి వెళ్లి డబ్బు సంపాదించే తన తండ్రి శ్రమ విలువను అర్థం చేసుకోలేకపోయానని బాధపడ్డాడు. తన ఫీజు కోసం ఉన్న డబ్బులన్నీ ఇచ్చిన తండ్రి మంచితనాన్ని తలుచుకోగానే దుఃఖం తన్నుకు వచ్చింది. గదిలోకి పరుగున వెళ్లి తండ్రిని అమాంతం కౌగిలించుకున్నాడు. వెక్కివెక్కి ఏడుస్తూ జరిగిన సంగతంతా చెప్పాడు. తన తప్పును క్షమించమని విలపించాడు. వాస్తవాన్ని చెప్పినందుకు రఘును తల్లిదండ్రులు కోపగించుకోలేదు. పైగా 'చూడు రఘూ! నువ్వే మా సర్వస్వం. నీ కోసం, నీ చదువు కోసం ఏమైనా చేస్తాం. నువ్వు మాలా కూలి బతుకు బతక కూడదన్నదే మా కోరిక. జరిగింది మరిచిపో. చేసిన తప్పు తెలుసుకున్నావు కదా. అదే చాలు. ఇక మీదట నీకేం కావాలన్నా సంకోచం లేకుండా మమ్మల్ని అడుగు. మేం తెచ్చిపెడతాం. మళ్లీ ఇలాంటి పొరపాటు చేయకు' అంటూ అక్కున చేర్చుకున్నారు. ఆ ఘటన రఘులో గొప్ప మార్పు తెచ్చింది. ఎప్పుడూ మంచి ప్రవర్తనతో మెలుగుతూ, తన మిత్రుడిలోనూ అలాంటి పరివర్తన తీసుకొచ్చాడు.

- పెండెం జగదీశ్వర్

జవాబులు: **ఏది భిన్నం:** a **చిలిపిప్రశ్న:** తినలేం కాబట్టి! **సరదా పదాలు:** 1.వేసవి 2.వేణువు 3.వేగము 4.వేడిమి 5.వేతనం 6.వేలుపు 7.వేడుక 8. వేకువ

గుదిబండ!



జిల్లాలోని నెల్లూరు నగరపాలక సంస్థ, గూడూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, కావలి, ఆత్మకూరు పురపాలక సంఘాలు, నాయుడుపేట నగర పంచాయతీల్లో ఆస్తిపన్ను వసూళ్లకు అక్కడి సిబ్బంది సర్వం ఒడ్డుతున్నారు. సీడీఎంఏ కార్యాలయం నుంచి ప్రతి నెలా ఓ లక్ష్యం నిర్దేశించి తదనుగుణంగా ఆస్తిపన్ను వసూలు చేయాలని దిశా నిర్దేశం పురపాలక సంఘాలకు చేస్తుంటారు. దీంతోపాటు 50 శాతం కన్న ఆస్తిపన్ను మాత్రమే వసూలు చేసిన కమిషనర్లకు సీడీఎంఏ కార్యాలయం వారు నోటీసులు సైతం జారీ చేస్తుంటారు. తమ లక్ష్యాన్ని ఛేదించేందుకు పురపాలక అధికారులు కిందిస్థాయి సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారు. దీంతో వీరు గృహ యజమానుల నుంచి ముక్కుపిండి ఆస్తిపన్ను వసూలు చేస్తుంటారు. అదే ప్రభుత్వ రంగ సంస్థల నుంచి మాత్రం పైసా కూడా వసూలు చేయకుండా ఏళ్ల తరబడి కాలం వెళ్లబుచ్చుతున్నారు. వారికి నామమాత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకొంటున్నారు. దీంతోపాటు వారు ఆస్తిపన్ను కట్టకున్నా ప్రశ్నించరు. అదే పేదవాడు రూ.300 ఆస్తిపన్ను చెల్లించలేదని నోటీసులతో నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసి సొమ్ము వసూలు చేస్తుంటారు. పురపాలక సంఘాల్లో ముఖ్యంగా పెద్దలకు ఓ విధానం , పేదలకు మరో దారి లెక్కన ఆస్తిపన్ను వసూళ్లు జరుగుతున్నాయి. ఇదే కోవలో ప్రభుత్వ శాఖల కార్యాలయాలు సైతం ఉన్నాయి. వీరికి డబ్బుకు కొరత ఉండదు. ఆస్తిపన్ను మాత్రం చెల్లించేందుకు ముందుకు రారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఆస్తి పన్ను పురపాలక సంఘాలకు సక్రమంగా జమ కావడం లేదు. రైల్వేలు, పోస్టాఫీసులు, విద్యుత్తు శాఖ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీసు,, సాంఘిక సంక్షేమం తదితర శాఖల నుంచి పన్ను వసూళ్లు సక్రమంగా ఉండటం లేదు.

జిల్లాలోని పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థ , నాయుడుపేట నగర పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వివిధ కార్యాలయాల నుంచి రూ.కోట్లు ఆస్తిపన్ను బకాయిలు వసూలు కావల్సి ఉంది. ఏటా ఆయా సిబ్బంది వెళ్లి నోటీసులు జారీ చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు మిన్నకుండిపోతున్నారు. ప్రభుత్వ ఆస్తిపన్ను బకాయిలు పేరుకుపోవడంతో సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు కూడా పైసలు లేక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు రూ.15 కోట్ల వరకు ప్రభుత్వ శాఖల నుంచి ఆస్తిపన్ను వసూలు కావల్సి ఉంది.

వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో జీప్లస్ 2 వరకే అనుమతులు ఇస్తారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తున్నారు. తహాశీల్దారు కార్యాలయం ఎదుట జీప్లస్ 2 వరకు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. తీరా నిర్మాణాలు చేపట్టే సమయంలో జీప్లస్ 3గా నిర్మాణాలు చేపట్టారు. వాస్తవానికి ఇక్కడ గృహాలు కోసం అనుమతులు తీసుకున్నారు. నిర్మాణాలు చేపట్టే సమయానికి దుకాణాలు నిర్మించారు.

వెంకటగిరి పట్టణంలో క్రాస్‌రోడ్డు నుంచి పట్టణ పరిధి వరకు వ్యాపార కేంద్రంగా ఉంది. నిబంధనలు ప్రకారం ఈ ప్రాంతమంతా నివాసాల జోన్‌గా పరిగణించాలి. 100 అడుగుల రోడ్డు ఉన్న ఈ ప్రాంతాన్ని వ్యాపార కేంద్రం జోన్‌గా పరిగణిస్తే మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు.

నాయుడుపేట లోతువానిగుంటలోని పోలీసు క్వార్టర్స్ 2014 నుంచి పన్ను చెల్లించడంలేదు. ఇక్కడి నివాసాల నుంచి రూ.4లక్షలు రావాల్సి ఉంది. ఇక తహసీల్దారు కార్యాలయం రూ.1లక్ష, ర.భ.అతిథి గృహం 2013 నుంచి చెల్లించడం లేదు.లోతువానిగుంటలోని తెలుగు గంగ కార్యాలయాలు, ఆర్‌డబ్ల్యూఎస్, ఎంఈవో, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు పన్ను చెల్లించడం లేదు.

సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో సతీశ్ ధవన్ స్మారక ఆసుపత్రి భవన సముదాయం ఉంది. దీని నుంచి పురపాలక సంఘానికి రూ.22 లక్షల వరకు ఆస్తిపన్ను వసూలు కావల్సి ఉంది. పులికాట్ నగర్‌లో ఉన్న అంతరిక్ష కేంద్రీయ పాఠశాల నుంచి కూడా రూ.6.99 లక్షల ఆస్తిపన్ను వసూలు కాలేదు.

గూడూరు పట్టణం బజారువీధి ప్రాంతంలో ఓ వ్యక్తి భవనాన్ని అందంగా రూపొందించారు. పురపాలక సంఘానికి పన్ను చెల్లింపు మాత్రం తూతూ మంత్రంగా చేశారు. 15 అంకణాలకు చెల్లించాల్సిన ఆస్తి పన్నులో అధికారులు చేతివాటం ప్రదర్శించి కేవలం ఏడు అంకణాల భవనానికి మాత్రమే మదింపు చేసి డిమాండ్ ఇచ్చారు. అధికారులకు కాసుల ఎర చూపి తక్కువ డిమాండ్‌తో పన్నును దర్జాగా చెల్లించారు. రూ.10వేలు కట్టాల్సి ఉండగా కేవలం రూ.5వేలతో సరిపెట్టారు.

రావాల్సిన బకాయి రూ.కోటి

సూళ్లూరుపేట : డిగ్రీ కళాశాల నుంచి రూ.7.48 లక్షలు, సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల రూ.17లక్షలు, రైల్వేశాఖ రూ.2.30 లక్షలు, టెలికాం రూ.2లక్షలు, పోస్టాఫీసు రూ.1.52 లక్షలు, మండల పరిషత్ రూ.1.10 లక్షలు, తహసీల్దార్ కార్యాలయం రూ.1.9లక్షలు, అబ్కారీ శాఖ రూ.1.12లక్షలు, పోలీసు స్టేషన్ రూ.88వేలు, ఆర్‌డబ్ల్యూఎస్ రూ.75 వేలు, ర.భశాఖ రూ.71వేలు చెల్లించాల్సి ఉంది. సూళ్లూరుపేట పురపాలక సంఘంలో మొత్తం మీద ప్రభుత్వ కార్యాలయాల నుంచి సుమారు రూ.కోటి వరకు ఆస్తిపన్ను జమ కావల్సి ఉంది.



సూళ్లూరుపేట : రూ.12లక్షల బకాయి తేలిన సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల

పన్ను వేయడంలో కిరికిరి

కావలి: పురపాలక సంఘం ఆస్తి పన్ను వేయడంలో బిల్‌కలెక్టర్లు కొందరు మాయచేస్తున్నారు. వాస్తవంగా పెద్ద మొత్తంలో బిల్లువేయాలని కానీ మీ నాయకుడు చెప్పారు కాబట్టి తగ్గిస్తున్నాం. మా సంగతేంటంటూ బేరం కుదుర్చుకుంటున్నారు. ఇంటికి వేస్తున్న టైల్స్, ఇంటీరియర్ డెకరేషన్, తదితరాలను బట్టి పన్ను నమోదు ఉంటుంది. ఆ ఇంటికి టైల్స్‌వేయనట్లే చూపిస్తూ పన్ను వేస్తున్నారు. సుమారు 10 మంది బడాబాబులు పెద్దమొత్తంలో పన్ను చెల్లించాల్సి ఉండగా వారిజోలికి వెళ్లడంలేదని తెలిసింది. విద్యా సంస్థల విషయంలో పన్నులు విధింపులో ఉదారంగా వ్యవహరిస్తున్నారు. ఒక విద్యా సంస్థ తాము సేవ చేస్తున్నామని పన్ను చెల్లించన అవసరంలేదని కోర్టుకు వెళ్లారు.

కొండలా పేరుకుపోతున్నాయి

నాయుడుపేట : నగర పంచాయతీలో ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సిన పన్ను బకాయిలు పేరుకుంటున్నాయి. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు అధికారులు ఇటీవల రూ.3.50లక్షలు చెల్లించారు. ఇక విద్యుత్తు కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మార్కెటింగు కమిటీ కార్యాలయం, స్పందన విపత్తుల కార్యాలయాలు క్రమం తప్పకుండా పన్ను చెల్లిస్తున్నారు. ఏళ్ల తరబడి రూ.15 లక్షలు బకాయిలు పేరుకుని ఉన్నాయి. నాయుడుపేట నగర పంచాయతీలో పన్ను వసూళ్లలో ప్రతినెలా లక్ష్యం అధిగమిస్తున్నా ప్రభుత్వ కార్యాలయాల నుంచి చెల్లింపులు జరగడం లేదు.

అధికారుల చేతివాటం

గూడూరు : పట్టణంలో చాలా చోట్ల భవన యజమానులు పైరవీలు చేస్తూ పన్ను చెలింపులో పురపాలక సంఘానికి ఎగనామం పెడుతున్నారు. ఏటా పురపాలక సంఘం పరిధిలో సుమారు 15వేల ఇళ్లకు సుమారు రూ.5కోట్ల ఆస్తి పన్ను మదింపు చేస్తారు. అధికారులు కాసుల కక్కుర్తితో ఉన్న భవనాన్ని కాగితాల్లో చిన్నదిగా రాసి కట్టాల్సిన పన్నులో సగం మాత్రమే చెల్లించే ఏర్పాట్లు చేస్తున్నారు. తాజాగా కంప్యూటరీకరణ చేయడం ద్వారా భూమి, భవనానికి సంబంధించిన దస్త్రాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తేనే ఆప్రాంతాన్ని బట్టి ఆస్తి పన్ను వేస్తున్నారు.

అనుమతులు నివాసాలకు ..నిర్మించేది వాణిజ్య సముదాయాలు

వెంకటగిరి : పట్టణంలో అనేక ప్రాంతాల్లో నివాసాల కోసం అనుమతులు తీసుకుంటున్నారు. తీరా నిర్మాణాలు చేపట్టే సమయంలో వాణిజ్య సముదాయాల నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో మున్సిపాలిటీకి రావాల్సిన రుసుముకు చిల్లు పడుతుంది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నివాసాల కోసం ఆన్‌లైన్ ద్వారా అనుమతి పొందుతున్నారు. తీరా అనుమతులకు వ్యతిరేకంగా వీరు దుకాణాలు నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు వెంకటగిరి పట్టణ పరిధిలో దాదాపు 20 భవనాలకు పైగా ఈ విధంగా నిర్మాణాలు చేపట్టారు. మున్సిపాలిటీ అధికారులు వీరందరికి నోటీసులు ఇవ్వడం జరిగింది.



నివాసాల కోసం అనుమతి, వాణిజ్య సముదాయంగా నిర్మాణం చేసిన భవనం

రజక ఫెడరేషన్‌కు రూ. 1000 కోట్ల బడ్జెట్ అవసరం

నెల్లూరు (సంక్షేమం) , న్యూస్‌టుడే: రజక ఫెడరేషన్‌కు రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించి, కార్పొరేషన్‌గా మార్చాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పాతపాటి అంజిబాబు పేర్కొన్నారు. నెల్లూరు పాత జడ్పీసమావేశ మందిరంలో ఆ సంఘ సమావేశం ఆదివారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 45 లక్షలమందికి పైగా రజకులు ఉన్నారని తెలిపారు. వీరికి ప్రభుత్వం మంజూరు చేసిన రజక ఫెడరేషన్ నిధులు అరకొరగానే ఉన్నట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో రూ.32కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఈ ఏడాది వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కేవలం రజక రుణాలను వృత్తి పరికరాలకే కాకుండా స్వయం ఉపాధి పథకాలకు మంజూరు చేయాలన్నారు. రజక అభ్యున్నతికి ప్రభుత్వం పాటు పడాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వడాల నాగరాజు, జిల్లా అధ్యక్షులు కూరపాటి రమణయ్య, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దుర్గంపాటి పద్మజ, చిత్తూరు జిల్లా అధ్యక్షులు బి.ఎన్. ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు పాతపాటి అంజిబాబు.. పాల్గొన్న రజక సభ్యులు

మద్యం అమ్మకాల్లో నిబంధనల ఉల్లంఘన : ఎక్సైజ్ కేసుల నమోదు

నెల్లూరు(ఎక్సైజు)న్యూస్‌టుడే: నిబంధనలు ఉల్లంఘించి మద్యం అమ్మకాలు చేస్తున్న షాపులపై ఆదివారం ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక దాడులు చేశారు. జిల్లా వ్యాప్తంగా బృందాలుగా విడిపోయి ఆయా దుకాణాలను తనిఖీ చేసి మొత్తం 15కేసులు నమోదు చేశారు. 'తెరచాటు మద్యం అమ్మకాలు' శీర్షికతో ఈనాడులో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చెన్నకేవశరావు నేతృత్వంలో నగరంలో దాడులు చేపట్టారు. బొల్లినేని వైద్యశాల సమీపంలో ఉన్న మద్యం దుకాణం తనిఖీచేసి నిబంధనలు ఉల్లంఘనపై కేసు నమోదు చేశారు. దీంతోపాటు నగరంలో స్క్వాడ్ పోలీసులు మరో నాలుగు మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేశారు. ప్రతి ఉల్లంఘనకు రేటు నిర్ణయించి అడ్డగోలు వసూలుకు పాల్పడుతున్న స్థానిక ఎక్సైజ్ పోలీసులు అక్రమాల గుట్టు ఉన్నతాధికారుల దాడులతో వెలుగుచూశాయి.

ఇక్క డ దుకాణం వద్దు..

నగరంలో ప్రధాన రహదారిపై ఏర్పాటుచేసిన జీఎస్ నెం.2 దుకాణం తొలగించాలని స్థానికులు నిరసన చేపట్టారు. ఆదివారం మధ్యహ్నం వరకు దుకాణంలోకి ఎవరిని అనుమతించకుండా మద్యం అమ్మకాలు జరగకుండా అడ్డుకున్నారు. అయితే ఎక్సైజ్ పోలీసులెవరూ ఆదరి దాపులకు రాలేదు. నాలుగోనగర పోలీసులు వచ్చి దుకాణం ముందు బైఠాయించిన వారిని పంపించివేశారు.



మద్యం అమ్మకాల దుకాణం ముందు నిరసన తెలుపుతున్న స్థానికులు

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిట్రగుంట రైల్వేస్టేషన్‌కు దక్షిణం 144 లెవెల్ క్రాసింగ్ గేటు సమీపంలో రైలు పట్టాలు దాటుతున్న చార్లెస్(55) అనే వ్యక్తి ఎగువమార్గంలో వెళ్లే రైలు ఢీకొనడంతో దుర్మరణం చెందాడు. ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. బోగోలు పంచాయతీ అరవపాళెం ప్రాంతానికి చెందిన చార్లెస్ కూలి పని వివరాలు తెలుసుకునేందుకు రైలు గేటుకు తూర్పు వైపు నుంచి ఇంటికి వస్తుండగా ఈ ఘటన జరిగిందని స్థానికులు తెలిపారు. కావలి జీఆర్పీ ఎస్సై భాస్కర్ రావు సూచనల మేరకు హెడ్‌కానిస్టేబుల్ రమేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కావలి ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. హెడ్‌కానిస్టేబుల్ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలి పనులు చేసి కుటుంబానికి అండగా ఉన్న యజమాని ఆకస్మికంగా మృతి చెందడంతో ఆ కుటుంబం కుప్పకూలింది. ఆదివారం సాయంత్రం అంత్యక్రియలు కూడా జరిగాయి.



మృతుడు చార్లెస్

వీఆర్‌ఏ అరెస్టు : 12 రోజుల రిమాండు

వరికుంటపాడు, న్యూస్‌టుడే : సర్పంచి భర్తపై కత్తితో దాడి చేసిన కేసులో ఓ వీఆర్‌ఏను అరెస్టు చేసి ఉదయగిరి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుచగా 12 రోజులు రిమాండు విధించినట్లు ఎస్సై కొమ్మనబోయిన ముత్యాలరావు తెలిపారు. వరికుంటపాడు పోలీసు స్టేషన్‌లో ఆదివారం ఆయన మాట్లాడుతూ వరికుంటపాడు మండలం వేంపాడు పంచాయతీ సర్పంచి గవదకట్ల ఆదిలక్ష్మమ్మ భర్త గవదకట్ల మల్లికార్జునపై భోగ్యంవారిపల్లె వైన్‌షాపు వద్ద భోగ్యంవారిపల్లెకు చెందిన భోగ్యం ప్రసాదు (దుత్తలూరు మండలం తిమ్మాపురం వీఆర్‌ఏ) శనివారం కత్తితో దాడి చేశారన్నారు. ఆ సమయంలో ఆయనకు హెల్మెట్ ఉండటంతో తప్పించుకున్నాడన్నారు. అయినను వదలకుండా దాడి చేసేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనేఉన్న కొంతమంది అడ్డుకొన్నారన్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి ఆదివారం అరెస్టు చేసి ఉదయగిరి మేజిస్ట్రేట్ ఎం.శ్రీధర్ ఎదుట హాజరు పరచడంతో నిందితుడు భోగ్యం ప్రసాదుకు 12 రోజులు రిమాండు విధించారన్నారు. నిందితుడు గ్రామంలో రెండు వర్గాలను తయారు చేసి కక్షలకు కారణమవుతుండడంతో అతనిపై గతంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు కూడ నమోదై ఉన్నాయన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం పోలాల అమావాస్యరోజు ఏం చేయాలి? ఇంట్లో పూజించే విగ్రహాల ఎత్తు ఎంత ఉండాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆమె (శ్రీకాంత్, ఊహ).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'పుదీనా వాంగీబాత్', మీచేతివంట 'మునగాకు జీడిపప్పువేపుడు', 'పాలకూరపచ్చడి', జస్ట్ ఎమినిట్ 'ఉప్మాబోండా' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్

01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్

01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 హంగామా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 ఈ-జంక్షన్

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ. 6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: బందీ (కృష్ణంరాజు విజయశాంతి), 10-00: మార్నింగ్ షో: గృహప్రవేశం (ఎల్. వి. ప్రసాద్, భానుమతి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: సందడే సందడి (జగపతిబాబు, శ్రీకాంత్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఇందు (ప్రభుదేవా, రోజా), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దక్కయ్య (హరనాధ్, కృష్ణకుమారి), 10-00: సెకండ్‌షో: అసెంబ్లీ గూండా (దేవరాజ్, అరుంధతినాగ్).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ సాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ & చీజ్ స్టఫ్డ్ క్రిప్స్ & తెలగపిండి రవ్వ పులిహోర, ఉ.9:30: వావ్ ఏమి రుచి – అఖిడీ టుకో అష్యక్ & బోహేమనియన్ డ్రెస్సింగ్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – జీలు & చిలకడదుంప గులాబ్ జామ్, ఉ.11.00: గోరు ముద్దలు – ఆఫ్రికాట్ చికెన్ బ్రౌన్ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – ఫ్రూటీ ఓట్స్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - పెసరట్టు ఉప్మా & అల్లం పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - సార్సో బాత్ ఇర్షాన్ మచ్ (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఓట్స్ మసాల పూరీ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ఫీ ఆనియన్ ఎగ్ ఫ్రైడ్ రైస్, మ.12.45, సా.6.15: సూప్స్ & స్టార్టర్స్ - డ్రమ్ స్టిక్ లీఫ్ & హార్స్ గ్రామ్ సూప్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి – గ్రిల్డ్ ప్రాన్స్ విత్ యుజు సాస్ (జపాన్ క్యూసైన్), మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఆ కాకరకాయ పుల్ల బెల్లం పెట్టిన కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ఛాక్లెట్ కప్ కేక్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – బీన్స్ ఉసిలి, మ.2.30, సా.6.00: చోటా షెఫ్ – సాబూదాన చుడ్వా, మ.2.45, రా.10.45: జిల్ – నట్టీ క్యారెట్ స్మూతీ & సిట్రస్ మింట్ ఫిజ్, మ.3.00: ఛాయ్ బిస్కెట్ – కాల్ జోన్స్ & ఛాక్లెట్ ఆల్మండ్ కాఫీ, మ.3.15: సూప్స్ & స్టార్టర్స్ - ఎగ్ డ్రాప్ సూప్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ భోగేశ్వర స్వామి ఆలయం, పామిడి, అనంతపురం జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కందూరు మహబూబ్‌నగర్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 21-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్రనామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 పంచభూత లింగాలు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 క్షేత్ర దర్శిని, 05-00 లైవ్ ఎస్. డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 ధర్మసోపానాలు - శ్రీ చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవిసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీ శివ సహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: కృష్ణ, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: రాక్షసుడు.

మా: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: బన్ని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్‌బాస్, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **రాజాబాబు, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: రైడ్, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: కితకితలు.

HBO: ఉదయం: 06-00 ఆల్మోస్ట్ హీరోస్, 07-21 10,000 బీసీ, 09-20 ద గాడ్‌ఫాదర్, **మధ్యాహ్నం:** 12-29 ద హ్యాంగోవర్ పార్ట్-2, 2-15 ట్యాక్సీ 4, **సాయంత్రం:** 04-15 ద డార్క్ నైట్ రైజెస్, **రాత్రి:** 07-16 ఫైనల్ డెస్టినేషన్ 5, 9-00 టీనేజ్ మ్యూటెంట్ నింజ టర్టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-03 పారానార్మల్ ఆక్టివిటి 4.

రైతేరాజు

యాంత్రీకరణ తోనే గిట్టుబాటు సాగు

పనులకు వినియోగించే పశుసంపద తరిగిపోవడం, కూలీల కొరత ఏర్పడటంతో వ్యవసాయం పెనుభారంగా మారింది. ఈ పరిస్థితుల్లో వ్యవసాయాన్ని యంత్రాలతో చేయక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. యంత్రాలు రైతుల శ్రమను, సాగు ఖర్చును 30 నుంచి 60 శాతం వరకు తగ్గించే అవకాశాలున్నాయి. కనుక వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలంటే యాంత్రీకరణ అవసరమని చిత్తూరు రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు భాస్కరయ్య అన్నారు.

యంత్ర పరికరాలు: నేల దున్నటానికి కల్టివేటరు, రోటోవేటరు, విత్తనం వేయడానికి సీడ్‌డ్రిల్లర్, ప్లాంటర్, అంతరకృషి కోసం పవర్‌వీడర్, సస్యరక్షణ కోసం చిన్న స్ప్రేయర్లు, పవర్‌స్ప్రేయర్, పంట కోత యంత్రాలు, మల్టీ క్రాప్ క్రషర్, వరికోత యంత్రం తదితర అధునాతన యంత్రాలతో పాటు నీటి సరఫరా కోసం స్ప్రింక్లర్లు, జల ఫిరంగులు, బిందు సేద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పరికరాలన్నింటిని ట్రాక్టర్లకు అనుసంధానం చేసుకుని ఉపయోగించుకోవచ్చు. వ్యవసాయ శాఖ యాంత్రీకరణ పథకం కింద పెద్ద ఎత్తున రాయితీపై యాంత్రీకరణ ఉపకరణాలను అందచేస్తున్నది. వ్యవసాయాధికారులను సంప్రదించి రాయితీ ధరలకు రైతులు కొనుగోలు చేసుకోవచ్చు. రాయితీపై జల ఫిరంగులు, స్ప్రింక్లర్లు, బిందు సేద్యం పరికరాలను ఆయా మండలాల్లోని సూక్ష్మ నీటిపారుదల పథకం ఏరియా అధికారులు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే నిబంధనల ప్రకారం పంపిణీ చేస్తారు. సాగులో యాంత్రీకరణ పద్ధతులను అవలంభిస్తే వ్యవసాయ రంగం లాభాల బాట పట్టే అవకాశం ఉంది. ఇందుకు అవసరమైన ఆచరణాత్మక ప్రణాళికలు రైతులకు ఎంతో అవసరం.



యంత్రంతో వరి నాటుతున్న రైతు

–న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

సజ్జ పంటలో సస్యరక్షణ

జొన్న తర్వాత రైతులు అధికంగా పండించే పంట సజ్జ. ఇందులో మంచి పోషకాలు ఉంటాయి. ప్రస్తుతం పంటల సాగు మొదలై నెలన్నరకు పైగా అవుతుందని, సస్యరక్షణ చర్యలు చేపట్టకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని, మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

పచ్చకంకి లేదా వెర్రికంకి తెగులు: తెగులు సోకిన మొక్క కాండంపై పూర్తిగా లేదా అసంపూర్తిగా ఆకులుగా మారిన పుష్పగుచ్ఛం ఏర్పడుతుంది. తెగులు లక్షణాలు మొదట లేత మొక్కలపై, 3-4 ఆకులు వేసే దశలో కనిపిస్తాయి. తెగులు సోకిన మొక్కలు పసుపురంగు లోకి మారుతాయి. గాలిలో తేమ అధికంగా ఉంటే ఆకుల అడుగుభాగంలో తెల్లని బూజు పెరుగుదల కనిపిస్తుంది. తెగులు తీవ్రదశలో మొక్కలు గిడసబారి 30 రోజులు లోపు చనిపోతాయి. తెగులు సోకిన మొక్కలో కంకులు పూర్తిగా లేదా పాక్షికంగా ఆకుపచ్చని ఆకులుగా మారిపోతాయి. దీని నివారణకు కిలో విత్తనానికి 6 గ్రా. ఆప్రాన్ ఎస్.డి 35 మందుతో విత్తనశుద్ధి చేసుకోవాలి. తెగులు సోకిన మొక్కలను ఏరి కాల్చివేయాలి. విత్తిన 21 రోజులకు తెగులు సోకే అవకాశం ఉంటుంది. తెగులు సోకిన మొక్కలు 5 శాతం మించి ఉంటే రిడోమిల్ (25డబ్లూపీ) లీటరు నీటికి 1 గ్రా. వంతున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

తేనెబంక తెగులు: తెగులు సోకిన కంకి నుంచి గులాబి లేదా ఎర్రరంగుగా ఉన్న తేనె వంటి చిక్కటి ద్రవం బొట్లు బొట్లుగా కారుతుంది. ఈ ద్రవంతో శిలీంధ్ర బీజాలు ఏర్పడతాయి. మొక్కలు పుష్పించే దశలో మబ్బుతో కూడిన ఆకాశం, వర్షపు తుంపరలు, వాతావరణం చల్లగా ఉండటంతో ఈ తెగులు వ్యాప్తికి దోహదం చేస్తుంది. దీని నివారణకు విత్తనాలను లీటరు నీటికి 20 గ్రా. ఉప్పు కలిపిన నీటి ద్రావణంలో శుద్ధి చేసి, ఆరనిచ్చి కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ మందు కలిపి విత్తన శుద్ధి చేయాలి. పైరు పూతదశలో మాంకోజబ్ 2.5 గ్రా. లేదా కార్బండిజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారీ చేయాలి.

✦ తేలిక నేలల్లో చెదల నివారణకు ఎకరాకు 8 కిలోల 2 శాతం మిథైల్‌పెరాథియాన్ పొడిని దుక్కిలో వేసి కలియదున్నాలి. లేత మొక్క దశలో మిడతల నుంచి పంటను కాపాడటానికి 5 శాతం కార్బరిల్ పొడి లేదా 2 శాతం మిథైల్‌పెరాథియాన్ పొడిని ఎకరాకు 8-10 కిలోలు చొప్పున చల్లాలి.



వెర్రికంకి తెగులు సోకిన మొక్క

–న్యూస్‌టుడే, హాలహర్వి.

ఆరుబయటే భోజనం.. వసతులు మృగ్యం

శిథిల భవనాలతో బిక్కుబిక్కు



రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా సాంకేతిక విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన కళాశాలలు అవి. 60 ఏళ్ల కిందట పాలిటెక్నిక్, సిరామిక్ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అప్పట్లో ఆ కోర్సుల్లో చేరాలంటే డిమాండ్ బాగా ఉండేది. రాష్ట్ర నలు మూల నుంచి విద్యార్థినీ విద్యార్థులు చదువు కోసం వచ్చినవారు అధికంగా ఉన్నారు. కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వసతి గృహాలను కళాశాలకు అనుబంధంగా ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ వసతులు ఆమడదూరంలో ఉన్నాయి. శిథిలమైన భవనాలు, మరుగుదొడ్లులేక, విద్యుత్తు సౌకర్యం అంతంతమాత్రంగా ఉంటోంది. భవనాలు ఎప్పుడు కూలుతాయోనన్న భయంతో అల్లాడుతున్నారు. ప్రత్యేకంగా వంట గదులులేకపోవడంతో ఆరుబయటే భోజనలు చేస్తున్న దుస్థితి ఇక్కడ కళ్లకుకట్టినట్లుగా కనిపిస్తుంది. ఇతర మౌలిక సౌకర్యాలు లేక విద్యార్థులు అష్టకష్టాలు మధ్య చదువును సాగిస్తున్నారు. ఈ దుస్థితి గూడూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల, సిరామిక్ కళాశాల విద్యార్థులు అనుభవిస్తున్నారు.

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

గూడూరు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల 50 ఏళ్ల కిందట మైనింగ్, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ తదితర కోర్సులతో ప్రారంభించారు. అప్పట్లో విద్యార్థుల సంఖ్య 100 మంది. ఈ కళాశాలకు అనుబంధంగా పాలిటెక్నిక్ ప్రాంగణంలోనే విద్యార్థులకు సౌకర్యవంతంతగా ఉండేలా అన్నీ వసతులతో వసతిగృహాన్ని నిర్మించారు. ఆ వసతి గృహంలో వేలాది మంది విద్యార్థులు చదువులను పూర్తి చేశారు. ప్రస్తుతం అనేక రంగాలలో ఉన్నతస్థాయిలో కూడా ఉన్నారు. అయితే కాలక్రమేణా ఈ వసతి గృహంలో వసతులు లేక గత 10 ఏళ్లుగా విద్యార్థులు పడుతున్న బాధలు అన్నిఇన్నీకావు. శిథిలావస్థకు చేరిన గదుల్లో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చే విష సర్పాల నుంచి తమనుతాము రక్షించుకోలేక అల్లాడుతున్నారు. మరుగుదొడ్లు లేక తీవ్ర అగచాట్లకు గురవుతున్నారు. భోజనశాల, తాగునీటి సమస్య, విద్యుత్తు సౌకర్యం తదితర సమస్యలతో విద్యార్థులు సహజీవనం చేస్తున్నారు. చదువు కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు విధిలేని పరిస్థితుల్లో వసతిగృహాల్లో దయనీయ పరిస్థితుల్లో ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. విరిగిపోయిన మంచాలు, గదులు వర్షాకాలంలో ఉరవడం, భవనం పెచ్చులు ఊడి పడుతుండడంతో భయాందోళన చెందుతున్నారు. అనేక ఏళ్లుగా వసతి గృహానికి భవనం మంజూరు చేయాలని లేక మరమ్మతు అయినా చేయాలని అధికారులకు విద్యార్థులు చేస్తున్న విన్నపాలు బుట్టదాఖలు అవుతున్నాయి. ప్రస్తుతం వసతిగృహంలో సుమారు వంద మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. ఇకనైనా సాంకేతిక విద్య అధికారులు స్పందించి వసతిగృహం మంజూరుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



పాలిటెక్నిక్ వసతి గృహంలో మరుగుదొడ్ల దుస్థితి

కోర్సు భళా.. వసతులు వెలవెల

గూడూరు పట్టణంలోని సిరామిక్ కళాశాలను సుమారు 60 ఏళ్ల కిందట ఏర్పాటైంది. కోర్సుకు బాగా డిమాండ్ ఉంది. వసతులు మాత్రం దారుణంగా ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న ఏకైక కళాశాల ఇది. ఈ కళాశాలకు అనుబంధంగా ప్రాంగణంలోనే గతంలో వసతి గృహాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేశారు. కాలక్రమేణా భవనం శిథిలావస్థకు చేరడంతో భవనంలోని గదులన్నీ వర్షానికి ఉరవడంతో పాటు పెచ్చులు ఊడి పడుతుండడంతో విద్యార్థులు ఎప్పుడు, ఏ ప్రమాదం జరుగుతుందో అని ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారు. బయట అద్దె గదుల్లో ఉండలేక, వసతిగృహంలో వసతులు లేక చదువు కోసం దూరప్రాంతాల నుంచి వచ్చిన వారు విధిలేని పరిస్థితుల్లో అసౌకర్యాల మధ్యే ఉంటున్నారు. మరుగుదొడ్లు లేక సమీపం ప్రాంతంలోకి విద్యార్థులు వెళ్లి కాలకృత్యాలు తీర్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. భవనం పూర్తిగా దెబ్బతినడం, వసతులు లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంది. అనేక సంవత్సరాలుగా విద్యార్థులు వసతి గృహంలోని సమస్యలపై ఏకరవు పెట్టారు. గత యేడాది ఓ పూర్వ విద్యార్థి ఔదార్యంతో తాగునీటి సమస్య తీర్చారు. కొన్ని గదులను మరమ్మతు చేయించారు. మొత్తం మీద సిరామిక్ కళాశాలలో వాతావరణం అన్ని విధాల బాగున్నా వసతిగృహంలో వసతులు లేక విద్యార్థులు మౌనంగా ఉంటూనే చదువును పూర్తి చేసుకొంటున్నారు.



సిరామిక్ కళాశాలలో ప్రమాదకరంగా కూలే స్థితిలో ఉన్న వసతిగృహం

వర్షాలు వస్తే అంతా ఉరుపే : పవన్, విద్యార్థి



వర్షాకాలం వచ్చిందంటే గదులంతా ఉరుపే. దీంతో పుస్తకాలు తడవడంతో పాటు, నిద్రించడం కూడా కష్టంగా ఉంది. సమీపంలోని గదుల్లోకి వెళ్లి నిద్రిస్తున్నాం. శిథిలమైన భవనాల మధ్య భయం, భయంగా ఉండాల్సిన పరిస్థితి. ఇదే విషయంపై అనేక సార్లు అధికారులకు కూడా విన్నవించాం. అయినా ప్రయోజనం లేదు.

మరుగుదొడ్లు లేవు : దినేష్, విద్యార్థి



వసతిగృహంలో మరుగుదొడ్ల మరమ్మతులకు గురికావడంతో శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో స్నానం చేయాలన్న ఆరుబయటే చేయాల్సిన దుస్థితి. మరుగుదొడ్ల కోసం సమీప ప్రాంతంలోకి వెళ్లి కాలకృత్యాలను తీర్చుకొంటున్నాం. రాత్రి వేళ్లలో బయట వెళ్లాలంటే అవస్థలు పడుతున్నాం. భోజనాలు సైతం చెట్ల కిందే చేయాల్సిన పరిస్థితి. కారణం దెబ్బతిన్న భోజనశాల సరిగా లేకపోవడమే.

భవనం కూలుతుండడంతో భయంగా ఉంది

ప్రవీణ్, విద్యార్థి



పురాతన భవనం కావడంతో పెచ్చులూడి పడడంతో ఏ సమయంలో ఏ ప్రమాదం సంభవిస్తుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాం. వసతిగృహంలో మౌలిక వసతులు లేక అవస్థలు తప్పడం లేదు. దూరప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులం. వసతులు లేకపోయిన చదువుకోసం సమస్యలు మధ్యే ఉండాల్సిన పరిస్థితి ఉంది. అధికారులు స్పందిస్తే విద్యార్థుల సమస్యలు దూరమౌతాయి.

నూతన భవనాలకు ప్రతిపాదనలు పెట్టాం

విజయకుమార్, ప్రిన్సిపల్, పాలిటెక్నిక్ కళాశాల, గూడూరు

గూడూరులోని పాలిటెక్నిక్, సిరామిక్ కళాశాల అనుబంధంగా ఉన్న విద్యార్థుల వసతిగృహాలు శిథిలావస్థకు చేరాయి. నూతన భవనాల ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు నివేదించాం. వసతిగృహాల్లో మౌలిక వసతులు సరిగాలేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్న మాట వాస్తవమే.



పాలిటెక్నిక్ కళాశాల వసతిగృహం చుట్టూ ఇలా..

ఉన్నత చదువులే లక్ష్యంగా ముందుకుసాగాలి

సాయికృష్ణ యాచేంద్ర

సాంస్కృతికం, న్యూస్‌టుడే: దాతలు అందించిన ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువుల్లో విద్యార్థులు రాణించాలని వెంకటగిరి రాజవంశీయులు, మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణయాచేంద్ర పేర్కొన్నారు. జిల్లా వెలమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్‌కాలనీలోని చాగణం భాస్కరరావు వెలమ సంఘం భవనంలో ఆదివారం రాత్రి వెలమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ చదువులతో పాటు భవిష్యత్తులో సమాజాభ్యున్నతిలోనూ భాగస్వాములు కావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. వెలమ సంఘ జిల్లా అధ్యక్షుడు పెనుబల్లి సీతారామయ్యనాయుడు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతిభావంతులైన 70 మంది విద్యార్థులకు రూ. 5 లక్షలు ఉపకారవేతంగా అందించామన్నారు. చాగణం గౌరీశంకర్, ఇతర దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఉపకారవేతనాన్ని అందుకున్న విద్యార్థులందరూ భవిష్యత్తులో వెలమ సంఘం చేపట్టే కార్యక్రమాలకు చేయూత అందించాలన్నారు. వెలమ సంఘ నేతలు పెనుబల్లి హనుమంతరావు నాయుడు, పురిణి శ్రీనివాసులునాయుడు, డాక్టర్ వాసిలి వేణుగోపాల్, వెలమ సంఘ కార్యదర్శి పెళ్లూరు రామయ్యనాయుడు, ఉపాధ్యక్షులు పార్లపల్లి వెంకట సుధాకరరావు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ పంచేటి ప్రసాదరావు, కోశాధికారి జలదంకి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి గిద్దలూరు బాబా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తీవ్ర జ్వరంతో మహిళ మృతి

పాలూరు(సైదాపురం), న్యూస్‌టుడే : మండలంలోని పాలూరు గ్రామానికి చెందిన నారాయణమ్మ(59) అనే మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వారం రోజుల నుంచి జ్వరంతో బాధపడ్తున్న ఆమెను చికిత్స నిమిత్తం సైదాపురం తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. జ్వర తీవ్రత తగ్గకపోవడంతో నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా అక్కడ మృతి చెందినట్లు వారు తెలిపారు. తమ కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడంతో ఇంకా పలువురికి జ్వరాలు ఉన్నట్లు వారు తెలిపారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రజల ప్రాణాలు పోక ముందే ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు.

జిల్లాలో శాంతి భద్రతలను కాపాడండి



హాజరైన జిల్లా పోలీసు అధికారులు..



మాట్లాడుతున్న డీఐజీ కేవీవీ గోపాల్ రావు

సమీక్షలో డీఐజీ కేవీవీ గోపాలరావు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: నేరం చేయాలంటేనే నేరస్తులు భయపడాలని గుంటూరు రేంజి డీఐజీ కేవీవీ గోపాలరావు అన్నారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడాలన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన స్థానిక ఉమేష్ చంద్ర సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీశారు. నేరస్తులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వారి కదలికలపై దృష్టి పెట్టాలన్నారు. అనుమానితులపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. సమాచారాన్ని సేకరించి అధికారులకు చేరవేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రామకృష్ణ, అదనపు ఎస్పీ, డీఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ చర్యలు అభినందనీయం

జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంపై జిల్లా ఎస్పీ చేపడుతున్న చర్యలు అభినందనీయమని డీఐజీ కేవీవీ గోపాలరావు పేర్కొన్నారు. బెట్టింగులతో జీవితాలు నాశనమవుతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎస్పీ తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయమన్నారు. అనంతరం పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. పోలీసులకు పలు సూచనలు, సలహాలు చేశారు.

ప్రతిభ

TENTH English

PREPOSITIONS

It goes without saying that language is the dress of thought. As such, we express our feelings and thoughts through words. The words we use in a sentence need to be precise, accurate and forceful. So to say, prepositions are such forceful, nay powerful words which govern the entire sentence. Therefore, a thorough practice of using correct prepositions is needed for the learner.

Nithin is fond *of* eating..

A Preposition is a word such as in, on, at or beside that is used before a noun or a noun phrase or a pronoun to show a link with another word or phrase.

★ Study the prepositions under lined in the following sentences:

1. Vaccination protects us from many diseases.
2. A man is known by the company the keeps.
3. Foundation of a house lies below the ground level.
4. Srinidhi has no appetite for sweets.

The words from, by, below and for are prepositions.

Kinds Of Prepositions

Prepositions have different functions: to indicate time, place, movement, direction, means, manner, purpose, source, concession, etc.

Examples: 1. The train arrived on time. (Time)
2. I met Sahithi at the theatre. (Place)
3. Shirisha went to the market for fruits. (Purpose)
4. Rishita drove along the main road in a hurry. (Direction)

A. Simple Prepositions: in ★ on ★ at ★ to ★ for ★ from ★ of ★ off out ★ by ★ till ★ with ★ through, etc.

Study the following sentences and observe the prepositions used in each sentence and note the function of the prepositions given in the brackets.

1. Vaishnavi waited for the doctor till he returned. (Time)
2. Naveen left Boath for Dubai. (Place)
3. Inspite of the hurdles, Kavya succeeded in her efforts. (Concession)

B. Compound Prepositions

about ★ above ★ across ★ along ★ amidst ★ among ★ around ★ before ★ behind ★ below ★ beneath ★ beside ★ between ★ beyond ★ inside ★ out side ★ within ★ with out

Examples: 1. A narrow path ran in between the two houses.
2. The moon moves around the Earth.
3. Inside the box was a diamond studded watch.
4. I cannot allow the work to continue beyond the end of December.

Exercise - 1

✪ *Fill in the blanks with suitable Simple Prepositions.*

1. Nithin is fond .... eating sweets.
2. English is quite different .... Telugu.
3. Malavika fell ... her bicycle and broke her leg.
4. Ashwini drove her car .... the side gate.
5. I'll return your book .... a week.

Exercise - 2

✪ *Fill in the blanks with suitable Compound prepositions.*

1. Apple and banana are .... the most popular fruits.
2. Moiz usually sits .... Saikumar in the class.
3. There is something special .... our Headmaster.
4. A new bridge is being built .... the river.
5. She looks nice .... make-up.

C. Compound Prepositional Phrases

Compound Prepositional Phrases consist of two or more words, such as due to, because of, together with, etc,

Examples:

1. The rowdy was arrested according to IPC 420.
2. I cannot see the film because a tall man is sitting infront of me.
3. Vijayendra Prasad goes to school along with Vamsi Krishna daily.
4. Ring the alarm bell in case of emergency.

✪ *Study the following compound Prepositional Phrases and note the meanings given to each of them*

Comp.Prep.Phrases	Meanings
along with	together with
on account of	because of
by means of	through the agency of
apart from	separate from
ahead of	earlier than something/ somebody
in front of	located before
in place of	as a substitute for
inspite of	disregarding the difficulty
in case of	in the event of
by way of	via
due to	on account of
for the sake of	for the good of
in addition to	added to
in accordance with	in agreement with

Examples: The thief entered the house by means of a broken window.

2. Shruthi attends special classes on Sundays in addition to regular practice.
3. We postponed our trip to Ramoji Film City due to bad weather.
4. Inspite of being rich, my neighbour is not happy.

Exercise - 3

✪ *Fill in each blank with the correct Compound Prepositional Phrases from those given under each sentence.*

1. .... his injury, Umesh will play in Sunday's match.
   a) Due to b) For the sake of c) In spite of
2. He sent me some flowers .... an apology.
   a) by way of b) in case of c) apart from
3. Is there parking space .... the hotel?
   a) ahead of b) in front of c) along with
4. She lost her way when she went into the jungle .... firewood.
   a) for the sake of b) in addition to c) in search of

Answers

Ex-1: 1) of 2) from 3) off 4) through 5) in
Ex-2: 1) among 2) beside 3) about 4) across 5) without
Ex-3: 1-c 2-a 3-b 4-c.



రచయిత
డి.నారాయణ,
విషయ నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజిక్స్

గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?

1. ఒక వాహనం తన ప్రయాణ దూరంలోని మూడు సమ దూరాలను వరుసగా 80, 60, 30 కి.మీ. / గంట వేగంతో ప్రయాణిస్తే దాని సగటు వేగం ఎంత? (కి.మీ./గంటల్లో)
1) 60 2) 50 3) 48 4) 24

2. ఖగోళశాస్త్రంలో 'పార్‌సెక్' దేనికి ప్రమాణం?
1) దూరం 2) కాలం 3) వేగం 4) పౌనఃపున్యం

3. ట్రాన్స్‌ఫార్మర్ మార్చలేని AC విద్యుత్‌కి సంబంధించిన అంశం?
1) వోల్టేజీ 2) కరెంట్ 3) పౌనఃపున్యం 4) పైవన్నీ

4. భూస్థావర (జియోస్టేషనరీ) ఉపగ్రహం భూమి కేంద్రం నుంచి సుమారు ఎంత ఎత్తులో ఉంటుంది?
1) 36000 కి.మీ. 2) 6,400 కి.మీ.
3) 21,000 కి.మీ. 4) 42,400 కి.మీ.

5. రేడియో రిసీవర్లలో ఉపయోగించే వలయం ఏది?
1) శుద్ధ నిరోధ వలయం 2) LC - ట్యాంక్ వలయం
3) శుద్ధ ప్రేరక వలయం
4) శుద్ధ కెపాసిటర్ వలయం

6. టెఫ్లాన్ పూత పూసిన లోహ పరికరాలను ఉపయోగించి అధిక వోల్టేజీ విద్యుత్ ప్రసారాలను నిలిపివేయకుండానే వాటిని తీసుకుని వెళ్లే తీగలను ముట్టుకుంటారు. ఎందుకంటే టెఫ్లాన్ ఒక...
1) విద్యుత్ బంధకం 2) అర్ధ వాహకం
3) విద్యుత్ వాహకం 4) అతివాహకం

7. గాలిలో ధ్వని వేగం దేనిపై ఆధారపడదు?
1) పీడనం 2) ఆర్ద్రత
3) గాలి (పవన) వేగం 4) ఉష్ణోగ్రత

8. **ప్రతిపాదన (A):** పాలీవినైల్ క్లోరైడ్‌తో తయారైన రెయిన్ కోట్లను వర్షం నీరు తడపదు.
కారణం (R): పాలీవినైల్ క్లోరైడ్, నీటి మధ్య స్పర్శ కోణం 90° కంటే ఎక్కువ.
1) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ.
2) A, R రెండూ సరైనవి. A కి R సరైన వివరణ కాదు.
3) A, R రెండూ సరైనవి కావు.
4) A సరైంది. కానీ, R సరైంది కాదు.

9. శక్తి నిత్యత్వ నియమానికి ప్రతిరూపం -
1) లెంజ్ నియమం
2) ఉష్ణగతిక శాస్త్ర మొదటి నియమం
3) కిర్కాఫ్ రెండో నియమం 4) పైవన్నీ

10. శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు ఘనపరిమాణం శూన్యం అవుతుంది.
2) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను చేరిన వాయువు పీడనం శూన్యం అవుతుంది.
3) శూన్య కెల్విన్ ఉష్ణోగ్రతను పొందడం అసాధ్యం.
4) పైవన్నీ సరైనవే

11. కేంద్రక బలాలు....
1) ఆకర్షణ బలాలు 2) స్వల్ప అవధి బలాలు
3) అత్యంత బలమైన బలాలు 4) పైవన్నీ

12. రాకెట్ ఏ సూత్రం ఆధారంగా పని చేస్తుంది?
1) ద్రవ్యరాశి నిత్యత్వ నియమం
2) శక్తి నిత్యత్వ నియమం
3) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం 4) పైవన్నీ

13. ఉష్ణశక్తిని విద్యుత్‌శక్తిగా మార్చేది ఏది?
1) థర్మోకపుల్ 2) ఎలక్ట్రిక్ హీటర్
3) ఎలక్ట్రిక్ బల్బు 4) ఫొటో సెల్

14. స్వేచ్ఛగా కిందపడే వస్తువు...
1) మొత్తం యాంత్రిక శక్తి స్థిరం
2) స్థితిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
3) గతిజ శక్తి క్రమంగా పెరుగుతుంది
4) 1, 3



రచయిత
డి. అనంత రామకృష్ణ
విషయ నిపుణులు

15. ఎత్తయిన ప్రదేశం (విమానం) నుంచి చూస్తే ఇంద్రధనస్సు ఏ ఆకారంలో కనిపిస్తుంది?
1) అర్ధ వృత్తం 2) వృత్తం
3) పరావలయం 4) ఏదీకాదు

16. 40°C వద్ద ఉన్న 500 మి.లీ. నీటిని అంతే పరిమాణంలో, 70°C వద్ద ఉన్న నీటికి కలిపితే ఫలిత ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) 110° C 2) 55°C 3) 40°C 4) 65°C

17. ఒక వ్యక్తికి సరైన దృష్టి కోసం డాక్టర్ +2D కటకం వాడమని సలహా ఇచ్చారు. అది ఏ రకమైన కటకం? దాని నాభ్యాంతరం ఎంత?
1) కుంభాకార, 100 సెం.మీ.
2) పుటాకార, 10 సెం.మీ.
3) కుంభాకార, 50 సెం.మీ.
4) పుటాకార, 50 సెం.మీ.

18. కాంతి విరళ యానకం నుంచి సాంద్రతర యానకంలోకి ప్రసరిస్తే, దాని తరంగదైర్ఘ్యం (λ), పౌనఃపున్యం (υ) విలువలు ఏ విధంగా ఉంటాయి?
1) λ, υ రెండూ పెరుగుతాయి
2) λ పెరుగుతుంది, υ స్థిరం
3) λ తగ్గుతుంది, υ స్థిరం
4) λ, υ రెండూ తగ్గుతాయి

19. వస్తువు గతిజ శక్తి వేటిపై ఆధారపడుతుంది?
1) ద్రవ్యరాశి, ఎత్తు 2) వేగం, కాలం
3) ఎత్తు, త్వరణం 4) ద్రవ్యరాశి, వేగం

20. సమ వేగంతో వెళ్లే వస్తువు ....
1) చలన దిశ స్థిరం, వడి అస్థిరం
2) వడి స్థిరం, చలన దిశ అస్థిరం
3) వడి, చలన దిశ రెండూ అస్థిరం
4) వడి, చలన దిశ రెండూ స్థిరం

21. మానవుడి గుండె సగటున నిమిషానికి 75 సార్లు కొట్టుకుంటుంది. అయితే దాని స్పందన పౌనఃపున్యం ఎంత? (హెర్ట్జ్‌లలో)
1) 1.25 2) 3.25 3) 4.25 4) 2.25

22. R నిరోధం ఉన్న n నిరోధాలను సమాంతరంగా కలిపితే, ఫలిత నిరోధం...
1) nR 2) n^2 R 3) $\frac{R}{n^2}$ 4) $\frac{R}{n}$

23. వర్షాకాలంలో రోడ్లపై నూనె పొరలు రంగుల్లో కనిపించడానికి కారణం?
1) ధ్రువణం 2) వ్యతికరణం
3) పరిక్షేపణం 4) విక్షేపణం

24. పౌనఃపున్య మాడ్యులేషన్‌లో (FM) వాహక తరంగం పౌనఃపున్యం దేనికి అనుగుణంగా మారుతుంది?
1) సంకేత తరంగ తక్షణ పౌనఃపున్యం
2) సంకేత తరంగ తక్షణ దశ
3) సంకేత తరంగ తక్షణ కంపన పరిమితి
4) సంకేత తరంగ తక్షణ వేగం

25. నక్షత్రం నుంచి వెలువడే కాంతి క్రమంగా ఎరుపు రంగుకి మారితే, అది దేన్ని సూచిస్తుంది?
1) నక్షత్రం భూమి వైపు రావడాన్ని
2) నక్షత్రం విరామ స్థితిలో ఉండటాన్ని
3) నక్షత్రం భూమికి దూరంగా వెళ్లడాన్ని
4) నక్షత్రం ఉష్ణోగ్రత క్రమంగా తగ్గడాన్ని

జవాబులు

1-3	5-2	9-4	13-1	17-3	21-1	25-3
2-1	6-1	10-4	14-4	18-3	22-4	
3-3	7-1	11-4	15-2	19-4	23-2	
4-4	8-1	12-3	16-2	20-4	24-1	

కరెంట్ అఫైర్స్



క్రీడలు టెస్ట్ సిరీస్ నెగ్గిన భారత్ ఆగస్టు 14

శ్రీలంకలో శ్రీలంకతో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 3-0 తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా శిఖర్ ధావన్ నిలిచాడు.

ప్రతిభ

జీవించదగిన అత్యుత్తమ నగరం ఏది..?

జాతీయం

ఆగస్టు 13: కీలక బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బాధ్యతలు చేపట్టిన మూడు వారాల్లో ఆరు కీలక బిల్లులపై సంతకాలు చేశారు. ఆయన ఆమోదం లభించడంతో ఇకపై అవి చట్టాలుగా రూపుదాల్చనున్నాయి.

★ బ్రిటిష్ కాలంనాటి రెండు చట్టాల స్థానంలో రూపొందించిన ది అడ్మిరాలిటీ (పరిధి, మారిటైమ్ క్లెయిమ్‌ల చెల్లింపు) బిల్లు; బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు (సవరణ) బిల్లు; జమ్మూ-కశ్మీర్‌కు వర్తించే గణాంకాల సేకరణ (సవరణ) బిల్లు; ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం) బిల్లు; నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (సవరణ) బిల్లు; ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ బిల్లులపై రామ్‌నాథ్ సంతకాలు చేశారు.

ఆగస్టు 14: భారతీయ భాషల్లో గూగుల్ వాయిస్ సెర్చ్

టెక్నాలజీ దిగ్గజ సంస్థ గూగుల్ తన వాయిస్ సెర్చ్ ఫీచర్‌కు కొత్తగా 8 భారతీయ భాషలను జోడించింది. ఇప్పటి వరకు హిందీ, ఇంగ్లిష్ భాషల్లోనే గూగుల్ వాయిస్ సెర్చ్ సౌలభ్యం అందుబాటులో ఉంది. ఇప్పుడు తెలుగు, బెంగాలీ, మలయాళం, తమిళం, గుజరాతీ, కన్నడ, మరాఠీ, ఉర్దూ భాషల్లోనూ దీన్ని అందించనున్నామని సంస్థ తెలిపింది.

★ గూగుల్ యాప్‌లో వాయిస్ సెట్టింగ్స్‌లో కావాల్సిన భాషను ఎంచుకోవాలని సూచించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 149 భాషలకు ఈ వెసులుబాటు ఉంది.

ఆగస్టు 15: 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశవ్యాప్తంగా 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి చేసిన ప్రసంగంలో ఆధార్ నుంచి అంతరిక్షం దాకా అన్ని అంశాలను స్పృశించారు.

★ 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకునే 2022 నాటికి ప్రతి పేద వ్యక్తికి పక్కా ఇల్లు నిర్మించేలా పని చేయాలని పిలుపునిచ్చారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ అమలు, నల్లధనంపై కొరడా సహా తన ప్రభుత్వం చేపట్టిన అనేక సంస్కరణలు, పథకాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్య సాధన కోసం 'భారత్ ఛోడో' అని నినదించినట్లు ఇప్పుడు 'భారత్ జోడో' నినాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

★ సమష్టి సంకల్ప శక్తి ద్వారా 2022 నాటికి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసే దిశగా నవభారతాన్ని ఆవిష్కరించాలని మోదీ పేర్కొన్నారు.

★ ప్రధాని హోదాలో మోదీ చేసిన నాలుగు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాల్లో ఇదే అత్యంత చిన్న ప్రసంగం (సుమారు 56 నిమిషాలు) కావడం విశేషం.

ఆగస్టు 16: రికార్డు స్థాయిలో ఆహారధాన్యాల ఉత్పత్తి

గత జూన్‌తో ముగిసిన 2016-17 పంట సంవత్సరంలో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో 27.56 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరిగినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అంచనా వేసిన దానికంటే 20.30 లక్షల టన్నులు అధిక దిగుబడి వచ్చినట్లు పేర్కొంది.

★ 2015-16 (జులై - జూన్)లో 25.17 కోట్ల టన్నుల దిగుబడి వచ్చింది. 2013-14 లో వచ్చిన 26.50 కోట్ల టన్నుల దిగుబడే ఇంతవరకు రికార్డు.

★ వరి దిగుబడులు 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు, గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, తృణధాన్యాలు 3.85 కోట్ల టన్నుల నుంచి 4.41 కోట్ల టన్నులకు, పప్పుధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగాయి.

★ కంది, మినపప్పుల దిగుబడులు చాలా బాగుండటం గమనార్హం. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది.



ఆగస్టు 17: అమెరికా నుంచి అపాచీ హెలికాప్టర్లు

సైన్యం కోసం అమెరికా నుంచి ఆరు అధునాతన అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు రక్షణ మంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన దిల్లీలో సమావేశమైన రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) ఆమోదం తెలిపింది. రూ.4,168 కోట్ల విలువైన ఈ ప్రతిపాదన దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. దీనికి తోడు అధునాతన గ్రిగోరివిచ్ శ్రేణి స్టెల్త్ యుద్ధనౌకలకు రూ.490 కోట్లతో రెండు జోర్యా గ్యాస్ టర్బైన్ ఇంజిన్ల కొనుగోలు చేయడానికి కూడా డీఏసీ ఆమోదం తెలిపింది

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 11:

సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్ ప్రసూన్ జోషి

సెన్సార్ బోర్డు నూతన ఛైర్మన్‌గా కవి, పద్మశ్రీ ప్రసూన్ జోషి నియమితులయ్యారు. వచ్చే మూడేళ్ల కాలానికి ప్రసూన్ ఈ పదవిలో కొనసాగుతారు. పహ్లజ్ నిహ్లానీ స్థానంలో ప్రసూన్ నియమితులయ్యారు. సెన్సార్ బోర్డు సభ్యులుగా విద్యాబాలన్, గౌతమి, జీవిత తదితరులు నియమితులయ్యారు.



✪ నాటి తరం పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి డబ్ల్యూహెచ్‌ఓ ఆయన్ను ఎంపిక చేసింది.

ఆగస్టు 14:

ఎంతోమంది పేదలకు ఉచిత వైద్య సేవలు అందించి, డాక్టర్ 'దీదీ'గా ప్రఖ్యాతిగాంచిన భక్తియాదవ్ (91) ఇండోర్‌లో మరణించారు. మధ్యప్రదేశ్ తొలి మహిళా వైద్యురాలిగా గుర్తింపు పొందిన భక్తియాదవ్ గైనకాలజిస్టుగా అందించిన సేవలకు కేంద్రం పద్మశ్రీతో సత్కరించింది.

అంతర్జాతీయం

ఆగస్టు 12: కెన్యా అధ్యక్షుడిగా మళ్లీ ఉహురు కెన్యట్టా



ఆఫ్రికా దేశమైన కెన్యా అధ్యక్షుడిగా ఉహురు కెన్యట్టా రెండోసారి ఎన్నికయ్యారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో 54.27 శాతం ఓట్లు దక్కించుకున్న కెన్యట్టా విజయం సాధించినట్లు కెన్యా ఎన్నికల సంఘం ప్రకటించింది.

★ ప్రతిపక్ష నేత రైలా ఒడింగా 44.74 శాతం ఓట్లు పొందారు. అయితే ఎన్నికలు సక్రమంగా జరగలేదని, రిగ్గింగ్, ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందని ఒడింగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ మద్దతుదారులు నిర్వహించిన ఆందోళనలు హింసాత్మకంగా మారి, 11 మంది మరణించారు.

ఆగస్టు 14: కలరా బారిన యెమన్

యెమన్‌లో కలరా విజృంభిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) వెల్లడించింది. 2017 ఏప్రిల్ నుంచి 5 లక్షలకుపైగా ప్రజలు దీని బారినపడగా 1975 మంది మృతి చెందినట్లు పేర్కొంది.

వార్తల్లో ప్రదేశాలు

ఆగస్టు 14:

హైదరాబాద్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల సదస్సు

ప్రపంచ పారిశ్రామికవేత్తల (వ్యవస్థాపకుల) వార్షిక శిఖరాగ్ర సదస్సును 2017 నవంబరు 28 నుంచి 30 వరకు మూడు రోజులపాటు హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె ఇవాంకా ట్రంప్ హాజరుకానున్నారు. అగ్ర రాజ్యమైన అమెరికా ఈ సదస్సును నిర్వహిస్తుండటం విశేషం.


ఆగస్టు 16: అత్యుత్తమ నగరంగా మెల్‌బోర్న్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ రూపొందించిన గ్లోబల్ లివబిలిటీ నివేదిక ప్రకారం ప్రపంచంలో జీవించదగిన అత్యుత్తమ నగరంగా ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్ ప్రథమస్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో వియన్నా (ఆస్ట్రియా), వాంకోవర్ (కెనడా) ఉన్నాయి.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్, తెలంగాణ

ఆగస్టు 17:

స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు



తెలుగు రాష్ట్రాల్లోని 35 ప్రభుత్వ పాఠశాలలు జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలకు ఎంపికయ్యాయి. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుంచి 172 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికకాగా వీటిలో 35 పాఠశాలలు తెలుగు రాష్ట్రాలకు చెందినవి కావడం విశేషం (ఏపీ నుంచి 21, తెలంగాణ నుంచి 14 ప్రభుత్వ పాఠశాలలు).

★ స్వచ్ఛ భారత్‌లో భాగంగా కేంద్రం ఈ పురస్కారాలను అందిస్తోంది. పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునేందుకు ఉన్న సౌకర్యం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని కేంద్రం వీటిని ప్రకటించింది.

★ తమిళనాడు నుంచి అత్యధికంగా 25 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపికయ్యాయి. అత్యుత్తమ ఆరోగ్య-పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్న ఒక్కో పాఠశాలకు రూ.50 వేల చొప్పున నగదు బహుమతి అందిస్తారు.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

ఆగస్టు 15: తిరుపతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిరుపతిలోని తారకరామ మైదానంలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టుల కోసం రూ.43 వేల కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల పింఛనును రూ. 7 వేల నుంచి రూ. 15 వేలకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రకటించారు.

పురుషోత్త పట్నం ఎత్తిపోతల ప్రారంభం

✪ గోదావరి నదిని ఏలేరుతో అనుసంధానించే పురుషోత్త పట్నం ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు.

ఆగస్టు 16: ఐయూఐహెచ్ శంకుస్థాపన

రాజధాని అమరావతిలో ప్రతిష్ఠాత్మక ఇండో-యూకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ (ఐయూఐహెచ్), అమరావతి మెడిసిటీ ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుపై ఐయూఐహెచ్ రూ.1600 కోట్లు వెచ్చించనుంది.

సిద్దిపేటకు ఐఎస్‌ఓ 9001-2015 ధ్రువపత్రం

✪ అభివృద్ధి, సంస్కరణలతో దూసుకెళ్తున్న సిద్దిపేట పురపాలిక మరో ఘనత సాధించింది. ఐఎస్‌ఓ 9001-2015 ధ్రువపత్రానికి ఎంపికై, రాష్ట్రంలో ఈ ఘనత సాధించిన తొలి పురపాలికగా నిలిచింది.

ఆగస్టు 16: తెలంగాణ పదాలతో నిఘంటువు

పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం తెలంగాణ ప్రజల భాష, యాస చిరకాలం ఉండేలా లక్ష పదాలతో నిఘంటువు తయారీకి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అరుదైన పదాలన్నింటినీ సేకరించి అక్షరబద్ధం చేయాలనేది ప్రణాళిక. పదాల అన్వేషణకు ఆమరేశం రాజేశ్వర్ శర్మ, కట్టా శేఖర్ రెడ్డి, రవ్వా శ్రీహరి, ఘంటా చక్రపాణి, డాక్టర్ నలిమెల భాస్కర్‌లతో కమిటీ ఏర్పాటు చేశారు.

'ఓడీఎఫ్'గా హైదరాబాద్

✪ హైదరాబాద్ మహా నగరాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా (ఓడీఎఫ్) ప్రకటిస్తూ జీహెచ్ఎంసీ ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తెలంగాణ ప్రభుత్వం 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఏడాది కొత్తగా 84,876 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు కేసీఆర్ చెప్పారు.

★ 1936 లో నిజాం కాలంలో భూసర్వే జరిగిందని, ఆ తర్వాత మళ్లీ తమ ప్రభుత్వమే సమగ్ర భూ సర్వేను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. బడ్జెట్‌లో సింహభాగాన్ని సంక్షేమానికే వెచ్చిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను పరిపుష్టం చేసేందుకు నడుం బిగించినట్లు చెప్పారు.

★ 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21.7 శాతం ఆదాయ వృద్ధి రేటుతో తెలంగాణ దేశంలోనే అగ్రభాగాన నిలిచిందని పేర్కొన్నారు.

అవార్డులు

ఆగస్టు 14:

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

కేంద్ర ప్రభుత్వం 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రాష్ట్రాల్లో ప్రతిభావంతమైన సేవలు అందించిన 990 మందికి అత్యున్నత పోలీసు పతకాలు ప్రకటించింది. వామపక్ష తీవ్రవాదులతో జరిగిన పోరులో ప్రాణాలర్పించిన ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవాను కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని ప్రకటించారు. కీర్తిచక్ర పురస్కారాన్ని ఆయిదుగురికి ప్రకటించారు. హవల్దార్ గిరిష్ గురుంగ్, మేజర్ డేవిడ్ మన్లం, కమాండెంట్ ప్రమోద్ కుమార్ మరణానంతరం కీర్తిచక్రకు ఎంపికయ్యారు. మిగిలిన ఇద్దరిలో మేజర్ ప్రీతం సింగ్ కున్వార్, చేతన్ కుమార్ చీతా ఉన్నారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

అవినీతి చిత్రం.. నాలుగో సింహం

మామూళ్లలో ఆరితేరిన పోలీసులు



కావలి, న్యూస్‌టుడే

పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ మరిచిపోయారు. వసూళ్లే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ప్రతి అవకాశాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. వీధిలోకి వస్తే చిరు వ్యాపారి ఎంతో కొంత ముట్టజెప్పాల్సిందే. వాహన చోదకుడిని ఆపితే ఏదో ఒక సాకు వారి జేబు ఖాళీ చేస్తారు. పగలైనా, రాత్రయినా వారి లోడు లారీ కనిపిస్తే అడిగినంత ఇచ్చుకోవాల్సిందే. లేకుంటే కేసులంటూ బెదిరిస్తారు. స్టేషన్ చుట్టూ

స్‌స్టేషన్‌కు వచ్చే ప్రజల పట్ల కానిస్టేబుళ్లు దురుసుగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఒక ద్విచక్రవాహనం పట్టణంలో అపహరణకు గురయింది. ఈ వాహనానికి సంబంధించిన పరికరాలను ఒక మెకానిక్ షెడ్డు వద్ద మారుస్తుండగా వాహనానికి సంబంధించిన వ్యక్తులే రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. బండిని కొట్టేసిన దొంగను కూడా పోలీసులకు అప్పజెప్పారు. ఏమైందో

ఈ చిత్రం చూడండి. ఒక కానిస్టేబుల్ లారీ డ్రైవర్లను ఎంత దర్జాగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారో. మా వద్ద డబ్బులు లేవని వారు ఎంత చెబుతున్నా వినడం లేదు. పైగా బెదిరింపులకు పాల్పడ్డారు. లారీలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళితే కేసులు బుక్ అవుతాయ్, అప్పుడు తెలుస్తోంది మీ సంగతంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ లారీ యజమాని ఎవరో ఫోను చేయమని ఆదేశించారు. ఫోన్లోనూ బ్యాలెన్స్ లేదని లారీ డ్రైవర్ బతిమాలారు. అయినా వినలేదు. ఆదివారం రెండు లారీలు లోడుతో పట్టణంలోకి వచ్చాయి. ఖాళీగా ఉన్న ప్రాంతమైన పెద్దపవని రోడ్డులోని లతా థియేటర్ వద్ద డ్రైవర్లు నిలిపారు. ఈ సమయంలో అక్కడకు వచ్చిన కానిస్టేబుల్ డ్రైవర్లను బెదిరించి వసూళ్లకు ప్రయత్నించారు. మామూళ్లు ఇవ్వాల్సిందేనంటూ హుకుం జారీ చేశారు. ఇంతలో 'న్యూస్‌టుడే' ఫొటో తీయడాన్ని గమనించి అక్కడ నుంచి పలాయనం చిత్తగించారు. ఇదీ పట్టణంలో పోలీసు కానిస్టేబుళ్ల తీరు. ఇతర ప్రాంతాల నుంచి పట్టణంలోకి వాహనాలు వస్తే చాలు వీరికి మామూలు ఇవ్వాల్సిందే. లేకుంటే కేసులు రాస్తామని బెదిరిస్తారు. కాదూ కూడదంటే వాహనాన్ని స్టేషన్‌కు తరలిస్తారు. రోజుల తరబడి తిప్పుకుంటారు.



లారీ డ్రైవర్‌ను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న కానిస్టేబుల్

తిప్పుకుంటారు. ఇలా డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్లేసరికి వారి సంపాదన వేలల్లో ఉంటుంది. జేబులు నిండుగా కాసులతో వెళుతున్నారు. అక్రమ సంపాదనలో కనిపించని నాలుగో సింహంగా వ్యవహరిస్తున్నారు. ఇదీ కావలి పట్టణంలో పోలీసు కానిస్టేబుళ్ల వసూలుతీరు.

ప్రజలతో పోలీసులు స్నేహపూర్వకంగా మెలగాలని పోలీస్ అధికారులు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారు. పోలీసుల పల్లె నిద్ర తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇవేవీ ఫలితమివ్వడం లేదు. ఉన్నతాధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అవినీతి తగ్గడం లేదు. అక్రమ సంపాదనకు చేతులు చాస్తున్నారు. కాసుల యావతోనే పనిచేస్తున్నారు. స్టేషన్లకు వచ్చే వారి దగ్గర నుంచి వీధుల్లో కనిపించే వాహన చోదకుల నుంచి అందినకాడికి దండుకుంటున్నారు. పైగా వీరి ప్రవర్తనలో కూడా మార్పు రావడం లేదు. పోలీ

ఏమో వాహనం చోరీ చేసిన వ్యక్తిని పోలీసులు వదిలేశారు. మా వాహనం మాకివ్వాలని బీమా సొమ్ముకు దరఖాస్తు చేసుకుంటామని వాహన యజమాని పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సీఐ రోశయ్యను కోరగా ఆయన సౌమ్యంగా సమాధానం చెప్పారు. కానీ అక్కడే ఉన్న కానిస్టేబుల్ వచ్చి సీఐతోనే మాట్లాడతావా ఆయన్నే ప్రశ్నలు వేస్తావా, నీ బండి ఇవ్వం.. నీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకో పో.. అని బెదిరించి పంపించారు. ఆ తర్వాత జిల్లా ఎస్పీకి జరిగిన విషయం చెప్పగా పరిశీలించాలని ఎస్పీ కార్యాలయం నుంచి స్టేషన్‌కు ఆదేశాలు వచ్చాయి. మళ్లీ వాహన యజమాని స్టేషన్‌కు రాగానే కానిస్టేబుల్ తన ప్రతాపం చూపించారు. నాపైనే ఎస్పీకి ఫిర్యాదు చేస్తావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనం నీకివ్వం.. కోర్టులో పెడతాం అక్కడే తీసుకో అంటూ దురుసుగా మాట్లాడారు. చేయని తప్పుకు ఆ వాహనదారుడు రెండు నెలల నుంచి పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నాడు.

డ్యూటీ పూర్తయ్యే సరికి జేబు నిండాల్సిందే!

కొందరు కానిస్టేబుళ్లు అక్రమ సంపాదనే లక్ష్యంగా పనిచేస్తున్నారు. విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే సమయానికి ఎంత సంపాదించాలో ముందుగా లెక్కలేసుకొని వ్యవహరిస్తున్నారు. అధికంగా రాబడి ఉన్న ప్రాంతాల్లోనే విధులు నిర్వహించేలా జాగ్రత్తపడుతున్నారు. చాలా విషయాలను ఎస్సై, సీఐల దృష్టికి వెళ్లకుండా మధ్యవర్తిత్వం చేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేసినా ప్రతి ఫిర్యాదు ఇవ్వడంలో వీరే కీలక పాత్ర వహిస్తున్నారు. వాస్తవంగా ట్రాఫిక్‌పైనే దృష్టిసారిస్తున్నారు. లారీలు, ఆటోలు, రోడ్లపై తోపుడు బండ్లు, సింగిల్ నంబర్లాట జూదరుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారు. డ్యూటీ అయిపోయే సరికి వేలాది రూపాయలు తీసుకెళుతున్నారు.

బుకీల వ్యవహారంలో రాయ'బేరాలు'

ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఒక ప్రైవేటు వ్యక్తి మధ్యవర్తిత్వం చేస్తున్నాడు. ఆయన స్టేషన్‌కు పలువురి నుంచి డబ్బులు వసూలు చేసి తీసుకొస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం క్రికెట్ బుకీల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కావలిలోని ప్రధాన బుకీలను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. వీరితో తరచూ ఫోను సంభాషణలు చేసిన వారిని పంటర్లుగా గుర్తించారు. ప్రముఖులైన పంటర్ల నుంచి మధ్యవర్తి వసూళ్లు చేసినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చిన్నా చితకా పంటర్లను అరెస్టు చూపిస్తున్న పోలీసులు ప్రధాన బుకీతో పదే పదే ఫోను సంభాషణలు చేస్తున్న ప్రముఖులను వదిలేసే ప్రక్రియ సాగుతున్నట్లు తెలుస్తోంది. కావలిలోని క్రికెట్ ప్రధాన బుకీ ఖాతా నుంచి ఇదే మధ్యవర్తికి లక్షలాది రూపాయల చేతులు మారాయని తెలుస్తోంది. దీనిపైనా పోలీసులు లోతుగా విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ప్రజలు చెబుతున్నారు.

ఎవరూ ధైర్యం చేయడంలేదు

–రోశయ్య, సీఐ ఒకటో పట్టణం

పట్టణంలో కానిస్టేబుళ్లు దురుసుగా వ్యవహరిస్తున్నారని తన దృష్టికి ఎవరూ తీసుకురాలేదు. వాహనదారుల నుంచి ఎవరూ వసూళ్లు చేయడం లేదు. ఎవరైనా ఒకరు ఇద్దరు ఉన్నా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎవరూ అంత ధైర్యం చేసేవారు లేరు. స్టేషన్‌కు మధ్యవర్తి ఉన్నాడనే మాటలు వాస్తవం కాదు.

గస్తీ నై.. వసూళ్లకు సై

పట్టణంలో పగలు, రాత్రి గస్తీ తిరుగుతున్న కొందరు కానిస్టేబుళ్లు వసూళ్లే పరమావధి పనిచేస్తున్నారు. ఇటీవల ఎస్పీగా వచ్చిన పీహెచ్‌డీ రామకృష్ణ వాహనాలకు అనుమతులు , డ్రైవింగ్ లైసెన్సు లేకున్నా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేసి కోర్టులో పెట్టాలని ఆదేశించారు. దీనిని ఆసరాగా తీసుకున్న కొందరు వాహనాలను స్టేషన్‌కు తీసుకెళితే ఏం జరుగుతుందో తెలుసు కదా అంటూ వాహనాల యజమానులను బెదిరిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన చిన్ని చిన్న పొరపాట్లు బూతద్దంలో చూపి వసూళ్లుచేస్తున్నారు. రాత్రిళ్లు పది గంటలైతే దుకాణాలు మూయాలని చెబుతున్న కానిస్టేబుళ్లు ఎవరికైనా కొంత సమయం అదనంగా ఇవ్వాలంటే వారు ఎంతో కొంత సొమ్ము చెల్లిస్తే చాలు. నిరభ్యంతరంగా వ్యాపారం చేసుకోవడానికి అనుమతి ఇసున్నారు. కాయలు, పండ్లు, నూడిల్స్, ఫ్రైడ్‌రైస్ తదితర చిరు వ్యాపారాలు చేసుకొనేవారు రోజువారీ మామూళ్లు వీరికి ఎత్తిపెట్టాల్సిందే. రాత్రిళ్లు అధికంగా వస్తువుల రవాణా జరుగుతోంది. ఈ వాహనాలనే లక్ష్యంగా చేసుకుంటున్నారు.

గౌడ్‌ల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



విద్యార్థులకు ప్రోత్సాహాలను అందిస్తున్న ముఖ్యఅతిథులు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: గౌడ్ కులస్థుల సంక్షేమమే లక్ష్యంగా విదేశీ విద్యకు ప్రభుత్వం అందిస్తున్న రూ.20 లక్షలను సద్వినియోగంచేసుకొని గౌడ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఏపీ కల్లుగీత కార్మికులు కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ పేర్కొన్నారు. పురమందిరంలో గౌడ సేవా సమితి ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పదో తరగతి విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహకాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ విద్యకు అందించే మొత్తంలో రూ.10 లక్షలు రాయితీ, మిగతా బ్యాంకు రుణంగా లభిస్తుందన్నారు. గౌడ కార్మికులు సొసైటీలు ఏర్పడితే కార్పొరేషన్ ద్వారా రుణాలను అందిస్తామన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశిన శంకరరావు గౌడ్, ప్రకాశం జిల్లా అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ తోట ప్రభాకర్, ఆచార్య అన్నం సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత ఆశయంతో ప్రోత్సహిస్తున్న ట్రస్టు సభ్యులను అభినందించారు. పదో తరగతిలో 8.5 గ్రేడ్ పాయింట్ల కన్నా అధికంగా సాధించిన 103 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు వంతున నగదు, నోట్ పుస్తకాలు, క్యాలికులేటర్, జ్ఞాపికలను అందజేశారు. ట్రస్టు అధ్యక్షులు కోసూరు గోవిందయ్యగౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్థుల సంక్షేమమే ధ్యేయంగా విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రోత్సాహాన్ని ఆరో దఫా అందిస్తున్నామన్నారు. నడవడి ముత్యంగౌడ్, అలపాక శ్రీనివాసులు గౌడ్, తాతా రమణయ్యగౌడ్, ఉప్పల రామకృష్ణ గౌడ్, రావుల రంగయ్య గౌడ్, జడపల్లి చంద్రయ్యగౌడ్, తాళ్ల రాజాగౌడ్‌ల పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వారందరికి మధ్యాహ్నం భోజనాలను అందజేశారు. జిల్లాలోని గౌడ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

హత్యా.. ఆత్మహత్యా..?

హైదరాబాద్ నుంచి మృతదేహం నెల్లూరుకు తరలింపు

భర్తే చంపేశాడని కుటుంబ సభ్యుల ఆందోళన

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: పెళ్లయి నాలుగు నెలలు.. సుఖ సంతోషాలతో ఉండాల్సిన తమ బిడ్డ.. విగతజీవిగా చూడాల్సి వచ్చిందని ఆ కుటుంబ సభ్యుల వేదన అంతా ఇంత కాదు.. ఆదివారం అయిదో నగర పోలీసు స్టేషన్ వద్ద కుటుంబ సభ్యులు ధర్నా చేశారు. వివరాల్లోకెళితే.. నగరంలోని అయ్యప్పగుడి సమీంలోని విక్రమ్‌నగర్‌కు చెందిన బత్తల మహేష్‌కు గతంలో వివాహం అయింది. భార్యతో విభేదాలు తలెత్తడంతో విడాకులు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో . బుచ్చిలోని అనంతనారాయణపురానికి చెందిన వల్లెపు కలింగయ్య, గోవిందమ్మ దంపతుల కుమార్తె శాంతి(25)తో నాలుగు మాసాల క్రితం వివాహం చేశారు. ఈమె బీటెక్ పూర్తి చేసింది. తల్లిదండ్రులు ఇద్దరికి కొన్నేళ్లుగా పక్షవాతం సోకడంతో చదువుకుంటూ వారికి సేవ చేస్తుండేది. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని మహేష్, శాంతి కాపురం ఉంటున్నారు. వీరి మధ్య విభేదాలు మొదలయ్యాయి. భార్యను మానసికంగా వేధించడం, భోజనం పెట్టకపోవడం చేస్తుండేవాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే ఇంట్లో నుంచి తరిమేస్తానని బెదిరించేవాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి శనివారం భార్య మృతదేహాన్ని తాను ఒక్కడే అంబులెన్సులో నెల్లూరుకు తీసుకొచ్చాడు. ఇంట్లో ఉరివేసుకుని శాంతి చనిపోయిందని మృతదేహాన్ని నెల్లూరుకు తీసుకొస్తున్నట్లు ఆమె కుటుంబ సభ్యులకు మహేష్ ఫోన్ చేసి తెలిపాడు. రాత్రి రెండు గంటలకు అయ్యప్పగుడి సమీపంలోని విక్రమ్‌నగర్‌కు మహేష్ అంబులెన్స్‌తో రాగానే శాంతి కుటుంబ సభ్యులు, బంధువులు అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించి శరీరంపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. ఆమె దుస్తులపై రక్తపు మరకలు ఉన్నాయి. పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మహేష్ అక్కడి నుంచి చల్లగా జారుకున్నాడు. దీంతో కోపోద్రిక్తులైన శాంతి కుటుంబ సభ్యులు ఇంటిపై దాడి చేశారు. అక్కడ కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. అయిదో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కేసును కూడా హైదరాబాద్‌కు బదిలీ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆంబులెన్సు డ్రైవరుకు మాత్రం తన భార్య గుండెపోటుతో చనిపోయిందని మహేష్ చెప్పడం గమనార్హం.





శాంతి మృతదేహం.. మహేష్ పెళ్లినాటి ఫొటో